ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam, Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

27-5-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 115 పేజీలు: 1 వెల: 6.50

యూనస్‌ను దించేందుకు ఆర్మీచీఫ్ కసరత్తు

8 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు

5లో



## మోడీని ఢీకొంటే ఫలితం చూపించాం

### గుజరాత్ పర్యటనలో పాక్‌పై ప్రధాని ఆగ్రహం

**దాహోద్(గుజరాత్),మే 26:** ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్‌కు మరోసారి గట్టి వార్నింగ్ ఇచ్చారు. దాహోద్ సభలో పాకిస్తాన్ చర్యలను చీల్చిచెండాడారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పిల్లల ముందు తండ్రిని దారుణంగా చంపి ఉగ్రవాదులు 140కోట్ల మంది భారతీయులకు సవాల్ విసిరారని అన్నారు. మోడీతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో పాకిస్తాన్‌కు చూపించామన్నారు. పహల్గామ్ దాడి దృశ్యాలు గుర్తుకు వస్తే ఇప్పటికి కూడా తన రక్తం మరిగిపోతోందని మోడీ పేర్కొన్నారు. భారత మహిళల సిందూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేసినట్టు ప్రకటించారు. పహల్గామ్ దాడికి భారత ప్రజలు కోరుకున్న రీతిలో ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పాక్‌లో 9 ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భారత్ మహిళలకు హాని కలిగించేవారు లేదా ఉగ్రవాదాన్ని >>2

# మహానాడుకు అంతా రెడీ

### నేడు మొదటిరోజు టిడిపి సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై ప్రధాన చర్చ

### రెండోరోజు ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా నివాళులు, ఇతర కార్యక్రమాలు

### కడపకు చేరిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మరికొందరు మంత్రులు

### పబ్బాపురంలో 101ఎకరాలలో సంబరాలు నిర్వహణ

### చివరి రోజు 5 లక్షల మందితో భారీ బహిరంగసభ



కడపలో మహానాడుకు ముస్తాబైన ప్రధాన వేదిక దృశ్యం

**కడప మే 26, ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడును 43 సంవత్సరాల తరువాత కడపలో మొదటిసారిగా నిర్వహిస్తున్నారు. న బూతో న భవిష్యత్ అన్న రీతిలో మూడు రోజులు జరగబోవు మహానాడు పండుగకు సర్వం సిద్ధం అయింది. గత వారం రోజులుగా మంత్రులు సభా ప్రాంగణ ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేశారు. మహానాడు సంబరం నేటి నుంచి ప్రారంభం అవుతుంది. కడప లో నిర్వహిస్తున్న మహానాడు సంబరం చరిత్రలో నిలిచిపోయేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. కడప ఇం చార్జీ మంత్రి సవిత, అన్నమయ్యజిల్లా ఇంచార్జీ మంత్రి జన్నార్దన్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి రాంప్ర సాద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు పుత్తా చైతన్య రెడ్డి, మాధవి రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మహానాడు ప్రాం గణం ఏర్పాట్లు పూర్తి చేశారు. మహానాడు సంబ రాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారంరాత్రి కడపకు చేరుకోనున్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ కుప్పం నుంచి కడపకు రాత్రి 9గంటలకు కడపకు చేరుకున్నారు. ఇప్పటికే మంత్రులు తరలి వచ్చారు. కడప నగరంతో పాటు సభా ప్రాంగణం కమలాపురం నియోజకవర్గంపార్టీ >>2



## రిమాండ్‌కు కాకాణి

### నెల్లూరు సెంట్రల్‌జైలుకు తరలింపు

**నెల్లూరు క్రైమ్, మే 26, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డికి వెంకటగిరి కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. పొదలకూరు మండలం పరిధిలోని రుస్తుం క్వారీలో అక్రమ మైనింగ్ తవ్వకం, ఈ తవ్వకాల కోసం గిరిజనల్ పై దౌర్జన్యం చేయడం వంటి సంఘటనలపై పోలీసులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో ఏ5గా ఉన్న కాకాణి గత రెండు నెలలుగా అజ్ఞాతంలో ఉంటూ న్యాయస్థానాల్లో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించారు. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులోను ఆయనకు ముందస్తు బెయిల్ లభించకపోవడంతో ఇక ఆయన అరెస్టు తప్పదని భావించి అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. గత నెల >>2

# జమిలి ఎన్నికలు సాధ్యమే



చెన్నైలో వన్ నేషన్, వన్ ఎలక్షన్‌పై జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

### వన్‌నేషన్-వన్ ఎలక్షన్‌తో ఎన్నోప్రయోజనాలు

### దేశానికి, తమిళనాడుకు ఇది కొత్తకాదు..

### చెన్నైలో ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల కలిగే ప్రయోజనా ఎన్నో ఉన్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తరచుగా ఎన్నికలు జరగడం వల్ల మన దేశం ఎన్నికల పనుల్లోనే కూరుకుపోతోందన్నారు. అధికారులు, పోలీసులు, ఉపాధ్యాయులు నిరంతరం పనిచేయాల్సి వస్తోందన్నారు. ఎన్నికల ఖర్చుల వల్ల ప్రజా సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరుగుతోందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా ఎన్నికల ఖర్చు తగ్గించవచ్చు అన్నారు. ప్రజలకు మరిన్ని పథకాలు అమలు చేయవచ్చునని అన్నారు. చెన్నైలో తమిళనాడు రాష్ట్ర బీజేపీ నేతలతో ఒకే దేశం, ఒకే ఎన్నిక( వన్ నేషన్ వన్ ఎలక్షన్) జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు, ఈ సందర్బంగా పవన్ మాట్లాడుతూ ప్రధాని ఒక ఆలోచన చేస్తే అది దృష్టితో ఉంటుందన్నారు. వికసిత్ భారత్ 2047ఆశయాలు నెరవేరాలంటే వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశం ప్రజల్లో బలీయంగా వెళ్ళాలన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికపై తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతోందని, కొందరు దీనిపై ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం తీసుకొచ్చి ఉంటే మద్దతు ఇచ్చేవారు. గెలిస్తే ఈవీఎం సూపర్ అని, ఓడిపోతే అక్రమాలు జరిగాయని అంటున్నారని ఆయన అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని కరుణానిధి మద్దతు ఇచ్చారు. కానీ స్టాలిన్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో తమిళంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ తమిళ దేవుడు మురుగ స్వస్థలం తమిళనాడు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తమిళంలో మాట్లాడుతూ నేను పూజించే తమిళ దేవుడు మురుగ స్వస్థలం, మహాకవిస్వస్థలం, సిద్ధుల స్వస్థలం, నాకు చాలా ఇష్టమైన ఎంజిఆర్ స్వస్థలం. తమిళనాడుపై నాకు ఎప్పుడూ గౌరవం ఉంది అని అన్నారు. దీనిని వ్యతిరేకిస్తున్నవారు కరుణానిధి రాసిన నేంజుక్కు నీతి పుస్తకం చదవాలి. ఎందుకంటే కరుణానిధి ఆ పుస్తకంలో ఒకే దేశం ఒకే ఎన్నికకు మద్దతు ఇచ్చినట్లు రాశారు అని పవన్ కల్యాణ్ అన్నారు. హిమాలయ పర్వతాలు ఎలా తలవంచవో ప్రధానమంత్రి మోడీ సైతం ఎక్కడా తలవంచరు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మన దేశ శక్తిసామర్థ్యాలను చాటిన ఘనత మన ప్రధానమంత్రిదే అని ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రధానికి ఎన్నడూ ఓట్లు వస్తాయా రావా అనేది ఆలోచన చేయలేదు. దేశ అభివృద్ధే లక్ష్యంగా కర్తవ్యనిర్వహణలో ఉన్నారు. ఇందుకు ప్రత్యక్ష తార్కాణం పి.ఎం-జన్‌మన్ కార్యక్రమం. కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్న ఈ కార్యక్రమం ద్వారా పర్టీక్యులర్లీ వల్నరబుల్ ట్రైబల్ >>2



యువకుల గల్లంతుపై ఆరా తీస్తున్న పోలీసులు

విహారంలో విషాదం

## గోదావరిలో 8మంది యువకులు గల్లంతు

### శేరుల్లంకలో వేడుకకు వచ్చి నదీస్నానానికి వచ్చిన 11 మంది

### గాలింపు చర్యలు ముమ్మరం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 26 ప్రభాత వార్త :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని లంక సమీపంలో గోదావరి నదిలో పెను విషాదం చోటుచేసుకుంది. కె.గంగవరం మండలం శేరుల్లంక గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరైన పలు కుటుంబాలకు చెందిన 11మంది యువకులు నదిలో స్నానానికి దిగగా, దురదృష్టవశాత్తు ఎనిమిది మంది గల్లంతయ్యారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల ప్రకారం, కాకినాడ, రామచంద్రపురం, మండపేట గ్రామాలకు చెందిన పలు కుటుంబాలు శేరుల్లంకలో జరిగిన ఓ వేడుకకు వచ్చారు. వేడుక అనంతరం సరదాగా గడిపేందుకు 11 మంది యువకులు సమీపంలోని గోదావరి నదికి వెళ్లారు. నదిలో దిగిన కొద్దిసేపటికే ప్రమాదవశాత్తు లోతు ఎక్కువగా ఉండటంతో వారు నీటిలో మునిగిపోయారు. ఈ దుర్ఘటనలో గల్లంతైన యువకులను కాకినాడకు చెందిన క్రాంతి (20), పాల్ (18), సాయి (18), సతీష్ (19) గా గుర్తించారు. అలాగే, ఐ.పోలవరం మండలం ఎర్రగరువుకు చెందిన మహేష్, రాజేష్ (13), మండపేటకు చెందిన రోహిత్, మరియు శేరుల్లంకకు చెందిన మరో మహేష్ కూడా గల్లంతైన వారిలో ఉన్నారు. ఈ విషయం తెలియగానే బాధిత కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. ఒక్కసారిగా ఇంతమంది యువకులు గల్లంతు కావడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. శేరుల్లంక గ్రామంలో విషాదకరమైన వాతావరణం నెలకొంది. ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా ఎస్.పి ముమ్మిడివరం సి.ఐ, ఎస్.ఐ ల పర్యవేక్షణలో గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. స్థానిక మత్స్యకారులు మరియు సహాయక సిబ్బంది >>2

## పూర్తి స్థాయి డిజిపిగా హారీష్‌కుమార్ గుప్తా



**విజయవాడ,మూ26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఇన్‌చార్జ్ డీజీపీగా వ్యవహరిస్తున్న హరీశ్‌కుమార్ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఆయన ఏపీ పూర్తి స్దాయి డిజీపీగా బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హరీశ్‌కుమార్ గుప్తా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా జమ్మూకాశ్మీరుకుచెందిన వారు, ఖమ్మం ఏఎస్పీగా తన తొలి పోస్టింగ్ పొందారు. మెదక్, పెద్దపల్లిలో ఏఎస్పీగా >>2

## పవన్ సినిమాలు ఆపే దమ్మెవరికి?

### థియేటర్లు మూసివేయడం జరగని పని

### ఎపి మంత్రి దుర్గేష్‌కు కృతజ్ఞతలు

### తెలంగాణ ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు వివరణ



ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే26:** రెండు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్ల యాజమాన్య సమస్యలు, బంద్ ప్రకటనల నేపథ్యంలో నెలకొన్న గందరగోళంపై ప్రముఖ నిర్మాతలు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. తమపై వస్తున్న ఆరోపణలకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సినిమా థియేటర్ల బంద్ విషయమై జరుగుతున్న చర్చపై ప్రముఖ నిర్మాత, పంపిణీదారుడు, ఎగ్జిబిటర్, తెలంగాణ ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు వివరణ ఇచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సినిమా రంగానికి అండగా ఉంటామని ప్రకటించిన ఎపి సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌కు కృత జ్ఞతలు తెలిపారు. ఈ వివాదానికి ఆయన ఓ రకంగా ఫుల్ స్టాప్ పెట్టారని అన్నారు. తొమ్మిది రోజులుగా జరుగుతున్న ఓ ఇష్యూని కన్ క్లూజ్ చేయడం ఆనందంగా ఉందని, మినిస్టర్ ఇచ్చిన స్టేట్ మెంట్‌తో ఫుల్‌స్టాప్ పడిందని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 19న తూర్పు గోదావరిలోని పంపిణీదారులు, ఎగ్జిబిటర్స్ >>2

### యువకుల గల్లంతుపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**విజయవాడ,మే26, ప్రభాతవార్తప్రతినిధి:** అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం కమిని లంక సమీపాన గోదావరిలో ఎనిమిది మంది యువకులు గల్లంతవ్వడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోదావరిలో స్నానానికి దిగి ఎనిమిది మంది యువకులు గల్లంతైన విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్‌తోఫోన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గల్లంతైన యువకుల కోసం చేపట్టిన గాలింపు చర్యల గురించి సీఎంకు కలెక్టర్ వివరించారు. గల్లంతైన వారిని రక్షించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. >>2



## ఆసుపత్రికి వల్లభనేని తరలింపు

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ నేత, మాజీ ఎంఎల్‌ఏ వల్లభనేని వంశీకి తీవ్ర అస్వస్థతతో ఇబ్బంది పడుతున్నారు. ఆయనను ఆయన పరిస్దితి ఎంత మాత్రం బాగాలేదని వంశీ బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకు ఉద్దేశపూర్వకంగా వైద్యం అత్యవసరంగా అందించాల్సి ఉందని వారు అంటున్నారు. చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రికి తీసుకొచ్చారు. మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య వంశీపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా వైద్యం అందించకుండా చేస్తున్నారని అభియోగించారు. విజయవాడ జీజీహెచ్‌ఈ క్రమంలో గుంటూరు జీజీహెచ్ ప్రధాన ద్వారాన్ని పోలీసులు మూసివేశారు. పోలీసుల హడావుడితో రోగులు, వారి బంధువులు ఇబ్బందులు పడుతున్నారు. రైల్వేస్టేషన్ వైపు ఉన్న ద్వారం నుండి రోగులను లోపలికి రావాలన్నారు. దీంతో నడవలేని పరిస్థితిలో చుట్టూ ఎలా తిరిగి రావాలని వారు వాపోతున్నారు. నకిలీ ఇళ్ళ పట్టాల కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. శ్వాసకోస సంబంధిత సమస్యలతో ఆయన ఇబ్బంది పడుతున్నారు. దీంతో కంకిపాడు ఆస్పత్రిలో వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు.

**కోర్టులో చుక్కెదురు:** వల్లభనేని వంశీకి నూజివీడు కోర్టులో చుక్కెదురైంది. వల్లభనేని వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో వంశీ బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. వంశీ బెయిల్ పిటిషన్‌పై వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కాగా వంశీ ఇదే కేసులో అరెస్టై విజయవాడ >>2

## వానొచ్చె.. వరదొచ్చె..



భారీ వర్షాలకు ముంబయిలో ఏరులైన వరద


### నాలుగు రాష్ట్రాల్లో కుంభవృష్టి

### మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక, తమిళనాడులో స్తంభించిన జనజీవనం

### ముంబయలో రెడ్ అలర్ట్, 'మెట్రో' స్టేషన్ నీట మునక



**ముంబయి, మే26:**మహారాష్ట్రలోని తీరప్రాంత జిల్లాలతోపాటు అర్బన్ జిల్లాలను కూడా భారీ వర్షాలు ముంచెత్తాయి. ఉరుములు మెరుపులతోపాటు తీవ్రస్థాయిలో ఈదురుగాలులు మహారాష్ట్ర ప్రజలను అతలాకుతలంచేస్తున్నాయి. సోమవారం ఉదయం నుంచి కొనసాగుతున్న వర్షాలు మహారాష్ట్ర రాజధాని ముంబయిని వరదలతోముంచెత్తాయి. ఇప్పటికే థాణె, రత్నగిరి, రాయ్‌గఢ్ జిల్లాలకు రెడ్‌అలర్ట్ జారీచేసింది. రాత్రికిరాత్రే కురిసిన భారీ వర్షం ముంబయిలోని లోతట్టుప్రాంతాలను ముంచివేసింది. కొన్ని సబర్బన్‌రైళ్లు రాకపోకలు నిలిచి పోయాయి. ఛత్రపతి శివాజి మహరాజ్ ఎయిర్ పోర్టునుంచివెళ్లే విమానసర్వీసులనుకూడా నిలిపివేసారు. స్పైస్ జెట్, ఇండిగో సంస్థలు తమతమ ప్రయాణీకులకు సందేశాలు పంపించాయి. >>2



నీట మునిగిన ముంబయిలోని మెట్రో స్టేషన్

27-5pg2exHMNWJQE.qxd:27-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:18 AM Page 1





సోమవారం కర్ణాటకలో భారీ వర్షం



సోమవారం తమిళనాడులోని నీలగిరి జిల్లాలో ఎడతెరిపిలేని వాన దృశ్యం

# వానొచ్చె.. వరదొచ్చె..

>> నారిమన్ పాయింట్‌నుంచి లోతట్టుప్రాంతాల్లో భారీ ఎత్తున వర్షం నీరునిలిచిపోయింది. ఆరునుంచి ఏడు గంటలకే 40 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. గ్రాంట్‌రోడ్‌లో 36 మిల్లీమీటర్లు, కొలాబాలో 31 మిల్లీమీటర్లు, బైకుల్లాలో 21 మిల్లీమీటర్లు వర్షంకురిసింది. ముంబయి, కొంకణ్ ప్రాంతాల్లో మరింత భారీ ఎత్తున వర్షం కురుస్తోంది. వొర్లిలోని భూగర్భ మెట్రోప్రాంతం మొత్తం వర్షపునీటితో నిండిపోయింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా చుట్టుముట్టాయి. రానురాను ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. గంటకు 50నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కొన్ని జిల్లాలను చుట్టుముట్టాయి. పూణె, సతారా, సింధుదుర్గ్, పాల్ఘర్, థాణె, రాయ్‌గడ్, రత్నగిరిజిల్లాల్లో భారీవర్షాలు కురిసాయి. అలిహియానగర్, కోల్హాపూర్, సాంగ్లి, సోలాపూర్, లాతూర్‌జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసారు. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీవర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ (ఐఎండి) శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆతర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లుగా పేర్కొంది. ఇకపోతే కర్ణాటక కోస్తా జిల్లాల్లో కూడా భారీ వర్షం కురిసింది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌డిఆర్‌ఎప్ బృందాలనురంగంలోకి దించింది. ఐదురోజులపాటు కర్ణాటక కోస్తా జిల్లాలకు రెడ్ అలర్ట్ అమలులో ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఇక తమిళనాడులోని వాతావరణకేంద్రం ఇప్పటికే నీలగిరి హిల్స్‌కు రెడ్ అలర్ట్ జారీచేసింది. కోయంబత్తూరు ప్రాంతంలో కూడా ఇదే విధంగా భారీ వర్షాలు కురుస్తాయి. 28వ తేదీవరకూ ఇదే తీరు ఉంటుందని పశ్చిమఘాట్ ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవించినట్లు వాతావ రణకేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్ప ఇళ్లనుంచి బయటికి రావద్దని హెచ్చరికలు జారీచేసింది. అదేవిధంగా కేరళలోని 11 జిల్లాల్లోకూడా రెడ్ అలర్ట్ జారీ అయింది. కొట్టాయం, ఎర్నాకుళం, ఇడుక్కి, త్రిశూరు, పాలక్కడ్, మలాప్పురం, కోజికోడ్, వాయనాడు, కన్నూరు, కాసరగడ్ జిల్లాలకు రెడ్‌అలర్ట్‌జారీచేసారు. తిరువనంతపురం, కొల్లం, అలప్పూజ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసారు. దక్షిణాసియా ప్రాంతం ఈ వేసవిలో అత్యంత వేడి, గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదుచేసింది. రానురాను వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీనితో ఈప్రాంతంలో ఇప్పటికే సగటు వార్షిక వర్షపాతంలో 80శాతం నమోదయినట్లు వాతావరణశాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు.

## అభివృద్ధిపనులపై ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

**కుప్పం, మే 26 ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సిఎం చంద్రబాబునాయుడు జిల్లా ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. ద్రవిడ వర్సిటీ హెలిప్యాడ్ వద్ద సిఎం చంద్రబాబునాయుడు తన కార్యదర్శి ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ విద్యాధరిలను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. కుప ్పంతోపాటు జిల్లాలో అవసరమైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సిఎం సూచించినట్లు తెలిసింది.



సోమవారం శివపురం వద్ద ప్రజలనుంచి వినతులు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

## ప్రజలనుంచి వినతులు స్వీకరించిన సిఎం చంద్రబాబు

**శాంతిపురం, మే 26 ప్రభాతవార్త:** మూడు రోజుల కుప్పం పర్యటనకు విచ్చేసిన సిఎం చంద్రబాబునాయుడు సోమవారం ఉదయం శివపురం వద్ద ఉన్న తమ నివాస ం వద్ద ప్రజలనుంచి వినతులను స్వీకరించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు వింటూ వారి నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుకు ఆదేశించారు. అనంతరం 10.50గంటలకు ద్రవిడ వర్సిటీలోని హెలిప్యాడ్‌కు రోడ్డుమార్గంలో బయలుదేరారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, స్థానిక నేతలు విశ్వనాథనాయుడు, ఉదయ్‌కుమార్, జనార్ధనరెడ్డి, బాలు, రమేష్, జయరాంరెడ్డి, నాగభూషణరెడ్డి పాల్గొన్నారు.

# రిమాండ్‌కు కాకాణి

>> నాలుగవ తేదీ నుండి పోలీసులు ఆయన కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు బెంగళూరు శివార్లలో ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. ఆయనను వెంటనే నెల్లూరులోని పోలీస్ శిక్షణ కేంద్రానికి తీసుకువచ్చి జిల్లాకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అనంతరం సోమవారం ఉదయం కాకాణిని ప్రత్యేక బందోబస్తుతో వెంకటగిరి కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో వాదన అనంతరం న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డికి 14 రోజులపాటు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పోలీసు అధికారులు, సిబ్బంది ఆయననెల్లూరుకేంద్రకారాగారానికి తరలించారు.

**అరెస్ట్ అక్రమం.. వైసీపీ నేతలు:** కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ప్రభుత్వం నమోదు చేయించిన కేసు అక్రమమని, ఆయన్ను అన్యాయంగా ఇరికించారని ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన వైసిపి నేతలు ఆరోపించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్టు చేసిన మొదలు కోర్టు తీర్పు వెలువడిన అనంతరం జైలుకు తరలించేంతవరకు ఆయన అభిమానులు వైసిపి కార్యకర్తలతో పాటు ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన సీనియర్ వైసీపీ నాయకులందరూ అన్నిచోట్ల ఆయన వెంట ఫాలో అయ్యారు. ఈ సందర్భంగా పలుచోట్ల వారు విలేకరులతో మాట్లాడుతూ ఏ 1 నుండి ఏ 4 వరకు ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్నవారందరికీ న్యాయస్థానాలు బెయిలు మంజూరు చేశాయని, ఏ 5 గా కాకాణి గోవర్ధన్ రెడ్డికి మాత్రం ప్రభుత్వం కొట్టపల్లి బెయిలు రాకుండా చేసిందని ఆరోపించారు. కాకాణిని జైలు లోపలికి తరలించే సమయంలో జైలు వద్ద ఆయన అనుచరులు, వైసీపీ నాయకులతో ఉద్రిక్తత వాతావరణం కనబడింది.

## రాష్ట్రమంతా వర్షాలే

**విజయవాడ,మూ26,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు కేరళతో పాటు గోవా,కర్నాటక, మహారాష్ట్ర,మిజోరాం,మణిపూర్,నాగాలాండ్ లోని మరి కొన్ని ప్రాంతాలకు విస్తరించాయి. రాగల మరికొద్ది గంటల్లో రాయలసీమను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. వారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణం విభాగం (ఐఎండీ) తెలిపింది. దాంతో రానున్న మూడు రోజుల పాటు ఏపీలో విస్తారంగా వర్షాలు కురవనున్నాయి. ఆవర్తనం,ద్రోణి ప్రభావంతో ఇప్పటికే ఉత్తర కోస్తా జిల్లాల్లో వానలు,ఈదురుగాలులు కొనసాగుతున్నాయి. వారం రోజుల ముందుగానే ఏపీకి రుతుపవనాలు వస్తున్నాయి. మహారాష్ట్ర లోని రత్నగిరి సమీపంలో తీరం దాటిన వాయుగుండం తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది.ప్రస్తుతం మహారాష్ట్ర,కర్నాటక పరిసరాల్లో కొనసాగుతోన్న అల్పపీడనం...క్రమంగా తూర్పు దిశగా పయనించి ఈ రోజుకి మరింత బలహీన పడుతుందని ఐఎండీ పేర్కొంది. ఇక మంగళవారం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీని ప్రభావంతో రాబోయే 4 రోజుల్లో కోస్తాంధ్ర,రాయలసీమ,తెలంగాణ లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది.ఈ నెల 27 నాటికి పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కొన్ని ప్రాంతాల్లో పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. బలమైనఈదురుగాలులు గంటకు 40 నుంచి 50కిలోమీటర్లతో వీచే అవకాశంఉంది.రాగల 7రోజుల్లోగరిష్ట ఉష్ణోగ్రతలు3 నుంచి5 డిగ్రీలు తగ్గే అవకాశం ఉంది.

# మహానాడుకు అంతా రెడీ

>> జెండాలు, తోరణాలు, భారీ కటౌట్లు, ఫ్లెక్సీలతో పసుపుమయమైంది. ఎటు చూసినా జెండాలు రెపరెపలాడుతూ పసుపు రంగులో కనిపిస్తోంది. కడప నగరంలోనే పబ్బాపురం సమీపంలో సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో మహానాడు ప్రాంగణం ఏర్పాటు చేసి మూడు రోజుల పండుగ నిర్వహిస్తున్నారు. చివరి రోజు 29న జరుగు భారీ బహిరంగ సభకు 5 లక్షల మందికి పైగా తరలివస్తున్నట్లు మంత్రులు తెలిపారు. గతంలో జరిగిన మహానాడుకు, ఇప్పుడు జరుగుతున్న మహానాడుకు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందని మంత్రులు పేర్కొన్నారు. ఇప్పటికే మంత్రులు అచ్చెన్నాయుడు, పొల్లా రవీంద్ర, నారాయణ, నిమ్మల రామానాయుడు, పార్థసారధి, వాసిరెడ్డి సుభాష్‌తోపాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తరలివచ్చారు. ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన నేతలు, మంత్రులు మహానాడుకు సంబంధించి విజయవంతం చేసేందుకు భారీగా జనాభాను సమీకరించేందుకు బాధ్యతలు ఆయా పార్టీ నాయకులకు సమీక్షలో అప్పజెప్పడం జరిగింది. ఈ మహానాడులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 10 మంది ఎస్పీలు, 5వేల మంది సిబ్బంది, 150 సిసి కెమెరాలు, డ్రోన్ల సహకారంతో నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మొదటి రోజు మంగళవారం ఉదయం ప్రతినిధుల నమోదుతో మహానాడు ప్రారంభం కానుంది. తరువాత ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళితో మహానాడు ప్రారంభం కానుంది. 12 గంటలకు ముఖ్యమంత్రి ఉపన్యాసం చేస్తారని మంత్రులు తెలిపారు. రెండవ రోజు ప్రతినిధుల సభతోపాటు పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 152 జయంతి సందర్భంగా నివాళులు అర్పించి, ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన ముసాయిదా తీర్మాణంపై చర్చించి ఆమోదించనున్నారు. ఈ రెండు రోజులు జరుగు సభకు సుమారు 20 వేల మంది హాజరవుతారని వారు తెలిపారు. సభా వేదిక 450 మంది కూర్చునేలా వారు నిర్మాణం చేపట్టారని తెలిపారు. చివరి రోజు 29వ తేది 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని, ఇది చరిత్రలో నిలబడిపోయే విధంగా ఉండిపోతుందన్నారు. ఇప్పటికే వివిధ ప్రాంతాల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ వాహనాలలో కడపకు చేరుకుంటున్నారు. ఎవరికి ఎలాంటిఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టామని మంత్రులు తెలిపారు. రోజువారి కార్యక్రమాలలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానికనాయకులతో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాయలసీమ వంటలతో భోజనవసతి కల్పించామన్నారు. రాయలసీమ అభివృద్ధితోపాటు వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసినట్లు వారు తెలిపారు.ఈ సభావేదిక ద్వారా రాయలసీమ అభివృద్ధి బాట పడుతుందన్నారు. మహానాడు మూడు రోజుల పండగ చరిత్రలో నిలబడే విధంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహానాడు కార్యక్ర మానికి ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి ఆ పార్టీ నాయకులు, అభిమానులు తరలిరానున్నారు.



మహానాడు ప్రాంగణం వద్ద పోలీసు బందోబస్తు

## మోడీని ఢీకొంటే ఫలితం చూపించాం

>> వ్యాప్తి చేసేవారు మట్టిలో కలవాల్సిందేనని వార్నింగ్ ఇచ్చారు. పహల్గామ్ ఘటన దేశాన్ని కదిలించింది. కఠినమైన చర్య తీసుకోవాలని అంతా డిమాండ్ చేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఏప్రిల్ 22న, దాడి చేసిన వారిని ఆపరేషన్ సిందూర్‌తో మట్టిలో కలిపేశామన్నారు. పాకిస్తాన్ ఏకైక లక్ష్యం భారత్‌ను ద్వేషించడం. మనకు హానికలిగించాలన్న మార్గాలపైనే ఆలోచిస్తోందని మండిపడ్డారు. కానీ మన దేశం మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికవృద్ధి సాధించే లక్ష్యంతోముందుకువెళుతున్నదన్నారు. దహోద్‌లో రూ.24వేలకోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.

**మే 26.. చాలా ముఖ్యమైన రోజు:** 11 ఏళ్ల క్రితం 2014లో ఇదే రోజు ప్రధాని పగ్గాలు చేపట్టానని ప్రధాని మోడీ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రయాణంలో మే 26ని ఒక ముఖ్యమైన రోజని పేర్కొన్నారు. 2014లో ఇదే తేదీన తాను తొలిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ రోజు మే 26. 2014లో ఇదే తేదీన, నేను మొదటిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని మొదట, గుజరాత్ ప్రజలు నన్నుఆశీర్వదించారు, తరువాత కోట్లాది మంది భారతీయులు నన్ను ఆశీర్వదించారు. అంటూ మోడీ పేర్కొన్నారు. వడోదర తర్వాత దాహోద్‌కు వెళ్లిన ప్రధాని, భారతీయ రైల్వేలకు కొత్త గిఫ్ట్ ఇచ్చారు. దాహోద్‌లో రైలు ఇంజిన్ల తయారీ కర్మాగారాన్నిదేశానికి అంకితం చేశారు ప్రధాని మోడీ. ఈ ప్లాంట్‌లో తయారైన తొలి ఎలక్ట్రిక్ రైల్ ఇంజిన్‌కు ప్రధాని పచ్చజెండా ఊపారు. భారతీయ రైల్వేల లోడింగ్ కెపాసిటీ ఈ రైలు ఇంజిన్లు పెంచబోతున్నాయన్నారు. మూడేళ్లక్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపనచేసానని, ఎన్నో విమర్శలుచేసారని, ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాదివేసారని, ఏనిర్మాణాలు చేపట్టరని విమర్శించారని, కానీ ఇపుడు లోకోమోటివ్ తయారయిందని అది మనకు విమర్శలు చేసినవారికి కూడా కనిపిస్తోందన్నారు. ఇక్కడ 9000 హార్స్‌పవర్ సామర్థ్యమున్న ఎలక్ట్రిక్ రైలు ఇంజిన్ల ఉత్పత్తి చేస్తారు. మొత్తం 80వేల కోట్ల పనులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.

## ఆసుపత్రికి వల్లభనేని తరలింపు

>> జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

**పోలీసుల కస్టడీ పిటిషన్:** మరోవైపు ఇదే కేసులో వల్లభనేని వంశీని కస్టడీకి కోరుతూ హనుమాన్ జంక్షన్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. మరో 2 రోజులు కస్టడీకి ఇవ్వాలంటూ నూజివీడు కోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.

## పూర్తి స్థాయి డిజిపిగా హారీష్‌కుమార్ గుప్తా

>>సేవలందించారు.కృష్ణా,నల్గొండ జిల్లాల ఎస్పీగా ఆయన పనిచేసారు. ప్రజా ఫిర్యాదులపై ఆయన స్వయంగా స్పందించేవారు.ఎస్ఐలు, సీఐలు ఉమ్మడి కృష్ణా జిల్లాలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారి ప్రజా ఫిర్యాదు మేరకు విచారించి కఠిన చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కీలక బాధ్యతలు నిర్వహించారు. గుంటూరు రెంజీ ఐజీగా, శాంతి భద్రతలు విభాగంబ, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ విభాగం ,అదనపు డీజీపీగా పని చేసారు. 2022 మే నుంచి హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలందించారు. జనవరి31న అప్పటి డీజీపీ ద్వారకా తిరమలరావు పదవి విరమణ చేసారు. దాంతో ఇన్ చార్జి డీజీపీగా హారిశ్‌కుమార్ గుప్తాను ప్రభుత్వం నియమించింది. తాజాగా పూర్తి స్థాయిలో బాధ్యతలు అప్పగించింది.

## సౌర విద్యుత్తును ప్రోత్సహించడానికి సమగ్ర విధానం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** సౌర విద్యుత్ ద్వారా దేశం 2030 నాటికి 500 గిగా వాట్ల స్వదేశీ తయారీ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై స్పష్టమైన దృష్టితో ముందుకు సాగుతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక లక్ష్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్‌ను ప్రోత్సహించడానికి ఒక సమగ్ర విధాన చట్టాన్ని అభివృద్ధి చేసిందని అన్నారు. ఇది ఫలితాలను ఇస్తూ మన రాష్ట్రం భారతదేశపు సౌర తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతుండటం సంతోషంగా ఉందని అన్నారు. తాము రాష్ట్రానికి మరిన్ని తయారీదారులను తీసుకువచ్చి, దేశ పర్యావరణ పరివర్తనను నడిపించటంతో పాట ప్రజలకు లక్షలాది ఉద్యోగాలను కూడా సృష్టిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## గోదావరిలో 8మంది యువకులు గల్లంతు

>>కూడా గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు. అయితే, చీకటి పడుతుండటంతో గాలింపు చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఈ దుర్ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఒకేసారి ఎనిమిది మంది యువకులు నీటిలో మునిగిపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. గోదావరి నదిలో ఇలాంటి ప్రమాదాలు జరగడం ఇది మొదటిసారి కాదని స్థానికులు అంటున్నారు. నదిలో లోతు ఎక్కువగా ఉండటం మరియు సరైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మరియు స్థానిక అధికారులు గల్లంతైన యువకుల ఆచూకీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రేపు ఉదయం వెలుగు వచ్చాక గాలింపు చర్యలు మరింత ముమ్మరం చేసే అవకాశం ఉంది. ఈ విషాదకరమైన ఘటనతో ఆ ప్రాంతంలో అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. గల్లంతైన వారి కుటుంబాలకు గ్రామస్థులు మరియు బంధువులు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

>> బాధిత కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సీఎం సూచించారు. **హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి:** నీటి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అధికా రులకు సీఎం పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోని నీటి వనరులు ఉన్న అన్ని ప్రాం తాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నీటి కుంటలు, చెరువులు వంటి ప్రాంతాలను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయా లన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు కనిపించక పోయినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు.

# జమిలి ఎన్నికలు సాధ్యమే

>> గ్రూప్స్ (పి.వి.టి.జి.) ఉండే ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించగలుగుతున్నాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విషయానికి వస్తే పి.ఎం.- జన్ మన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.555.61 కోట్ల నిధులతో 612.72 కి.మీ. మేర రహదారులు నిర్మిస్తున్నాము. ఇవన్నీ పి.వి.టి.జి. ఆవాసాలను అనుసంధానించే రహదారులే. వీటి ద్వారా ఏడు జిల్లాల్లో 239 పి.వి.టి.జి. ఆవాసాలకు రహదారులు ఏర్పరచగలుగుతున్నాము. ఓట్లు కోసం చూస్తే... 239 ఆవాసాలకు రహదారులు మూలంగా సుమారు 50 వేల మందికి రోడ్డు సౌకర్యం వస్తుంది. వారు మనకు ఓట్లు వేస్తారా లేదా అనే ఆలోచన ఎక్కడా చేయలేదు మన గౌరవ ప్రధాన మంత్రి. అదే మొత్తాన్ని ఓట్లు వస్తాయి అనే చోట వెచ్చించవచ్చు. ప్రతి ఒక్కరికీ, అన్ని ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు అందాలి అనే ఉద్దేశంతో మోడీ ముందడుగు వేస్తున్నారు. ఆ స్ఫూర్తితోనే ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు ముందుకు వెళ్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర క్యాబినెట్ ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలియచేసింది. రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. అధికారికి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ మూడు నెలలపాటు రాష్ట్రంలో పర్యటించి రూపొందించిన నివేదికను అనుసరించి ఎస్సీ వర్గీకరణ చేపట్టాము. ఆపరేషన్ సిందూర్, అందుకు దారి తీసిన పరిస్థితులు చాలా క్లిష్టమైనవి. ఇటువంటి దశలో కూడా ప్రజల రక్షణతోపాటు వారి భవిష్యత్తు కోసం ప్రధానమంత్రి ఆలోచన చేశారు. కుల గణన చేపట్టడం అనేది ఎంతో అవసరం. దేశంలో ఉన్న కులాల పరిస్థితులు, వారి జీవనం, వృత్తులు, స్థితిగతులు తెలుస్తాయి. వారికి జీవనోపాధుల మెరుగుదలకు ఏ విధమైన చర్యలు చేపట్టాలి, ఏ పథకాలు తీసుకురావాలో పాలన వర్గాలకు ఒక స్పష్టత వస్తుంది" అన్నారు.1952- 67 వరకు దేశంలో ఒకేసారి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్, బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జాతీయ కన్వీనర్ అనిల్ ఆంథోనీ, బీజేపీ తమిళనాడు నేతలు అర్జున మూర్తి, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ఆర్ విచారణ రెండో రోజు పూర్తి, ముగిసిన కస్టడీ

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ అక్రమాల కేసులో నిందితుడు ఐపిఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును పోలీసులు రెండో రోజు విచారించారు.కోర్టు పీఎస్ఆర్‌ను పోలీసు కస్టడీకి రెండు రోజుల పాటు అనుమతినిచ్చింది.. పీఎస్ఆర్ ఆంజనేయులుకు సోమవారం కస్టడీ ముగిసింది.రెండు రోజుల పోలీసు కస్టడీలో పీఎస్ఆర్ ఆంజనేయులు ఏ మాత్రం సహకరించలేదని అధికారులు అంటున్నారు.ఆయన ప్రతి విషయాన్ని దాటవేసారని తెలిపారు.ఈ రోజుతో ఆయన కస్టడీ ముగిసినందున ఆస్పత్రిలో వైద్య పరీక్షలు జరిపించి,కోర్టు హాజరు పరుస్తామని,తరువాత సబ్ జైలుకు పంపిస్తామని తెలిపారు. ఆయనతో పాటు ఏ2 మధుసూధన్‌ను కూడ పోలీసులు ప్రశ్నించినట్లు సమాచారం.విచారణఅనంతరం పీఆర్ఎస్ఏతో పాటుగా విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు. వీరిద్దరిని ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు అధికారులు ప్రశ్నించారు. వారిని రాత్రి సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచారు. పీఎస్ఆర్ ఆంజనేయుల్ని సుమారు 30కి పైగా ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. దేనికి వారి నుంచి బదులు రాలేదంటున్నారు. కనీస సాక్ష్యాధారాలు లేకుండా మీడియా కథనాలు ఆధారంగా తమను అరెస్ట్ చేసారని వారిద్దరు విచారణ సందర్భంలో ఆరోపించారంటున్నారు.విచారణాంశాలను పోలీసులు వెల్లడించాల్సి ఉండగా ఊహాజనీతంశాలు బయటకు వస్తున్నాయని పీఎస్ఆర్ ఆంజనేయుల్ని పోలీసులను ప్రశ్నించినట్లు సమాచారం.

# పవన్ సినిమాలు ఆపే దమ్మెవరికి?

>> ఏర్పాటు చేసుకున్న మీటింగ్ లో పర్సెంటేజ్ విధానంలో ఆడితే తమకు బాగుంటుందని థియేటర్ ఓనర్స్ చెప్పారు. ఇవాళ యేడాదికి 150 సినిమాలు విడుదలైతే, 90 శాతం పర్సంటేజ్ సిస్టమ్‌లోనే ప్రదర్శితమోతున్నాయి. కొన్ని సినిమాలే రెంట్ లేదా పర్సంటేజ్‌కు ఆడుతున్నాయన్నారు. ఆ విషయంలోనే ఎగ్జిబిటర్స్ అభ్యంతరం చెబుతున్నారు. ఈస్ట్ గోదావరి ఎగ్జిబిటర్స్ తమ నిర్ణయాన్ని హైదరాబాద్‌లోని ఎగ్జిబిటర్స్‌కు తెలిపారు. దీనిపై ఏప్రిల్ 26న జరిగిన గిల్డ్ మీటింగ్‌లో మేం చర్చించాం. ఆరు నెలల పాటు వారి ఆదాయ వ్యయాలకు సంబంధించిన వివరాలను తెలుసుకుని నిజంగా నష్టం వస్తోందనిపిస్తే, తప్పకుండా వారికి సాయం చేద్దామని మేం అనుకున్నాం. సహజంగా పెద్ద సినిమాలకు మొదటివారం రెంట్ ఇస్తున్నాం. ఆ తర్వాత పర్సంటేజ్ ఇస్తున్నాం. ఇది కొందరు ఎగ్జిబిటర్స్‌కు నచ్చడం లేదు. మేం ఈ విషయాల గురించి గిల్డ్‌లో మాట్లాడే సమయానికి 'హరిహర వీరమల్లు' రిలీజ్ డేట్ ఫిక్స్ కాలేదు. కాబట్టి ఇది ఆ సినిమా వ్యతిరేకంగా జరిగిన నిర్ణయం అనేది కరెక్ట్ కాదు. ఇక థియేటర్ల విషయానికి వస్తే... నైజాంలో 370 సింగిల్ స్క్రీన్ ఉంటే మాకు, మా మిత్రులకు కలిపి 30 థియేటర్లు ఉన్నాయి. ఏసియన్ ఫిలిమ్స్ సునీల్ నారంగ్, సురేష్ బాబుకు వాళ్లకు 90 ఉన్నాయి. మిగిలిన వాటిని ఓనర్స్ లేదా వారి సంబంధీకులు నడుపుతున్నారు. మా గిల్డ్ మీటింగ్ తర్వాత తెలంగాణలోని సింగిల్ థియేటర్స్ ఓనర్స్ కూడా పర్సంటేజ్ గురించి శిరీష్‌ను అడిగారు. అతను నా దృష్టికి తీసుకొచ్చారు. ఇదిలా ఉంటే... మే 18న ఎపి, తెలంగాణ ఎగ్జిబిటర్స్ మీటింగ్ పెట్టుకున్నారు. ఆ మీటింగ్ చివరిలో నేను వెళ్లాను. ఆ రోజున మీటింగ్‌లో ఏం జరిగిందో పూర్తిగా తెలుసుకోకుండానే 'జూన్ 1 నుండి థియేటర్స్ బంద్' అనే ప్రచారం మీడియాలో మొదలు పెట్టారు. నిజానికి ఆ సమస్యను ఫిల్మ్ ఛాంబర్ దృష్టికి తీసుకెళ్లమని చెప్పాను. ఎగ్జిబిటర్స్ కూడా త్వరలో జరుగబోయే జాయింట్ కమిటీ మీటింగ్‌లో తమకు అనుకూలంగా నిర్ణయం రాకపోతేనే థియేటర్లు బంద్ చేస్తామని చెప్పారు. కానీ అప్పటికే ఓ నిర్ణయం తీసుకున్నట్టుగా తప్పుడు ప్రచారం అంతటా జరిగిపోయింది. అయితే ఆ తర్వాత నిర్మాతలు, పంపిణీ దారులు జరుపుకున్న మీటింగ్‌లో థియేటర్ల బంద్ చేయకూడదనే నిర్ణయం తీసుకున్నారు. ఎగ్జిబిటర్స్‌తో చర్చలు జరిపి సానుకూల నిర్ణయం తీసుకుందామని భావించారు. ఈ నెల 30న జరిగే ఛాంబర్ ఇసి మీటింగ్ ఓ కమిటీని ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకుంటారు' అని దిల్ రాజు తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంలో అనవసరంగా 'హరిహర వీరమల్లు' మూవీని లాగారని దిల్ రాజు వాపోయారు. కళ్యాణ్ సినిమాను ఆపే దమ్ము ధైర్యం ఎవరికీ లేదని తెలిపారు. సినిమా వాళ్లకు రెండు ప్రభుత్వాలతో పని ఉంటుందని, ఎపిలో ప్రభుత్వం మారిన తర్వాత సినిమా వాళ్లకు చాలా చక్కని యాక్సెస్ లభించిందని ఆయన అన్నారు. ఉత్తరాంధ్రలోనూ తనకు ఇరవై థియేటర్లు ఉన్నాయని చెప్పారు. సినిమా రంగానికి ప్రభుత్వాలతో ఖచ్చితంగా పని ఉంటుందని, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు అండగా ఉండాలని కోరుకుంటామని అన్నారు. కొందరు ఆయనకు సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్లే పవన్ కళ్యాణ్ కోపానికి గురయ్యారని అన్నారు. ఒకవేళ ఆయన తిట్టినా పడతామని, పెద్దన్న స్థానంలో ఉన్న ఆయనకు ఆ హక్కు ఉందని తెలిపారు. సినిమా ఇండస్ట్రీలో ఏకాభిప్రాయం లేని కారణంగానే చాలా సమస్యలు వస్తున్నాయని, తమ గిల్డ్ లోనే కాకుండా... ప్రతి చోట ఈ సమస్య ఉందని దిల్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నిర్మాతలు సైతం గేమ్ ఛేంజర్ పైరసీని నేనే చేశానంటూ పిచ్చి ప్రేలాపనలు చేశారని, ఎవరైనా తమ సినిమాను తాము చంపుకుంటారా అని దిల్ రాజు అన్నారు.

**ఆస్కార్ నటులు అంటూ బండ్ల గణేశ్ సెటైర్**

అయితే, దిల్ రాజు మీడియా సమావేశం జరుగుతున్న సమయంలోనే మరో ప్రముఖ నిర్మాత బండ్ల గణేశ్ చేసిన ఒక ట్వీట్ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 'ఆస్కార్ నటులు, కమలహాసన్లు ఎక్కువైపోయారు. వీళ్ల నటన చూడలేకపోతున్నాం' అంటూ బండ్ల గణేశ్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఆయన ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారనే దానిపై స్పష్టత లేనప్పటికీ, దిల్ రాజు ప్రెస్ మీట్ జరుగుతున్న తరుణంలో ఈ ట్వీట్ రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీంతో నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. బండ్ల గణేశ్ వ్యాఖ్యలు దిల్ రాజును ఉద్దేశించే కావొచ్చని పలువురు సామాజిక మాధ్యమాల్లో కామెంట్స్ చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-05-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు,
అమావాస్య ఉ.8.33
శుక్ల పాడ్యమి తె.5.03
రోహిణి రా.2.51
వర్జ్యం ఉ.7.55-9.21
దు.ఉ.8.11-9.03, 2) రా.11.48-12.40
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తు సేకరణ.

**వృషభం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. విందు వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వాహనసౌఖ్యం.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం:** అనుకోని ఖర్చులు పెరుగుతాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. సోదరుల కలయిక.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడుతాయి. ఋణబాధలు తప్పవు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**కన్య :** ప్రయాణాలు లాభిస్తాయి. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వస్తు సేకరణ.

**తుల :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూరప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. వ్యవహారాలలో నిదానం అవసరం.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**మకరం:** సంఘంలో ఆదరణ పొందుతారు. బాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** అనుకోకుండా వచ్చిన అవకాశాలు చేజారతాయి. ఖర్చులు పెరుగుతాయి. ఋణవత్తిడులు తప్పవు.

**మీనం :** భూవివాదాలు తీరిన తన ఒప్పందాలు కుదురుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-05Pg3exHMNWJQECL.qxd:27-05Pg3exHMNWJQECL.qxd 1/1/02 7:12 AM Page 1



## ప్రభుత్వం సంవత్సర పాలన కానుకగా ప్రజలపై 784 కోట్ల ఆస్తి పన్ను - సిపిఎం

విజయవాడ.మే26,ప్రభాతవార్తప్రతినిధి: కూటమి ప్రభుత్వం సంవత్సర పాలన పూర్తి సందర్భంగా పట్టణ ప్రజలపై 784 కోట్ల రూపాయల ఆస్తి పన్ను(ఇంటి పన్ను) పెంపు కానుకగా ఇస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు తెలిపారు. ఆస్తి పన్నుల సర్వేపై విజయవాడలోని శ్రీశ్రీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పన్నుల బాదుడులో వైసిపి ప్రభుత్వ దారిలోనే కూటమి ప్రభుత్వం ప్రయాణిస్తుందని విమర్శించారు. 123 నగరాలు, పట్టణాలలో 40 లక్షల గృహాలకు పన్ను పెంచటానికి ఇంటింటికి సర్వే ప్రారంభం అయిందని ఆయన పేర్కొన్నారు. ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని రద్దు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో పెట్టిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. అనధికార కట్టడాల పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లపై 100 పెనాల్టీ విధించిందని ఆగ్రహించారు. ఒకవైపున 15,485 కోట్ల రూపాయల విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం, మరోవైపు ఇంటి పన్ను భారం వేస్తుందని మండిపడ్డారు. పట్టణాలలో మంచినీరు, డ్రైనేజీ పారిశుధ్యం, రోడ్ల తదితర సదుపాయాల కల్పనను విస్మరించి, నెల రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పన్నులు పెంచడానికి సర్వే చేపట్టడం దుర్మార్గమన్నారు. మేయర్లు, చైర్మన్ ల పదవుల కోసం ఫిరాయింపులు, బెదిరింపులకు పాల్పడడంపై దృష్టి తప్ప పట్టణ ప్రజల సదుపాయాల కల్పనపై కూటమి పార్టీలకు దృష్టి లేదన్నారు. అదానీ ఇతర కార్పొరేట్ కంపెనీలకు ఆస్తి పన్ను పూర్తిగా రద్దు చేస్తూ రాయితీలు ఇస్తూ, పేద మధ్యతరగతి ప్రజలపై ఇంటి పన్నుల భారాలు శోచనీయమన్నారు. మహానాడులో టిడిపి నేతలు, ప్రజాప్రతినిధులు విద్యుత్ భారాలు, ఇంటి పన్నుల పెంపును చర్చించాలని, రద్దు చేయాలన్నారు. ఇంటి పన్ను పెంపు కొరకు సర్వే ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా పౌర సంఘాలను కలుపుకొని ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



చంద్రబాబు ప్రభుత్వ ఏడాది పాలనలో ఆస్తిపన్నుపై సీపీఎం నాయకులు డాక్యుమెంట్ ఆవిష్కరణ

## గుంటూరు-గుంతకల్లు మధ్య పూర్తైన డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు పనులు

గుంతకల్లు రైల్వే,మే 26,ప్రభాతవార్త తూర్పు-నైరుతీలను కలిపే రైలు మార్గంలో అంతర్భాగమైన రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో నం ద్యాల- గాజులపల్లి-దిగువమెట్ట సెక్షన్ మినహా మిగిలిన సెక్షన్‌లలో డబ్లింగ్ రైలు మార్గం



నల్లమల అడవుల్లో రైలు మార్గం(ఫైల్)

పూర్తయ్యింది. 2018నుండి పనులు ప్రారంభమైన ఈ మార్గాన్ని 23దశలుగా విభజించి పనులు చేపట్టగా ఇప్పటివరకు 21దశలలో 343.462ట్రాక్ కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గాన్ని పూర్తి చేశారు. ఆయా దశలలో, సెక్షన్‌లలో పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేసి ప్రారంభించిన డబ్లింగ్ రైలు మార్గం మొత్తం ట్రాక్ కి.మీలు (టికెయం)వివరాలు ఇలా వున్నాయి. పెరిచెర్ల-సాతులూరు మధ్య 24.004కి.మీలను 4-2-2020న ప్రారంభించారు. డోన్-పెండేకల్లు మధ్య 27.441కి.మీలను 8-3-2020న,నల్లపాడు-పెరిచెర్ల మధ్య 7.788కి.మీలను 1-12-2020న, పెండేకల్లు-ఎద్దులదొడ్డి మధ్య 8.581కి.మీలను 21-1-2021న,దొనకొండ-గజ్జెలకొండ మధ్య 12.403కి.మీలను 28-3-2021న, కురిచేడు-దొనకొండ మధ్య 12.523కి.మీలను 28-9-2021న,ఎద్దులదొడ్డి-మద్దికెర మధ్య 22.546కి.మీలను 22-2-2022న,గుండ్లకమ్మ-కురిచేడు మధ్య 11.451 కి.మీలను 8-3-2022న, గజ్జెలకొండ-తర్లుపాడు మధ్య 25.428కి.మీలను 19-10-2022న, చీకటిగలపాలెం- గుండ్లకమ్మ మధ్య 6.835కి.మీలను 6-12-2022న, మునుమాక-శావల్యపురం మధ్య 21.578కి.మీలను 28-2-2023న, బేతంచెర్ల-మల్కాపురం మధ్య 25.285కి.మీలను 26-3-2023న,తర్లుపాడు-జగ్గంభోట్లక్రిష్ణాపురం మధ్య(జెబికె)20.377కి.మీలను 5-7-2023న, మద్దికెర-గుంతకల్లు మధ్య 10.748కి.మీలను 25-7-2023న, శావల్యపురం-చీకటిగలపాలెం మధ్య 14.903కి.మీలను 2-8-2023న,మనుమాక-సాతులూరు మధ్య 16.613కి.మీలను 3-11-2023న, మల్కాపురం-డోన్ మధ్య 11.232కి.మీలను 26-11-2023న,జగ్గంబభట్ల-క్రిష్ణాపురం (జెబికె)-గిద్దలూరు మధ్య26.447కి.మీలను 4-1-2024న,బుగ్గానపల్లి సిమెంట్ నగర్-బేతంచెర్ల మధ్య 6.233కి.మీలను 27-3-2024న,గిద్దలూరు-దిగువమెట్ట మధ్య 12.011కి.మీలను 20-9-2024న, పాణ్యం-బుగ్గానిపల్లె సిమెంట్ నగర్ మధ్య 19.035కి.మీలను 27-12-2024న అందుబాటులో తెచ్చింది. ఈ మార్గంలో తూర్పు కనుమలలో భాగమైన దిగువమెట్ట-బొగద-చెలమ-బసవాపురం-గాజులపల్లి మధ్య 27కి.మీల సెక్షన్‌లోని నల్లమల ఫారెస్ట్‌లో డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు పనులు ప్రారంభం కాగా గాజులపల్లి-నంద్యాల మధ్య 16కి.మీలు, నంద్యాల-పాణ్యం మధ్య మరో 14కి.మీల డబ్లింగ్ రైలు మార్గాన్ని సెప్టెంబరు నుంచి అందుబాటులోకి తెచ్చేందుకు దక్షిణ మధ్య రైల్వే సన్నాహాలు చేస్తుంది.

## వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మార్పు!

విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి: వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీనిపై ఇటీవల నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో జిల్లా పేరు మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం కడప జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మార్చారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం కడప పేరును తొలగించి వైఎస్సార్ జిల్లాగా పరిగణించడంపై గతంలో ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలు, కొన్ని రాజకీయ పార్టీలు తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తాయి. పేర్ల పిచ్చితో మార్పు: గతంలో జిల్లాలో ప్రతిపక్ష నేత హోదాలో పర్యటించిన సీఎం చంద్రబాబు పేరు మార్పుపై హామీ ఇచ్చారు. మంత్రి సత్యకుమార్ సైతం పేరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ గతంలో సీఎం చంద్రబాబుకి లేఖ రాశారు. పేర్ల పిచ్చితో మాజీ సీఎం జగన్ కడప అనే పదాన్ని లేకుండా వైఎస్సార్ జిల్లాగా మార్చడాన్ని తప్పుబట్టారు. ప్రజల నుంచి కూడా ఫిర్యాదులు రావడంతో వైఎస్సార్ కడప జిల్లాగా నామకరణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన అభిప్రాయానికి వచ్చి పేరు మార్పుపై నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు ఇచ్చింది.

## మద్యం కుంభకోణం కేసు.. దిలీప్ బెయిలు పిటీషన్‌పై విచారణ వాయిదా

విజయవాడ మే 26,ప్రభాతవార్త ప్రతినిధి:వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణం కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి(ఎ1) ప్రధాన అనుచరుడు దిలీప్ దాఖలు చేసిన బెయిలు పిటీషన్‌పై విచారణ వాయిదా పడింది. విచారణను విజయవాడ ఏసిబి కోర్టు ఈ నెల 28కి వాయిదా వేసింది. చెన్నై నుండి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో దిలీప్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. చెన్నై విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకుని..సిట్ అధికారులకు సమాచారమిచ్చారు. అప్పటికే దిలీప్ కదలికలపై నిఘా పెట్టిన అధికారులు చెన్నైలోనే మకాం వేసి ఉండటంతో వెంటనే విమానాశ్రయానికి వెళ్ళి అదుపులోకి తీసుకొని న్యాయస్థానంలో హాజరుపర్చగా అప్పటి నుండి రిమాండులో ఉన్నారు.

# తిరుమల సమాచారం

## పలకరించిన 'నైరుతి'! - చల్లబడిన తిరుమల



తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి: నైరుతిరుతుపవనాలు సకాలంలో రావడంతో మేనెలలో ఎండవేడినుండి ఉపశమనం కల్పిస్తూ వరుణదేవుడు సోమవారం మధ్యాహ్నం తిరుమలను పలకరించాడు. మోస్తరుగా కురిసిన వర్షంతోభక్తులు పులకించారు. అసలే మండుతున్న ఎండలకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశంమేఘావృతమై చల్లటిగాలులు వీయడంతో రెండురోజులుగా ఆకాశంలో వాతావరణంలో మార్పులు రావడంతో వర్ష రూపంలో ప్రభావం చూపింది. తిరుమల కొండపై, తిరుపతిలోనూ సుమారు పదినిమిషాలు పాటు మోస్తరు వర్షం కురిసింది. వర్షంతో వాతావరణం మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి. మధ్యాహ్నం కురిసిన వర్షంతో భక్తులు ఆలయంలోపలకు, వెలుపలకు తడుస్తూ సేదదీరారు.

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.11లక్షలు విరాళం



తిరుమల,మే 26ప్రభాత వార్తప్రతినిధి: తిరుమలతిరుపతి దేవస్థానమ్ నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు విరాళాలు సమర్పిస్తున్నారు. సోమవారం ఉదయం అమెరికా టెక్సాస్‌కు చెందిన వేదాల రంగనాథ్, కృష్ణకుమారి టిటిడి ట్రస్టులకు 11లక్షలు రూపాయలు డిడిలను విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాల్లో ఎస్వీ అన్నదానంకు 10లక్షలు, ఎస్వీగోసంరక్షణకు ఒకలక్ష డిడిలను టిటిడిఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందించారు.



## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి:తిరుమలలో ప్రముఖులు

తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని పలువురు ప్రముఖులు వేడుకున్నారు. సోమవారం ఉదయం మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టీస్ మానవేంద్రనాథ్‌రాయ్, ఏపి హైకోర్టు జడ్జి జస్టీస్ టిసిడి శేఖర్, కర్నాటక లోకాయుక్త జస్టీస్ బిఎస్ పాటిల్, మాజీమంత్రి మండలి బుద్ధప్రసాద్, సినీనటి సురేఖవాణి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు.

ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రికార్డుస్థాయిలో వెంకన్న దర్శనాలు




తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి: వేసవిసెలవుల రద్దీ తిరుమలలో కొనసాగుతున్న నేపథ్యంలో ఆదివారం ఒక్కరోజే 91,538మంది భక్తులకు రికార్డుస్థాయిలో శ్రీవారి దర్శనం కల్పించారు. అంతేగాక శనివారం రోజు కూడా 90,211మంది భక్తులకు రికార్డుస్థాయిలో టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. గతంలో 2014-15లో 91వేలమంది దాటినా గత ఐదేళ్ళలో వేసవిసెలవుల్లో ఇంతమందికి దర్శనం చేయించడం రికార్డుగా నమోదైంది. అందరి భక్తులకు సంతృప్తికరంగా ఆలయంలోపల దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వీయపర్యవేక్షణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్ సహకారంతో ప్రశాంతంగా దర్శనం చేయించారు. మరోవైపు వేసవిసెలవులు ముగింపుకు వస్తుండటం...వారాంతం సెలవులతో ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారాయి. ఆది,సోమవారాల్లో కూడా తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడుకిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 25గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. సాయంత్రానికి 52వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇదిలా ఉండగా అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. ఈనెల 24రోజుల్లో 51లక్షలమంది భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ జరిగింది. ప్రతిరోజూ సగటున 2.5లక్షల అన్నప్రసాదాలు, 90వేలకుపైగా అల్పాహారాలు, పానీయాలు అందిస్తున్నారు. శనివారం ఒక్కరోజే వెంగమాంబ అన్నదానభవనంలో 93,950మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గత మూడురోజుల్లో 3.32లక్షమంది భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు.

## మొదటిఘాట్‌లో చిరుత సంచారం



తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలకొండల్లో చిరుతల సంచారం మళ్ళీ భయంగోల్పిస్తోంది. సోమవారం రాత్రి 8గంటల ప్రాంతంలో ఓ చిరుతపులి ఏకంగా దిగువఘాట్‌లో (మొదటి)వినాయకుడిగుడి వద్ద రక్షణగోడపై కూర్చుని ఉండటం, వాహనాల రాకతో వెలుతురుఫోకస్‌కు గోడపై వెళ్ళడం జరిగింది. మొదటిఘాట్‌రోడ్డు దాటడాన్ని వాహనదారులు గమనించారు. వెంటనే భయంతో విజిలెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. సాధారణంగా శేషాచలంఅటవీప్రాంతంలో ఆగస్ట్-సెప్టెంబర్ మాసాలు వన్యప్రాణుల సంతానోత్పత్తి జరుపుకునే అవకాశం ఉన్నందున తిరుమల ఘాట్‌రోడ్లలో చిరుతపులుల సంచారం ఉంటుంది. అయితే వేసవిలో వర్షాభావ పరిస్థితులతో కుంటల్లో నీరులేక,ఆహారం దొరక్క జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి.చిరుతపులి సంచారంతో భక్తులు భయపడుతున్నారు.

## గోదావరిలో 8మంది గల్లంతుపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన హోంమంత్రి అనిత

విజయవాడ.మే26,ప్రభాతవార్తప్రతినిధి: బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంతయిన ఘటనపై హోంమంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్, ఎస్పీ కృష్ణారావుతో హోంమంత్రి అనిత ఫోన్ చేసి అప్రమత్తం చేశారు. కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం గోదావరిలో దిగి గల్లంతైనట్లు కలెక్టర్... హోంమంత్రికి వివరించారు. గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. ఏపీఎస్డీ ఆర్ఎఫ్ ఐజీ రాజకుమారితోనూ హోంమంత్రి అనిత ఫోన్ చేసి మాట్లాడి అప్రమత్తం చేశారు. రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి భద్రత బలగాల ద్వారా సత్వరం గాలింపు చర్యలు చేపట్టాలని హోంమంత్రిఆదేశించారు.

## కుటుంబంలో నలుగురిని కబళించిన రోడ్డుప్రమాదం..

### మృతులలో ముగ్గురు మహిళలు

రాజమహేంద్రవరం సిటీ మే 26 ప్రభాతవార్త. ..జాతీయ రహదారి దివాన్ చెరువు నాలుగు వరుసల రహదారి బ్రిడ్జిపై సోమవారం రోడ్డు ప్రమాదంలో రెండు కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. ఒకే కుటుంబానికి చెందిన భార్య భర్త అత్త మరణించారు. భార్య మృతి చెందగా భర్త అపస్మారక స్థితిలో ఉన్నాడు. ఈ రోడ్డు ప్రమాదం ముగ్గురు మహిళలు, ఒక వ్యక్తి ప్రాణాలు బలి తీసుకుంది. కొవ్వూరు వైపు బొగ్గు లోడు వేలుసుకుని లారీ జాతీయ రహదారి గామన్ బ్రిడ్జి సమీపంలో లారీ టైర్ పేలిపోయింది. దీంతో లారీ బ్రేక్ వేయడాని డ్రైవర్ ప్రయత్నం చేశాడు. అయినా టైర్ రహదారిపై సుమారు 30 మీటర్లు రాసుకుంటూ అదుపు తప్పి రహదారిపై కుడివైపుకు ఒకకసు వేగంగా తిరిగింది. అదే సమయంలో కొవ్వూరు నుండి దివాన్ చెరువు వస్తున్న కారు వేగంగా ఢీ కొట్టింది. దీనిలో ప్రయాణం చేస్తున్న కొవూరుకు చెందిన ఉప్పులూరి వర ప్రసాద్(60), ఉప్పులూరి శివ లీలావతి(56), లంకసాని బిందు (34) అక్కడికక్కడే మరణించారు. తీవ్రగాయాలైన ఇమ్మాని వీర వెంకట సత్యవతి(75) లంకసాని సురేష్ 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సత్యవతి మరణించింది. సురేష్ , బిందు భార్యాభర్తలు. ఇతను అవంతి సీడ్స్ లో సూపర్ వైజర్ గా పని చేస్తున్నాడు. వరప్రసాద్ కు శివ లీలావతి భార్య, వీరి వెంకట సత్యవతి అత్త అవుతుంది. కాకినాడలో శివ లీలావతి కుమార్తె ఇంజనీరింగ్ చెందుతుంది ఈరోజు ఆమె పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పడానికి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మృత్యువు కదిలించింది. బిందు పుట్టినిల్లు చాగొల్లు గ్రామంలో వరప్రసాద్, శివ లీలావతి, సత్యవతి మార్కుంపాడు గ్రామంలో విషాదఛాయలు నెలకొంటున్నాయి. బిందు, సురేష్ లకు పెళ్లి జరిగి ఆరేళ్ల అయింది పిల్లలు లేరు. ఈ ప్రమాదంలో భర్త భార్య ను కోల్పోయి అపస్మారక స్థితిలో ఉన్నారు. మరొకరు అత్త కూతురు అల్లుడు మృతి చెందారు. రెండు కుటుంబాల్లో నాలుగురు మృత్యువాతకు గురైనారు. సంఘటనా స్థలాన్ని నార్త్ జోన్ డిఎస్పీ వై. శ్రీకాంత్ పరిశీలించారు. లారీని వేగంగా ఢీ కొట్టడం వలన కారు ముందు భాగం లారీల్లోకి ఇరుక్కుపోయింది ప్రొక్లీనర్ సహాయంతో తీసారు.

అయితే లారీ టైర్ పేలిపోవడం లేదా బ్రేక్ ఫెయిల్ అవ్వడం వలన ప్రమాదం జరిగిందా అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల్లో ముగ్గురు చాగల్లు మండలంగా భావిస్తున్నారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈమేరకు డిఎస్పీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రైటప్..1) ప్రమాదంలో మృతిచెందిన వరప్రసాద్ శివ లీలావతి భార్యాభర్తలు.

(ఫైల్ ఫొటో) 2) వీర వెంకట సత్యవతి (ఫైల్ ఫొటో), 3) మృతురాలు బిందు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సురేష్ (ఫైల్ ఫొటో), 4. ప్రమాదానికి గురైనారు.

## ఢిల్లీలో సిఆర్‌డిఎ కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు సమాలోచనలు

విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ సీఆర్‌డిఏ కమీషనర్ కూనపరెడ్డి కన్నబాబు ఢిల్లీ పర్యటన చేపట్టారు. అమరావతిలో పెట్టుబడులు సమీకరించేందుకు ఢిల్లీ,గుడ్‌గావ్‌లో ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఆదివారం ఏరో సిటీ,గుడ్‌గావ్ లోని కీలక ప్రాంతాలల్లో పర్యటించి, అమరావతి మాస్టర్ ప్లాన్,పెట్టుబడుల సమీకరణ వ్యూహంపై పలువురితో చర్చించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా జాతీయ,అంతర్జాతీయ నిర్మాణ కంపెనీల ప్రతినిథులతో సమావేశమయ్యారు. అమరావతి విమానాశ్రయా నిర్మాణం,నదీతీర ప్రాంత అభివృద్ధి తదితర ప్రధానమైన ప్రాజెక్టుల నిర్మాణంపై సమీక్షించారు.

## పంచాయతి సంబరాల్లో విద్యుద్ఘాతం

### ముగ్గురు మృతి, మరో ఇద్దరికి గాయాలు



కంచిలి (శ్రీకాకుళం జిల్లా), మే 26 ప్రభాతవార్త: కంచిలి మండలం తలపంపర పంచాయతీ సిర్లపుట్టుగ గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన విద్యుత్ ఘాతానికి ముగ్గురు బలయ్యారు. తలపంపర పంచాయతీలో గత నాలుగైదు రోజులుగా సంబరాలు జరుగుతున్నాయి. ఈ సంబరాల కోసం వీధిలో ఏర్పాటు చేసిన అలంకరణలో విద్యుత్ తీగ తెగిపడి ముగ్గురు ప్రాణాలను బలిగొంది. ఈ గ్రామంలో 30 కుటుంబాలు నివశిస్తున్నాయి. సంబరాల కోసం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి చుట్టాలు రావడంతో గ్రామంలో సందడి నెలకొంది. ఆదివారం రోజు చుట్టాలంతా గ్రామానికి వచ్చి సంబరాల్లో పాల్గొన్నారు. ఒరియా నారాయణపురం గ్రామానికి చెందిన నలియా కృష్ణ మూడు సంవత్సరాలు ఇంటి బయట ఆడుకుంటుండగా విద్యుత్ తీగ తగలడంతో మృతి చెందాడు. అతన్ని కాపాడడానికి వచ్చిన అతని మేనమామ ఈశ్వర్ (28) కూడా విద్యుత్ షాక్ తగిలి అక్కడే మృతి చెందాడు. ఆ పక్కనే నివసిస్తున్న పురుషోత్తపురం గ్రామానికి చెందిన బహడపల్లి నందిని (12) కూడా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది.మృతి చెందిన ఈశ్వర్ శ్రీకాకుళంలోని హోటల్లో సర్వర్‌గా పని చేస్తున్నాడు. ఈశ్వర్‌కు కొద్దిరోజుల క్రితమే బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహం కుదిరింది. ఈశ్వర్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న అమ్మాయి రోదన వర్ణనాతీతం.వీరితో పాటు విద్యుత్ షాక్‌కు గురైన మరో ఇద్దరు సోంపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన స్థలానికి సోంపేట సీఐ, కంచిలి ఎస్సైలు పారినాయుడు చేరుకొని విచారణ చేపట్టారు. అయితే పోలీసులు చేరుకునే సరికి గ్రామంలో అంతా ఒక్కటై జరిగిన సంఘటన ఆనవాళ్లు లేకుండా విద్యుత్ వైర్లని తొలగించారు. ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులతో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారని నాయకులు పేర్కొన్నారు. చనిపోయిన మృతులంతా నిరుపేదలకు చెందినవారు. రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు.

## శ్రీసిటీని సందర్శించిన థాయిలాండ్ కాన్సుల్‌జనరల్ - పెట్టుబడి అవకాశాల పరిశీలన

సత్యవేడు, మే 26 ప్రభాతవార్త: సత్యవేడు మండలం సమీపం శ్రీసిటీలో రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్ సోమవారం శ్రీసిటీని సందర్శించారు. తన భార్య నరఫాన్‌అరిబార్గ్, కాన్సుల్ పిన్‌పాంగ్ చౌవాచాటాతో కలసి రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన ఆయనకు శ్రీసిటీ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీసిటీ అసిస్టెంట్ వైస్‌ప్రెసిడెంట్(బిజినెస్ డెవలప్‌మెంట్) బోడ్గన్ జార్జ్ శ్రీసిటీలోని థాయిలాండ్ పరిశ్రమ రాక్‌వర్త్ స్థాపన, ప్రస్థానాన్ని కాన్సుల్ జనరల్ బృందం దృష్టికి తెచ్చారు. శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, అంతర్జాతీయ మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం, వ్యాపార ప్రయోజనాలను వారికి వివరించారు. మొదటి రోజు పర్యటనలో శ్రీసిటీ అధికారులతో చర్చలు, పారిశ్రామిక వాడ పరిసరాల వీక్షణతో పాటు స్థానిక రాక్‌వర్త్, మోండెలెజ్ పరిశ్రమలను ఆయన సందర్శించారు. కంపెనీ ప్రతినిధులతోను సమావేశమయ్యారు. రెండవ రోజు పర్యటనలో బ్లూస్టార్, మురుగప్ప గ్రూప్ కంపెనీలను ఆయన సందర్శించనున్నారు.



శ్రీసిటీలో రాయల్ థాయ్ కాన్సుల్ రాచా అరిబార్గ్

## మద్యం కుంభకోణం నిందితుల కస్టడీ పిటిషన్‌పై ఎసిబి కోర్టు తీర్పువాయిదా

విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి: మద్యం కుంభకోణం కేసులో నిందితుల కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు తన తీర్పును వాయిదా వేసింది. మే 29వ తేదీకి ఈ తీర్పును వాయిదా వేస్తున్నట్లు కోర్టు సోమవారం వెల్లడించింది. మద్యం కుంభకోణంలో నిందితులను తమ కస్టడీకి అప్పగించాలంటూ ఏసీబీ కోర్టులో సోమవారం ఉదయం వాదనలు జరిగాయి. వాదనలు విన్న కోర్టు... సాయంత్రం తీర్పు వెలువరిస్తామని తెలిపింది. దీంతో తీర్పును రిజర్వు చేసింది. కానీ తీర్పును మే 29వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు ఆ తర్వాత ప్రకటించింది. మద్యం కుంభకోణం కేసులో కసిరెడ్డి రాజశేఖరరెడ్డి కీలక సూత్రదారంటూ వైసీపీ మాజీ నేత, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి బహిరంగంగా మీడియా ముందు ప్రకటించారు. దీంతో అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో మారు పేరుతో గోవా నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టులో దిగిన అతడిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని ఆంధ్రప్రదేశ్‌కు తరలించి.. సిట్ పోలీసులు విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితోపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారు. వారిని సైతం విచారించారు. ఇక ఇదే కేసులో బాలాజీ గోవిందప్ప కూడా అరెస్టయ్యారు. వీరిని తమ కస్టడీకి అప్పగించాలంటూ ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. అలాగే ఈ కేసులో కీలక సూత్రధారి కసిరెడ్డి రాజశేఖరరెడ్డిని సైతం మరోసారి తమ కస్టడీకి అప్పగించాలంటూ వారు కోర్టును కోరారు. ఆ క్రమంలో సోమవారం ప్రభుత్వం తరపు న్యాయవాది, సిట్ తరపు న్యాయవాదితోపాటు నిందితుల తరపు న్యాయవాది కోర్టులో తమ వాదనలు వినిపించారు.

వార్త

మంచి కథ కల్పించినట్లుగా కాక
నిజంగా జరిగినట్లుగా ఉండాలి.
చదివే వారికి కథ అనే శంక కలిగితే అది కథ కాదు.

-చలం

# కబళిస్తున్న మత్తు రక్కసి

మాదక ద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారితీస్తుందని, దానిని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు చెప్తూనే ఉన్నారు. ఆ రాక్షసిని ఉక్కుపాదంతో అణచివేయాలని కూడా పిలుపునిస్తున్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో ఈ మహ్మమారి యేడాది యేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే విషయం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్ల లోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపు లేకుండాపోతున్నది.మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకోవడానికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ప్రపంచవ్యాప్తంగా డార్క్‌నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండం వాటా పద్నాలుగు శాతానికి పెరిగిపోయింది. అందులో చైనా తర్వాత భారత్‌దే అగ్రస్థానం. 2004 దశకంలో భారత్‌లో కోటి డెబ్బైలక్షల మందికిపైగా మత్తువాడకందార్లు ఉండగా ప్రస్తుతం మద్యం, ఇతర మత్తు పదార్థాలు సేవించే వారిసంఖ్య దాదాపు నలభై కోట్లకు చేరుకుందని చెబుతున్నారు. ముఖ్యంగా అస్సాం,హర్యానా, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, యుపి, పశ్చిమబెంగాల్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ మత్తు పదార్థాల వినియోగం పెరిగిపోతున్నది. కేంద్ర సామాజిక న్యాయ సాధికార వ్యవహారాల పార్లమెంటరీ స్థాయీ సంఘం గతంలో వెల్లడించిన గణాంకాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. మత్తుమందులు వాడకంలో ఉత్తరాది రాష్ట్రాలతో దక్షిణాది రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతున్నాయి. దీనికితోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు తెలంగాణ ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల్లోనూ అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు విస్తరిస్తున్నట్లువార్తలు అందుతున్నాయి. గతంలో గంజాయి సాగు రవాణా, వినియోగాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకునేవారు. ఎందుకోఏమోకానీ నిఘా తగ్గిపోతున్నది. 2021అక్టోబరు మూడో వారంలో ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో నల్గొండ జిల్లా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విష యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయ నేతల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ఈ అక్రమదారులను ప్రోత్సహిస్తున్నది మీరంటే మీరని పరస్పర ఆరోపణ చేసుకున్నారు. ఆ తర్వాత ఎందుకో ఆ ఆపరేషన్ ఆగి పోయిందనే చెప్పొచ్చు. దీనికితోడు విదేశాల నుండి భారీ ఎత్తున డ్రగ్స్ అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్‌లోని ముంద్రాపోర్టులో ఇరవైఒక్కవేల కోట్ల విలువైన మూడువేల కిలోల హెరాయిన్ పట్టుబడినట్లు విజయవాడ లింకులు వెలుగు చూశాయి. మత్తు మందు సరఫరాలో కోట్లాది డాలర్లలోఅధిక శాతం ఉగ్రవాదుల సంస్థలకే చేరుకుంటుందని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. అన్నింటికంటే ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్దపెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చుకుంటున్నాయి. ఈ మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుంటున్నాయి. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కూడా ఈ మత్తుమందు వ్యాపారులు ఉప యోగించుకుంటున్నారు. ఇతర వ్యవస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయగలిగే 'క్రిప్టోకరెన్సీ' వాడకం సైతం జరగడంతో ఈ లావాదేవీలకు అదుపులేకుండా పోతున్నది. గతంలో మత్తు మందులు కొనేవారు తెలిసినా, వాడకం దారులు వారికి నమ్మకం ఉన్న వ్యాపారినే సంప్రదించేవారు. మత్తు మందును తీసుకొని డబ్బు చేతిలో పెట్టేవారు.ఆ వ్యాపారి కూడా అత్యంత రహస్యంగా మూడోకంటికి తెలియకుండా మత్తుమందు తెప్పించి అప్పగించేవాడు. అయితే అత్యంత పకడ్బందీగా జరుగుతున్నా నిఘా విభాగం అధికారులు కన్నువేయడంతో ఎక్కడో ఒక దగ్గర దొరికిపోయేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇండియాలో మారుమూల ప్రాంతాల్లో కూర్చొని ఎక్కడో విదేశాల్లో ఉన్నమత్తుమందు వ్యాపారికి ఆర్డరు ఇవ్వొచ్చు. మత్తుమందు రవాణా, చెల్లింపులు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగిపోతు న్నాయి. ప్రపంచమంతా విస్తరించిపోతున్నది. పట్టుబడిన కేసుల్లో కూడా పటిష్టంగా వ్యవహరించలేకపోవడం వల్లనో లేక చట్టంలో ఉన్న లొసుగులేమోకానీ జైళ్ల నుంచి బయటకు వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఇంకొక పక్క సమర్థవంతంగా దర్యాప్తు జరిపి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు విఫలం కావడంతో అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ఏదోఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే నియంత్రించడం సాధ్యం కాదనేది కొంతవరకు నిజమే కావొచ్చు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి కార్యాచరణరూపొందించి అమలు చేయాలి. ఏదిఏమైనా మానవ జీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలోచూపాల్సిన తరుణమిది. ఈ బాధ్యతంతా పాలకులపై వదిలి పెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు,ప్రజాస్వామ్యవాదులు అందరు కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన సమయమిది.

# జీవన గమనాన్ని మార్చుతున్న సాంకేతిక రంగం

***సాంకేతిక రంగం లేనిదే పూట గడవని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో ఊహించడానికే భయంగా ఉంది. భువన గగనాల్లో ఆధిపత్యం కోసం పోరాటం జరుగుతున్నది. ఇందులో సాంకేతికత ప్రముఖ భూమిక పోషిస్తున్నది. యుద్ధాలు కూడా టెక్నాలజీ ఆధారంగా జరుగుతున్నాయి. అణ్వస్త్రాల్వు, ఇతర యుద్ధ పరికరాలు, యుద్ధవిమానాలు ఆధునికత సంతరించుకున్నాయి. అన్నింటా టెక్నాలజీ దే అగ్రస్థానం. ఇలాంటి పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం విషయంలో తగు జాగరూకత వహించాలి. నిర్మాణాత్మకమైన కార్యక్రమాలకు మాత్రమే సాంకేతిక పరిజ్ఞానం వినియోగపడేటట్లు తగిన యంత్రాంగం నెలకొల్పాలి. విధ్వంసానికి, విద్వేషాలకు సాంకేతికతను దుర్వినియోగపరచకూడదు. సాంకేతిక పరిజ్ఞానమంటే యుద్ధాలకో, విధ్వంసానికో కాదు ఉద్యోగ కల్పన కోసం, మెరుగైన జీవన శైలికోసమనే భావన ఏర్పడింది.***

సుంకవల్లి సత్తిరాజు

సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా ప్రపంచాన్ని పెను మార్పులకు గురి చేస్తుందని ఎవరూ ఊహించలేదు. రాబోయే కొద్ది సంవత్సరాల్లో ప్రపంచాన్ని ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పూర్తిగా ఆవహించే అవకాశాలు మెండుగాఉన్నాయి. వచ్చే ఏడాది నాటికి 50శాతం కోడింగ్ ఏఐ చేస్తుందని మెటాప్లాట్‌ఫామ్స్ సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ చెబుతుంటే, మైక్రోసాఫ్ట్‌లో ఇప్పటికే 30 శాతం కోడింగ్ ఎఐ చేతుల్లోకి వెళ్ళిందని ఆ సంస్థ సిఇఒ సత్య నాదెళ్ల పేర్కొనగా, హేమాహేమీల కందని కోడింగ్ ఏఐ సొంతమని స్పేస్‌ఎక్స్, ఎక్స్,టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రకటించడాన్ని బట్టి చూస్తే భవిష్యత్తులో ఏఐ ప్రాధాన్యత ఎలా ఉండగలదో ఊహించగలం. భవిష్యత్తులో ఎఐ మీద పట్టుగల వారికే ఉద్యోగాలు దక్కుతాయి. సాఫ్ట్‌వేర్ రంగం సాఫ్ట్‌నెస్ కోల్పోయింది. కష్టించి పనిచేసి, అప్పగించిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలిగితేనే కొంతకాలం ఉద్యోగాల్లో కొనసాగగలరు.నేటి చదువులు,మార్కులు సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించడానికి ఉపకరించగలవా? అనే సంశయం కలగడం సహజం. మారుతున్న టెక్నాలజీని ఎప్పటికప్పుడు ఒడిసిపట్టుకుని, ఉద్యోగాలు సంపాదించాలి. ఉద్యోగార్ధులు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో తక్కువ వేతనాలతో పని చేసే వారికే టెక్ కంపెనీలు ప్రాధాన్యత నిచ్చే అవకాశాలున్నాయి. ఇప్పటికే అరకొర జీతాలతో గొడ్డుచాకిరీ చేస్తున్నవారిని చూస్తున్నాం. మానసికంగా నలిగిపోతూ, ఉంటుందో, ఊడుతుందో తెలియని భద్రత లేని ఉద్యోగాల కోసం మనశ్శాంతి కోల్పోవడం కంటే ప్రత్యామ్నాయ ఉపాధిని అన్వేషించుకోవడం మంచిది. మార్కులతో, బట్టీ చదువులతో తమ పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని భ్రమపడే తల్లిదండ్రుల ధోరణి మారాలి. బోధనా పద్ధతులు కూడా మారాలి.అన్ని రంగాలు సాంకేతికతతో మేళవించిన కారణంగా ఎక్కడ ఏచిన్న పొరపాటు జరిగినా యావత్ ప్రపంచం స్తంభించిపోయే ప్రమాదముంది.సాఫ్ట్‌వేర్ రంగానికి చెందిన నిపుణులు, ఉద్యోగులు, టెక్ కంపెనీలు సాంకేతిక వ్యవస్థలు దుర్వినియోగంకాకుండా ప్రపంచ జీవన గమనం సాఫీగాసాగడానికి నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయి. వర్తమాన ప్రపంచంలో చోటుచేసుకుంటున్ననేరాల్లో అత్యంత ఆధునిక నేరంగా 'సైబర్ క్రైమ్' పేరుగాంచింది. ఈ మాట వింటుంటే ముచ్చెమటలు పట్టక మానవు. ఒకప్పటి సినిమాల్లో భయంకరమైన రౌడీ వేషాల్లోవచ్చి,కిడ్నాపులు చేయడం,దోపిడీలకు పాల్పడడం వంటి సన్నివేశాలు కనిపించేవి. అయితే ఈ ఆధునిక సమాజంలో నిజంగా నిర్లజ్జగాక్షణాల్లో మోసాలు జరిగిపోతున్నాయి. కాలు బయటకు కదపకుండా, కోట్లు కూడబెట్టే విద్యలో కొంతమంది ఆరితేరిపోయారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సైబర్ నేరగాళ్లకు కాసుల పంటగా మారింది.కోట్లు దండుకునే ఘరానా మోసానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఎక్కడో విదేశాల్లో కూర్చుని, చెమట పట్టకుండా, విధ్యాధికులకు సైతం ముచ్చెమటలు పట్టించే వికృతమైన క్రీడా విన్యాసానికి పర్యాయపదంగా 'సైబర్ క్రైమ్' పేరుగాంచింది. అశ్లీల దృశ్యాలను సాంఘిక మాధ్యమాల్లో పెడతామని బ్లాక్ మెయిల్ చేసి, సామాన్యుల నుండి సెలబ్రిటీలను సైతం మోసం చేసి,డబ్బులు గుంజుకోవడం చూస్తున్నాం. ప్రభుత్వ పథకాల పేరుతో, బ్యాంకు అధికారుల పేరుతో వివిధ రకాలుగా బెదిరింపులకు పాల్పడుతూ, ఎటియం పిన్‌చెప్పమంటూ అజ్ఞాత వ్యక్తులు మాయ మాటలు చెప్పడం, కెవైసి అప్‌డేట్ కోసమంటూ ఓటిపి అడగడం,మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు పంపడం, వాట్సాప్‌లలో లింకులు పంపించి, క్లిక్ చేయమనడం ద్వారా డబ్బులు కాజేయడం వంటి సంఘటనలు పలుచోట్ల చోటుచేసుకుంటున్నాయి. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అనే తేడా లేకుండా నమ్మించి, బ్యాంకు ఖాతాలను ఖాళీ చేయించడంతో ఏం చేయాలో అర్థంకాక ఎంతోమంది ఆవేదన చెందుతున్నారు.



కష్టించి,సంపాదించిన సొమ్మంతా క్షణాల్లో మాయం కావడంతో ఏంచేయాలో అర్థంగాక అమాయకులు తీవ్రమైన మనోవ్యధకు గురవుతున్నారు. మన మాటలను, వీడియోలను పరిశీలించి, ఎడిట్ చేసి, మోసంచేయడం, శీల హననం చేయడానికి యత్నించడం, బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడడం, తమ మాట వినకపోతే తీవ్రంగా నష్టపోతారంటూ, బెదిరింపులకు పాల్పడడం జరుగుతున్నది. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టుల పేరుతో తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న ముఠాలు బయలు దేరాయి. సైబర్ క్రైమ్ నేరాలను నిరోధించడానికి టోల్ ఫ్రీ నెంబర్లు ఇవ్వబడ్డాయి. అనేక కేసులు నమోదవుతున్నాయి. అయితే కేసులు పెట్టడం వలన ఎంత మంది నేరస్థులు పట్టుబడుతున్నారో,ఎలాంటి శిక్షలు విధిస్తున్నారో అర్థం కావడం లేదు. భారతదేశంలో డిజిటల్ అరెస్టులకు చట్టబద్ధత లేకపోయినా,వీటి పేరుతో నేరస్థులు సాగిస్తున్న కార్యకలాపాలకు బెంబేలెత్తిపోతున్న అమాయకుల ఆక్రందనలకు అడ్డుకట్టవేయలేమా? సాంకేతిక రంగంలో పెను విప్లవం 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్'. కృత్రిమ మేధస్సుతో వివిధ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి, ఆధునీకరించిన సాంకేతిక ప్రక్రియతో వేగవంతంగా పనులను పూర్తి చేసి, ప్రగతిని పరుగులు పెట్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సాఫ్ట్‌వేర్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విస్తృతం చేసే ప్రయత్నాలు వేగం పుంజుకున్నాయి. భవిష్యత్తులో కృత్రిమ మేధ కీలక భూమిక పోషించే అవకాశముంది.అయితే ఇలాంటి కృత్రిమ మేధ సైబర్ నేరస్థులకు స్వర్గధామంలా మారడం దురదృష్టకరం. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌సహాయంతో మన మాటలను, మన వీడియోలను మార్ఫింగ్ చేసి, వాట్సాప్ ద్వారా పంపించి, డబ్బులు పంపించమంటూ కోరడం, ఆ వీడియోలు నిజమేనని నమ్మి డబ్బులు పంపించడం ద్వారా ఆర్థికంగా నష్టపోతున్న వారు ఎవరిని ఆశ్రయించాలో తెలియక తికమకపడుతున్నారు. కేసులు పెట్టినా ఫలితం ఉంటుందనే నమ్మకం లేక దిగాలు పడుతున్న వారికి న్యాయం జరుగుతుందా? టెక్నాలజీ దుర్వినియోగం విశృంఖలంగా కొనసాగుతున్నది. మన ప్రయోజనాల కోసం మనం నిర్మించుకున్న సాంకేతిక ప్రపంచం వక్రమార్గంలో పయనిస్తున్నది. విద్య,వైద్య,ఆర్థిక,రవాణా, కమ్యూనికేషన్, సాంస్కృతిక రంగాల్లో నిర్మాణాత్మకంగా వినియోగపడవలసిన టెక్నాలజీ అసాంఘిక శక్తుల చేతుల్లోకి పోయి, అడ్డదారుల్లో పయనిస్తున్నది. మొబైల్‌ఫోన్ల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. మొబైల్ ఫోన్ లేనిదే రోజు గడవని పరిస్థితులు ఏర్పడ్డాయి. యూట్యూబ్, వాట్సాప్ ఫేస్బుక్, ఇన్‌స్టాలు, ట్విట్టర్,ఎక్స్ వంటి సాంకేతిక వేదికలు సమాజానికి ఉపకరించాలి. అయితే సోషల్ మీడియా అన్ని విలువలను అతిక్రమించి,అత్యంత ప్రమాదకరంగా మారుతున్న నేపథ్యంలో కొత్తగా పుట్టుకొచ్చిన "ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్" వలన ఎన్నో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఇప్పటికే దీని ప్రభావం వలన అనేక మంది బాధితులైనారు. మొబైల్ ఫోన్లలో నిక్షిప్తమైన మన వ్యక్తిగత భద్రత ప్రశ్నార్థంగా మారుతు న్నది. నిర్మాణాత్మకంగా ఉపయోగపడవలసిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను అసాంఘిక కార్యకలాపాలకు, ఆర్థికనేరాలకు వినియోగించడం వలన వ్యక్తిగత గోప్యతకు, ఆర్థికభద్రతకు, స్వేచ్ఛకు ముప్పుగా పరిణమించింది. డేటాచౌర్యం యథేచ్ఛ గా సాగుతున్నట్టు పలు వార్తా కథనాలు సూచిస్తున్నాయి. ఇకనైనా సైబర్ నేరాల పట్ల పటిష్ఠమైన, వేగవంతమైన చర్యలు తీసుకోవాలి. సైబర్ నేరాలను అణచివేయడానికి ప్రపంచ దేశాలన్నీ ఏకంకావాలి. సమిష్టితత్వంతోపటిష్ఠమైన యంత్రాంగాన్ని రూపొందించుకోవాలి. సాంకేతిక రంగం లేనిదే పూట గడవని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో ఊహించడానికే భయంగా ఉంది. భువన గగనాల్లో ఆధిపత్యంకోసం పోరాటం జరుగుతున్నది. ఇందులో సాంకేతికత ప్రముఖ భూమిక పోషిస్తున్నది. యుద్ధాలు కూడా టెక్నాలజీ ఆధారంగా జరుగుతున్నాయి. అణ్వస్త్రాల్వు, ఇతర యుద్ధ పరికరాలు, యుద్ధవిమానాలు ఆధునికత సంతరించుకున్నాయి. అన్నింటా టెక్నాలజీ దే అగ్రస్థానం. ఇలాంటి పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం విషయంలో తగు జాగరూకత వహించాలి. నిర్మాణాత్మకమైన కార్యక్రమాలకు మాత్రమే సాంకేతిక పరిజ్ఞానం వినియోగపడేటట్లు తగినయంత్రాంగం నెలకొల్పాలి. విధ్వంసానికి, విద్వేషాలకు సాంకేతికతను దుర్వినియోగపరచకూడదు. సాంకేతిక పరిజ్ఞానమంటే యుద్ధాలకో, విధ్వంసానికో కాదు ఉద్యోగ కల్పన కోసం,

మీరు గౌరవాన్ని కోరుకుంటే ముందు మిమ్మల్ని మీరు గౌరవించుకోవాలి. మీ అనుమతి లేనిదే మిమ్మల్నెవరూ చిన్నచూపు చూడరు.



శామ్యూల్

వయసు మీరిన తర్వాత మనకు అవసరమైన ఆశ్రయాన్ని ఇవ్వగలిగింది విజ్ఞానమే.




చెస్టర్ ఫీల్డ్

# అవినీతిరహిత సమాజాన్ని నిర్మిద్దాం

బుగ్గన మధుసూదనరెడ్డి

ప్రభుత్వం నెల నెల టంచన్‌గా అందించే వేలాది రూపాయల జీతాలతో ఎంతో హుందాగా ఉండాల్సిన, బాధ్యతగా మెలగాల్సిన కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు నెల విడిచి సాము చేస్తూ తమ దగ్గరకు ఏదేని పని నిమిత్తమై వచ్చిన సామాన్య ప్రజల నుంచి,చిన్న,సన్న కారు రైతుల నుంచి తమకు కావలసినంత సొమ్మును ముక్కు పిండి మరీ వసూలు చేస్తూ తమ వికృత,నికృష్ట నైజాన్ని చాటుకుంటుండటం తీవ్ర హేయమైన, ఆక్షేపణీయమైన విషయం. ఆ విధంగా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల డబ్బు పిచ్చి ఏ విధంగా తయారు అయింది అంటే'అయ్య గారికి లంచం ఇస్తేనే కంచం కదిలేది' లాగా, కాస్తో, కూస్తో 'సామాన్య ప్రజల నుంచి కాసులు గుంజనిదే' వారికి ఆరోజు నిద్రపట్టేలా లేదు అన్నట్లుగా. ఒక విధంగా చెప్పాలంటే ఒక వేటగాడు తన కడుపు నింపుకోవడానికి ఏదేని జంతువును ఎలా వెంటాడి వెంటాడి వేటాడుతాడో ఆ తరహాలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు సామాన్య ప్రజలను ఒక జలగల లాగా పీక్కుతుంటూ వారి నుంచి బలవంతంగా అయిన దానికి కాని దానికి కాసులు దండుకుంటుండటం



అత్యంత జుగుప్సకరం, సిగ్గు చేటైనా విషయం.కొన్ని సందర్భాలలో వీరి అవినీతి, లంచాలు శృతిమించి, సామాన్య ప్రజలకు వెర్రెత్తి వీరి బాగోతాన్ని ఎసిబి అధికారులకు చేరవేస్తే వారు అఘామేఘాల మీద వచ్చి వీరి మీదపడి వీరిని అత్యంత అవమానకరంగా సస్పెండ్ చేస్తున్నప్పటికీ వీరి వక్ర బుద్ధిలో ఏ మాత్రం మార్పురాకపోవడం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత బాధాకరమైన, దురదృష్టకరమైన విషయం. ఏదిఏమైనా వీరికి ఏ మాత్రంపేద, నిరుపేద ప్రజలపై, సామాన్య రైతులపై జాలి,దయ,సానుభూతి అంటూ ఏ మాత్రం, ఏ కోశానా ఉండదు.ఎంతసేపు వీరి బొక్కసాలను నింపుకోవడం పైనే వీరి దృష్టి అంతా. ఏమి చేస్తాం వీరికి ఎంతసేపు డబ్బు సంపాదనపై తీరని వ్యామోహం తప్పించి వీరిలో మానవత్వం ఇసుమంతైనను కానరాదు. 'పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు' కొంత మంది నిజాయితీ గల ప్రభుత్వ ఉద్యోగులు సైతం వీరిని చూసి అవినీతికి, లంచాలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారే ప్రమాదం సైతం పొంచి వుంది. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. ఏమైనా ఆ కాలమే వీరి దుర్బుద్ధిని,వక్ర స్వభావాన్ని మార్చాలి తప్ప వీరు మారరు గాక మారని దురాశపరులు, లంచాలను అడుగడుగున రుచి మరిగిన బొత్తిగా వ్యక్తిత్వం లేని ధనాశపరులు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని రూపుమాపేందుకు మనమంతా ఒక యుద్ధ ప్రాతిపదికన ఉద్యమిద్దాం. అవినీతి, లంచం అనే మహమ్మారిని తరిమి తరిమి కొడదాం! అవినీతి రహిత సమాజ రూపకల్పనకు మన వంతుగా పాటుపడదాం. ●

# ప్రజావాక్కు



## ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

**దేశంలో** ఉన్న అన్ని రవాణా వ్యవస్థల్లో రైల్వే రవాణా సగటు భారతీయునికి తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనంకలిగిన వ్యవస్థగా ఉండేది.కానీ ఇటీవల జరుగుతున్న తరచూ ప్రమాదాలవల్ల అమలు చేస్తున్న అసాధారణ నిర్ణయాలవలన రైల్వేల పట్ల నిర్లిప్తత వ్యక్తం అవుతున్నది. గతంలో జరిగిన 200 రైల్వే ప్రమాదాల్లో దాదాపు 350 మంది మరణించినట్లు, 970 మంది ప్రమాదాల బారిన పడినట్లు తెలుస్తున్నది. 2020 సంవత్సరంలో కవాచ్ ప్రవేశపెట్టిన తర్వాతకూడా దాదాపు 200 ప్రమాదాలు జరిగాయి. రక్షణ భద్రత బదులుగా ఆధునికమైన నవీకరణఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రధానమంత్రి కలల స్వప్నమైన బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం లక్షల కోట్లు వెచ్చిస్తున్నారు. సాధారణ ప్యాసింజర్ రైళ్ల జనరల్ బోగీలను పెంచడంపెంచిన ఛార్జీలను తగ్గించడం ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపులను ఏర్పాటు చేయాలి.

- దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## పెరుగుతున్న అంతర్జాల వినియోగం

**ఇటీవల** కాలంలో అంతర్జాల వాడకం విపరీతంగా పెరిగిపోయింది. రీల్స్ పేరిట వెర్రిచేష్టలు, ఆన్‌లైన్ గేమ్స్ మోసాలు, ఆన్‌లైన్‌లోనే వేధింపులు ఇంకా అనేక రకాల సైబర్ మోసాలను తరచూ మనం చూస్తూనే ఉన్నాం. వీటిబారిన పడకూడదంటే పాఠశాల, కళాశాలస్థాయి నుండి అంతర్జాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పౌర సమాజం బాధ్యతగా వ్యవహరించాలి.

-ఎం. ముత్యంరెడ్డి, సిద్ధిపేటజిల్లా

## పేదల ఆకలి పట్టని రేషన్ డిపోలు

**ఆంధ్రప్రదేశ్** ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా అర్హులైన పేదలకు ఉచిత బియ్యంతోపాటు రాయితీపై కందిపప్పు, పంచదారను కూడా సరఫరా చేయాల్సి ఉండగా గత నాలుగైదు నెలలుగా కార్డుదారులకు కేవలం ఒక్క బియ్యం మాత్రమే సరఫరా చేస్తూ కొన్ని ప్రాంతాల్లో అరకొరగా పంచదార ఇస్తున్నారు. అంగన్‌వాడీలకు జ్యుడీషియల్ ప్రివ్యూ నుంచి అనుమతులు లభించిన తర్వాత కూడా కందిపప్పు టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లకుండా పౌర సరఫరాల శాఖ నిలిపివేసింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## యువతలో మానసిక సమస్యలు

**నేటి** ఉరుకులపరుగుల జీవితం, ఆధునిక జీవనశైలి, యువత జీవితాల్లో మానసిక ఒత్తిడిని వేగంగా పెంచుతోంది. టీనేజర్లు, యువకులు ఒత్తిడిని ఎక్కువగా అనుభవిస్తున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో మానసిక ఒత్తిడి కనిపించడం ఆందోళనకరంగా మారింది. దీనికి ప్రధాన కారణం పాఠశాల, కళాశాలల ఒత్తిడి, సోషల్ మీడియా డిమాండ్, సమాజంలో తమ సొంతగుర్తింపును సృష్టించడానికి మానసికంగా సంఘర్షణకు గురవుతూ, పోరాడుతున్నారని వైద్యనిపుణులు చెబుతున్నారు. వీడియో గేమ్‌లు, షేర్‌చాట్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటివాటితో గడుపుతున్న టీనేజర్లు ఎక్కువగా హిక్కోమోరి సిండ్రోమ్ బారినపడుతున్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఫలితంగా యుక్త వయస్సు నుండే యువత పలు మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రోడ్లను బాగు చేయాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. సంక్షేమ కార్యక్రమాల పేరుతో అప్పులు చేసి తెచ్చిన పప్పు కూడుగా డబ్బులు నేరుగా ప్రజల అకౌంట్లోకి వెళ్లిపోవడం వల్ల కెసిఆర్ స్వార్థం కారణంగా కాంగ్రెస్ వారి తెలివి తక్కువఆలోచన కారణంగా విభజించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిన్న రాష్ట్రంగా మారింది. 13 జిల్లాలు 26 జిల్లాలుగా మారి ఉద్యోగుల సంఖ్యను పెంచేసింది. రాజకీయ నాయకుల సంఖ్యను కూడా పెంచేసింది. వారి పోషణ ప్రజలకు చాలా కష్టంగా మారింది. రోడ్లు అధ్వాన్నంగా ఉండడం వల్ల యాక్సిడెంట్లు విపరీతంగా జరుగుతున్నాయి. కేంద్రప్రభుత్వం ప్రజల రక్షణ కోసం ఎగుమతులు, దిగుమతులు సక్రమంగా జరగడం కోసం రోడ్ల మీద దృష్టిపెట్టాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## రెచ్చిపోతున్న సైబర్ కేటుగాళ్లు

**ప్రజల** కష్టార్జితాన్ని సులువుగా నిమిషాలలో దోచేస్తున్నారు నేడు సైబర్ నేరగాళ్లు. వీరి బారినపడి నిత్యం ఎందరో అమాయకులు మోసపోతున్నారు. రోజుకో తీరున, రోజుకో పేరున కొత్త రకాల మోసాలతో జనాలని దోచుకుంటున్నారు. ఇంట్లో డబ్బుకు దొంగల భయం, బ్యాంకులో సైబర్ నేరగాళ్ల భయం అనే విధంగా నేడు ధనం భద్రంగా దాచుకునే అవకాశం లేకుండాపోయింది. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు గట్టిచర్యలు తీసుకోవాలి.

-కె. శేషగిరి, సికింద్రాబాద్

# వ్యూహాత్మక సంకల్ప వేదిక మహానాడు

సిద్ధార్థ రాయ్


దేశ రాజకీయ చిత్రపటంలో కొత్త అధ్యాయానికి తెర లేపిన తెలుగుదేశం పార్టీ ఈసారి మహానాడుతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపబోతున్న సంకేతాలు అందుతున్నాయి. ఎన్నోఆశలు, ఆకాంక్షలతో లక్షలాది మంది తెలుగుదేశం తమ్ముళ్లు ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. అదే మహానాడు విశాల వేదిక. ఈసారి టీడీపీ మహా నాడు మాత్రం సాదాసీదా సభగా భావించలేము. ప్రత్యే కించి నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగే ఈ మహానాడు, గతంలో అన్నింటకన్నా విభిన్నంగా, విస్తృతంగా, విశిష్టంగా మారుతోంది.

## ప్రత్యర్థులకు స్పష్టమైన సంకేతం

ఈ సమావేశానికి కడప వేదిక కావడం రాజకీయంగా ప్రతీకాత్మకంగా మారింది. ఇది వైఎస్సార్ కాంగ్రెస్ కోటగా ఉన్న కడప జిల్లాలో నిర్వహించడమే. కడప అంటేనే వైఎస్ కుటుంబానికి అఖండ వేదికగా భావించిన స్థలం. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా వైఎస్ రాజ్యమేలిన ఈ భూభాగంలో టిడిపి మహానాడు నిర్వహించడం వాస్తవానికి రాజకీయ ధైర్య సాహసానికి నిదర్శనం. ఈ నిర్ణయం ద్వారా చంద్రబాబు కొన్ని స్పష్టమైన సంకేతాలు పంపిస్తున్నారు. ఒక్క కడపనే కాదు, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ తిరిగి పునరుత్తేజానికి సంకేతం. ఎవరూ ఊహించని స్థలంలో మహానాడు నిర్వ హించడం, ప్రత్యర్థుల గూఢార్థాలను కట్ చేస్తూ, పార్టీ సామర్థ్యాన్ని రుజువు చేయడం అనే వ్యూహాత్మక సంకల్పమే దీని వెనుక ఉంది.

## పునరుత్తేజ స్ఫూర్తి

టిడిపి మహానాడు అంటే కేవలం ఒక వార్షిక సమావేశం మాత్రమే కాదు. ఇది పార్టీలో సామూహిక ఆత్మపరిశీలనకు, బహిరంగ చర్చలకు వేదిక. ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన అనంతరం జరిగే మహానాడు కావడంతో, నూతన పాలనకు రూపురేఖా విలాసాలను నిర్దేశించే సభ. అందుకే ఇది కీలకం. ఎన్నికల హామీలు, పాలన తీరుపై స్పష్టత, బృహత్తర అభి



వృద్ధి యాజమాన్యం గురించి పార్టీ శ్రేణులకు సమాచారం అందించేందుకు, అధికారంలో ఉన్న నేతలు తమ లక్ష్యాలు షేర్ చేసుకునేందుకు ఇది అత్యుత్తమ అవకాశం. ఈ మహానాడు సందర్భంగా పార్టీలో పునరోత్సాహం కలిగించే ముఖ్య నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వివిధ కమిటీల ఏర్పాటు, యువ నాయకత్వానికి అవకాశం కల్పించే మార్గదర్శక చర్యలు, పార్టీ శ్రేణుల బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికలు చర్చకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

## వ్యూహాత్మక మార్గదర్శకత్వం

ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిడిపికి దక్కిన సీట్లు ఘన విజయానికి నాయకత్వ పటిమకు స్పష్టమైన కారణంగా నిలిచింది. చంద్రబాబునాయుడు అనుభవం, రాజకీయ వ్యూహాశాస్త్రం, ప్రజల్లోకి తీసుకెళ్లిన అభివృద్ధి దృక్కోణం, ఈ విజయాన్ని పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా ప్రదర్శిస్తూ, అదే దృఢసంకల్పంతో ముందుకు సాగేందుకు చంద్రబాబు ఈ మహానాడును వేదికగా మార్చనున్నారు. ఈసారి మహానాడులో చంద్రబాబు మార్గదర్శకత్వం అత్యంత ప్రాధాన్యత కలిగింది. గత ప్రభుత్వ తీరును ఎండగట్టడమే కాకుండా, కొత్త ప్రభుత్వ ప్రాధాన్యాలు, అనుసరించబోయే విధానాలపై స్పష్టత ఇవ్వనున్నారు. పార్టీ శ్రేణులను ప్రజా సేవకు పునరంకిత దిశగా సమాయత్తం కాగల వేదిక. ఇది కేవలం పార్టీ కార్యకర్తలకే కాదు, ప్రజలకూ సందేశం. వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసిపి భవిష్యత్తు చర్చల్లోనే లేకుండా పోయింది. ప్రజా వ్యతిరేకపాలన, అప్పుల వృద్ధి, నెరవేర్చని హామీలు, దుర్వినియోగ దుష్పరిపాలన వల్ల ప్రజలు వైసిపికి తలుపు మూసేసిన తరుణంలో కార్యకర్తలకు హితోపదేశం ఎంతో అవసరం. ఇప్పుడు చంద్రబాబు అదే ప్రజల మద్దతుతో తిరిగి అధికారంలోకి వచ్చారు. ఈ తరుణంలో మహానాడు ఒక ప్రతిఘటన వేదికగా మారనుంది. గత పాలనపై విమర్శల ద్వారా ప్రజల్లోకి సంకేతాలు పంపించడమే కాకుండా, భవిష్యత్తు పాలనలో ప్రాధాన్యతలు ఏమిటో స్పష్టత ఇవ్వనుంది.

## రాజకీయ దిక్సూచి!

ఈ మహానాడు టిడిపి భవిష్యత్ పయనానికి దిక్సూచి వంటిది. రాజకీయంగా, సంస్థాపితంగా పార్టీ ఎలాంటి మార్పులు చేపట్టనుంది? యువతను ఆకర్షించే చేరే దిశగా ఎలాంటి వ్యూహాలు రూపొందించనుంది? అనేవి ఈ మహానాడులో నిర్ణయిస్తారు. 2029 లక్ష్యంగా తీసుకుంటూ పార్టీ వ్యూహాలు రూపొందించబోతున్నారు. కడపలో జరుగుతున్న మహా నాడు, తెలంగాణాలో పార్టీ పరిస్థితి, పొత్తుల వైఖరిపై చర్చలకు తలుపులు తెరుస్తుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలన్న సంకల్పంతో చంద్రబాబు తిరిగి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు పార్టీ శ్రేణులకు ఆత్మవిశ్వాసం నింపే, వ్యూహాత్మక పునర్నిర్మాణానికి బీజం వేయనున్న మహానాడు.. నిజమైన కార్యకర్తల ప్రతిష్ఠాత్మక వేదికగా పునరాగమన పథానికే వేదికగా నిలుస్తోంది. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# యూనస్‌ను దించేందుకు ఆర్మీచీఫ్ కసరత్తు

## మరింత సంక్షోభంలోకి బంగ్లాదేశ్



**ఢాకా, మే 26:** బంగ్లాదేశ్ రాజకీయ వాతావరణం మళ్లీ ఉద్రిక్తంగా మారేలా సంకేతాలు కనిపిస్తున్నాయి. సైనిక చీఫ్ వాకర్ ఉజ్ జమాన్, తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్‌ను అధికారంలో నుంచి తొలగించేందుకు ప్లాన్స్ చేస్తున్నారని ప్రముఖ నిఘా వర్గాలు వెల్లడించాయి. జమాన్ ఈ ప్రయత్నాన్ని సైనిక స్థాయిలోనే కాదు, రాజకీయంగానూ శ్రమిస్తున్నట్టు సమాచారం. ఇటీవల ప్రభుత్వ ఉన్నతాధికారుల సమావేశాల్లో, పాల్గొంటూ సైన్యం తమ ఉనికిని, ఉద్దేశాన్ని ప్రజలకు తెలిపిందని నిఘాలు అంచనా వేస్తున్నారు. జమాన్ ఎన్నికలు జూన్‌లో నిర్వహించాలన్న యూనస్ ఆలోచనకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన, బంగ్లాదేశ్ రాజ్యాంగంలో ఉన్న అస్పష్టతలను వాడుకుని యూనస్ అధికారాన్ని సవాలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాజ్యాంగం ప్రకారం, ప్రభుత్వం రద్దైన 90 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాలి. కానీ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వానికి చట్టపరంగా సరైన ఆధారంలేదని నిఘా వర్గాలు స్పష్టంగా చెబుతున్నాయి. దేశ రాజకీయాలను పునర్వ్యవస్థీకరించేందుకు జమాన్ కీలక ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. ప్రత్యేకంగా, షేక్ హసీనా, ఖలీదా జియా నేతృత్వంలోని ప్రధాన రాజకీయపార్టీలను కలిపి ఎన్నికల్లో పోటీ చేయించేదిశగా ఆయన ఆలోచన చేస్తున్నారని వర్గాలు చెబుతున్నాయి. అయితే, యూనస్‌ను అధికారంలో నుంచి తప్పించడంలో జమాన్ విఫలమైతే, పరిస్థితిని తాత్కాలికంగా తన ఆధీనంలోకి తీసుకుని దేశ రాజకీయంగా స్థిరంగా ఉండేలా మార్చాలని సమాచారం.

**అత్యవసర పరిస్థితి దిశగా సైన్యం పావులు కదుపుతోందా?:** ఎన్నికల ప్రక్రియలో జాప్యం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమవుతుందని భావిస్తున్న సైన్యం, అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్‌ను అత్యవసర పరిస్థితిని ప్రకటించమని ఒత్తిడి చేస్తున్నట్టు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అలాంటి సందర్భంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని రద్దు చేసి, ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయమని కోరే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 58 ప్రకారం, అవసరమైతే అధ్యక్షుడు తక్షణ అధికారాలు చేపట్టే అధికారం పొందుతారు. ఇదే అధికారం ద్వారా యూనస్‌ను అధికారానికి దూరం చేయాలని సైన్యం భావిస్తున్నట్టు సమాచారం. 2007 తరహాలో మళ్లీ రాజ్యాంగ అస్పష్టత వస్తోందని ఇది కొత్త పరిణామం కాదని నిఘా వర్గాలు గుర్తు చేస్తున్నాయి. 2007లో కూడా బంగ్లాదేశ్‌లో సైనిక మద్దతుతో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అప్పటిలాగే ఇప్పుడు కూడా అదే స్ట్రాటజీ తిరిగి నడుస్తున్నట్లు తెలుస్తోంది. జమాన్ - యూనస్ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు, విదేశీ జోక్యం, రఖైన్ కారిడార్ ప్రతిపాదనలు, దేశ భద్రతకు ముప్పుగా మారతాయన్న ఉద్దేశంతో తాము జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్టు సమాచారం. జమాన్ ఇప్పటికే నావికాదళం, వైమానిక దళాల అధిపతుల మద్దతు పొందారు. ఇప్పుడు ప్రజల మద్దతు కూడా తనవైపుగా తిప్పేందుకు యత్నిస్తున్నారు.



# యుద్ధోన్మాదంతో పుతిన్

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ఆగ్రహం

**వాషింగ్టన్, మే 26:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణకు సంబంధించి ఒకవైపు చర్చలు జరుగుతున్న వేళ పుతిన్ సైన్యం అతిపెద్ద వైమానిక దాడులు చేయడంపై మండిపడ్డారు. పుతిన్ పూర్తిగా పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారని తన ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ నాకు చాలా కాలంగా తెలుసు. ఆయనతో ఎప్పుడూ నాకు మంచి సంబంధాలే ఉన్నాయి. కానీ ఆయనకు ఏదో జరిగింది. పూర్తిగా పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఎటువంటి కారణం లేకుండానే ఉక్రెయిన్ నగరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్నారు. అనవసరంగా చాలా మందిని చంపేస్తున్నారు. పుతిన్ ఉక్రెయిన్‌లో కొంత భూభాగాన్ని కాదు, ఆసాంతం మొత్తాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుకుంటున్నారు. ఆయన దృష్టిలో అది సరైనదే కావచ్చు. కానీ, ఇది రష్యా పతనానికి దారితీస్తుందని పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీరును కూడా ట్రంప్ విమర్శించారు. జెలెన్‌స్కీ మాట్లాడే విధానం కూడా ఆ దేశానికి ఏమాత్రం మేలు చేయడం లేదన్నారు. ఆయన నోటి నుంచి వచ్చే ప్రతి మాటా సమస్యలు సృష్టిస్తోందని చెప్పారు. ఇది మంచి పద్ధతి కాదని, ఇకనైనా ఆపాలని పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం తాను అమెరికా అధ్యక్షుడిగా ఉండి ఉంటే, ఈ యుద్ధం మొదలయ్యేదే కాదని పునరుద్ఘాటించారు. అనువర్తన, దేశంతో మొదలైన ఈ ఉద్రిక్తతలను ఆపేందుకు ప్రయత్నిస్తున్నామని డొనాల్డ్ ట్రంప్ రాసుకొచ్చారు. ఉక్రెయిన్‌పై రష్యా ఆదివారం భీకర దాడులు చేసింది. రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా రష్యా సైన్యం 367డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది. మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో ఇదే అతిపెద్ద వైమానిక దాడి అని ఉక్రెయిన్ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో 12 మంది మృతి చెందగా, చాలా మంది గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందిస్తూ, అమెరికా మౌనంగా ఉంటే అది పుతిన్‌ను మరింత ప్రోత్సహించినట్లు అవుతుందని విమర్శించారు.

# సిందూర్ దాడుల తర్వాతనే పాక్‌కు సమాచారం ఇచ్చాం

## కాంగ్రెస్ ఆరోపణలు తప్పుపట్టిన విదేశాంగమంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ,మే 26:** ఆపరేషన్ సిందూర్ దాడులు గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను కేంద్రప్రభుత్వం ఖండించింది. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడింది. ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు సమాచారం అందించామని తెలిపింది. ఈ మేరకు విదేశాంగశాఖకు చెందిన కాన్సులేటీవ్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ సమావేశం సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టతనిచ్చారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు చెందిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)కు సమాచారం అందించాం. ఎంపీల బృందాలు ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో పర్యటిస్తున్నాయి. అందుకే దేశం మొత్తం ఒక్కతాటిపై నడవాలని జైశంకర్ అభ్యర్థించారు. ఆపరేషన్ సిందూర్ పాక్ దళాల విశ్వసనీయత, నైతికతను దెబ్బతీసిందని జైశంకర్ చెప్పారు. ఉగ్రవాదంపై భారత వైఖరిని మూడు దేశాల తప్ప మిగిలిన దేశాలు విమర్శించలేదని ఆయన



పేర్కొన్నారు. భారత్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసించాయని వెల్లడించారు. ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ కంటే ముందే పాక్ చెప్పినట్లు కాంగ్రెస్ ప్రచారం చేయడం వాస్తవాలను వక్రీకరించడమేనని ఆయన వ్యాఖ్యానించారు. అయితే పాకిస్థాన్ సమాచారం విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌కు ముందుగానే ఆపరేషన్ విషయం చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు కాన్సులేటీవ్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ సమావేశంలో జైశంకర్ స్పందించినట్లు ఉన్నారు. దాడుల తర్వాతే డిజిఎంఓ స్థాయిలో పాక్ సంప్రదింపులు జరిపిందని జైశంకర్ చెప్పారు.

# 8 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు

**న్యూఢిల్లీ,మే 26:** రాజ్యసభలోని ఎనిమిది స్థానాలకుగాను ఎన్నికల సంఘం ద్వైవార్షిక ఎన్నికలు నిర్వహించనున్నది. తమిళనాడు, అస్సాం రాష్ట్రాల్లో ఉన్న ఎనిమిది స్థానాలకు జూన్ 19న ఎన్నికలు నిర్వహించి అదేరోజు ఫలితాలుకూడా ప్రకటిస్తుంది. రాష్ట్రాల శాసనసభ, మండళనుంచి రాజ్యసభకు ప్రాతినిద్యం వహిస్తున్న ఈ సభ్యుల కాలపరిమితి జూన్, జులైల్లోనే ముగుస్తోంది. అందువల్లనే ఈ రెండురాష్ట్రాల్లో రిటైర్ అవుతున్నవారిస్థానంలో మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తోంది. అస్సాంలో రెండు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. మిషన్ రంజన్‌దాస్, బీరేంద్ర ప్రసాద్ బైష్యలు రిటైర్ అవుతున్నారు. జూన్14వ తేదీ వారు రిటైర్ అవుతున్నారు. ఇక తమిళనాడులో అయితే ఆరుగురు రాజ్యసభ సభ్యులు రిటైర్ అవుతున్నారు. వచ్చేనెల 24వ తేదీవరకూ వారికి పదవీకాలం ఉంటుంది. వారఅన్బుమణిరామ్‌దాస్, ఎం షన్ముగం, ఎన్ చంద్రశేగరన్, ఎం మహ్మద్ అబ్దుల్లా, పి విల్సన్, వైకోలు ఉన్నారు. వచ్చేనెల 2వ తేదీ నోటిఫికేషన్ జారీ అవుతుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ జూన్‌తొమ్మిదిగా నిర్ణయించారు. జూన్



పదవ తేదీ పరిశీలన జరుగుతుంది. ఉపసంహరణకు జూన్12వ తేదీగా నిర్ణయించారు. కమిషన్ ఈ ఎన్నికల్లో వయెలెట్ రంగు స్కెచ్‌పెన్నులను మాత్రమే వినియోగిస్తోంది. బ్యాలట్‌పత్రాలపై మార్కింగ్‌నకు ఈ రంగు పెన్నులు మాత్రమే వినియోగించేందుకు అనుమతించింది. ఎన్నిక సజావుగా సాగేందుకు పరిశీలకులను నియమిస్తున్నామని, అదనంగా కొవిడ్19 మార్గదర్శకాలు కూడా పాటించాలని ఆదేశించింది. పోలింగ్‌ముగిసిన వెంటనే లెక్కింపును ప్రారంభిస్తారు. జూన్ 23నాటికల్లా మొత్తం ఎన్నికల ప్రనరకియ ముగుస్తుందని ఇసి తెలిపింది. అలాగే ఇదే జూన్ 19వ తేదీ ఎన్నికల సంఘం ఐదు శాసనసభ స్థానాలకు ఉప ఎన్నికలు కూడా నిర్వహిస్తోంది.

# పాకిస్థాన్‌లో జ్యోతికి వివిపి భద్రత

## ఎకె47తో ఆరుగురు సెక్యూరిటీ

**న్యూఢిల్లీ, మే 26:** దేశ రహస్యాలను పవిత్ర యాత్రాస్థలాల వివరాలను శతృదేశానికి చేరవేసిందన్న అభియోగాలపై ఎన్ఐఎ అరెస్టుచేసిన హర్యానా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్ పర్యటనలో ఆమెకు అడుగడుగునా ఎకె47తో కూడిన భద్రతను కల్పించారు. కనీసం ఆరుగురు సాయుధ సిబ్బంది ఆమెకు భద్రతగా వెళ్లారు. లాహోర్‌లోని అనార్కలి బజార్‌లో ఆమె పర్యటించిన దృశ్యాలు ఆమె ఫోన్‌లనుంచే వైరల్ అయ్యాయి. అదే సమయంలో ఒక స్కాటిష్ యూట్యూబర్‌కూడా పాక్‌లో పర్యటిస్తు ఆమెకు ఎందుకంత సెక్యూరిటీ ఇచ్చారని ఆశ్చర్యపోయినట్లు తేలింది. కాల్లమ్ అబ్రాడ్ పేరిట నిర్వహిస్తున్న యూట్యూబ్ నిర్వాహకుడు కాల్లమ్ మిల్ గత మార్చిలో పాకిస్తాన్‌లోపర్యటించాడు. లాహోర్‌లోని అనార్కలి బజార్‌పర్యటనలో అనేకమంది సాయుధ సిబ్బంది జాకెట్లు ధరించి మరీ అక్కడ తిరుగుతుండటం చూసాడు. వారిమధ్యనుంచే జ్యోతి మల్హోత్రా విడియో షూట్‌చేయడం కూడా చూసాడు. తనను తాను జ్యోతితో పరిచయం చేసుకున్న కాల్లమ్‌ను ఎన్నిసార్లు వచ్చారని అడిగితే ఐదుసార్లు వచ్చానని చెప్పాడు. మీరు ఇండియాకు వచ్చినపుడు నేను కూడా పరిచయం చేస్తానని, పాకిస్తాన్ ఆతిథ్యం ఎలా ఉందని కాల్లమ్‌ప్రశ్నిస్తే జ్యోతి చాలా గొప్పగా ఉందని బదులిచ్చిందని చెప్పాడు. ఆమెకోసమే ఈ సెక్యూరిటీ ఉందని అప్పుడు



కాల్లం గుర్తించాడు. ఆమెచుట్టూ ఆరుగురు ఎకె47 తుపాకులతో ఉన్నారన్నారు. మరికొందరు పర్యాటకులుగా ఉన్నారని వారుకూడా జ్యోతి మల్హోత్రతో ఉన్నారన్నారు. అయితే సాయుధులు యూనిఫామ్‌లో లేరని సాదా దుస్తుల్లోనే కనిపించినట్లుస్కాటిష్ యూట్యూబర్ తెలిపాడు. ఆమెకు ఎందుకంత బందోబస్తు ఇచ్చారు. ఇంటెలిజెన్స్‌లోని అత్యున్నతస్థాయి అధికారులతోకూడా ఆమెకు పరిచయాలున్నాయని స్కాటిష్ యూట్యూబర్ తన విడియోలో తెలిపాడు. అంతేకాకుండా భారత్‌కు వచ్చినతర్వాత జ్యోతిని అరెస్టుచేసిన ఎన్ఐఎ, పోలీసులు దర్యాప్తులో తేలింది. జ్యోతివద్దనుంచి మొత్తం ఆమె వినియోగించే ఎలక్ట్రానిక్ పరికరాలన్నింటినీ స్వాధీనంచేసుకున్నట్లు తేలింది. పాకిస్తాన్‌లో మాత్రం జ్యోటికి వివిపి ట్రీట్‌మెంట్ లభించిందని స్కాటిష్ యూట్యూబర్ విడియోద్వారా తేలింది.




# పాకిస్థాన్‌కు రహస్యాలు లీక్ చేస్తున్న సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్!

**న్యూఢిల్లీ, మే 26:** సిఆర్‌పిఎఫ్‌కు చెందిన సిబ్బంది ఒకరు పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో మమేకం అయి భారత్ కీలక సమాచారాలు, రహస్యాలను చేరవేస్తున్నట్లు రూఢికావడంతో ఎన్ఐఎ అరెస్టు చేసింది. మోతిరామ్ జాట్ అనే ఈవ్యక్తి సిఆర్‌పిఎఫ్‌లో పనిచేస్తున్నాడు. రహస్యసమాచారాన్ని, జాతీయభద్రతకు సంబంధించిన కీలక డేటాను పాకిస్తానీ ఇంటెలిజెన్స్ అధికారులకు చేరవేస్తున్నట్లు తేలింది. 2023నుంచి మోతిరామ్ ఈ విద్రోహ చర్యలకు పాల్పడుతున్నట్లు ఎన్ఐఎ గుర్తించింది. అంతేకాకుండా వివిధ ఛానెల్లనుంచి పిఐఒలు మోతిరామ్‌కు సొమ్ములు కూడా పంపిస్తున్నట్లు ఎన్ఐఎ ఆరాతీసింది. ఢిల్లీలో అరెస్టుచేసిన మోతీరామ్‌ను ప్రస్తుతం ఇంటరాగేషన్ చేస్తున్నారు. వచ్చే జూన్ ఆరవ తేదీవరకూ ఆయన ఎన్ఐఎ కస్టడీలో ఉండాలని స్పెషల్‌కోర్టు ఆదేశించింది. సిఆర్‌పిఎఫ్ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనచేస్తూ మోతీరామ్‌ను సర్వీసునుంచి డిస్మిస్‌చేస్తున్నట్లు ప్రకటించింది. జాట్ సోషల్‌మీడియా కార్యకలాపాలపై నిఘా వేసిన ఎన్ఐఎ ఇతర కేంద్రేజెన్సీల సాయంతో పక్కాగా సమాచారం రాబట్టింది. తదుపరి విచారణకు మోతీరామ్‌ను ఎన్ఐఎకు అప్పగించినట్లు తెలిపింది. దీనితోపాటుగానే ఈనెల 21వ తేదీనుంచే అమలుకు వచ్చేటట్లు ఆతడిని సిఆర్‌పిఎఫ్ సర్వీసులనుంచి డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించారు.

# యశ్వంత్‌వర్మ కేసు వివరాలు ఆర్టీఐ కింద ఇవ్వలేం..!

## అర్జీదారుకు సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, మే 26:** యశ్వంత్‌వర్మ ఇంటి ఆవరణలో నోట్లకట్టల వివాదంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాలు, అంతర్గత విచారణ నివేదికలు, చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా ప్రధాని నరేంద్రమోడీకి రాసిన లేఖలు వంటివాటిని బహిర్గతం చేయాలంటూ సమాచారహక్కు చట్టం కింద దాఖలయిన పిటిషన్‌ను సుప్రీం తిరస్కరించింది. అంతేకాకుండా రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధానిమోడీలకు ఇచ్చిన సమాచారం వారి స్పందనను కూడా తెలియజేయాలని అన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ఈ విచారణ మొత్తం గోప్యంగానే ఉంటుందని, ఆర్‌టిఐ దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటరీ ప్రతిష్టను ఉల్లంఘించినట్లవుతుందని అందుకే ఆర్టీఐకింద ఇవ్వడం సాధ్యం కాదని తెలియజేసారు. అంతకుముందు మాజీ సిజై ఖన్నా



రాష్ట్రపతి, ప్రధానమంత్రులకు తన సిఫారసులను రాసారు. అలాగే త్రిసభ్య కమిటీ ఇచ్చిన నివేదికను కూడా తన లేఖకు జత చేసారు. అలాగే జస్టిస్ వర్మనుంచి వచ్చిన స్పందనను కూడా ఆయన జోడించారు. ఇపుడు కార్యనిర్వాహక వ్యవస్థ, పార్లమెంటు పరిధిలోనే యశ్వంత్‌వర్మపై చర్యల అంశం ఉంటుందని అన్నారు. జడ్జి రాజీనామా చేయాలని చేసిన సూచనలు కూడా అమలుకు రానందున ఆయన్ను పదవీచ్యుతి చేయాల్సిందేనని సంజీవ్‌ఖన్నా సూచించారు. ముగ్గురు సభ్యుల కమిటీ ఇచ్చిననివేదికలో యశ్వంత్ వర్మకు వ్యతిరేకంగా అనేక సిఫారసులున్నాయని అందువల్ల రాజీనామాచేయడమే మంచిదనికఊడా సూచించారు.

మొత్తం 50 మందినుంచి వాంగ్మూలాలను సేకరించారు. ఢిల్లీపోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా, ఢిల్లీ ఫైర్‌సర్వీస్ చీఫ్ వంటి ఉన్నతాధికారులనుంచి కూడా నివేదికలు కోరింది. జస్టిస్‌వర్మ అధికారిక నివాసం ల్యూటెన్ ప్రాంతంలో గత మార్చి 14వ తేదీ రాత్రి 11.35 గంటలకు జరిగిన ప్రమాదం అదుపుచేసేందుకు వెళితే అక్కడ నోట్లకట్టలు ఉన్నాయని అన్నారు. మార్చి24వ తేదీ సర్వోన్నత న్యాయస్థానం కొల్లిజియం జస్టిస్ వర్మను తన మాతృ సంస్థ అలహాబాద్ హైకోర్టుకు పంపించింది. అదేనెల 28వ తేదీ సుప్రీంకోర్టు జస్టిస్ వర్మకు ఎలాంటి కేసులు బాధ్యతలు అప్పగించవద్దని అలహాబాద్ హైకోర్టుకు సూచించింది.



# గంగూలీ సోదరుడి కుటుంబానికి తృటిలో తప్పిన ప్రాణాపాయం

**పూరి(ఒడిశా)మే 26:** క్రికెటర్ సౌరవ్ గంగూలీ ఫ్యామిలీకి తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఒడిశాలో ఆదివారం సౌరవ్ గంగూలీ సోదరుడు స్నేహాశిష్ గంగూలీ మరియు అతని భార్య అర్పితకు సముద్రంలో ప్రమాదం సంభవించింది. వారు ప్రయాణిస్తున్న స్పీడ్ బోట్ మునిగిపోవడంతో తృటిలో తప్పించుకున్నారు. పూరీలో సెలవులను ఎంజాయ్ చేస్తున్న గంగూలీ దంపతులు బీచ్‌లో వాటర్ స్పోర్ట్స్ ఆస్వాదిస్తున్నప్పుడు ఈ సంఘటన జరిగింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. లైఫ్‌గార్డ్‌లు పర్యాటకులను రక్షించడానికి ప్రయత్నిస్తుండగా సముద్ర జలాల్లో స్పీడ్ బోట్ తలక్రిందులయింది. అధికారులు వారిని రక్షించడానికి రబ్బరు ఫ్లోట్‌లను ఉపయోగించారు. పడవలో ప్రయాణికుల సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల పడవ తేలికగా ఉండటం వల్ల అది బోల్తా పడిందని అర్పితా గంగూలీ ఆరోపించారు. సముద్రం ఇప్పటికే చాలా అల్లకల్లోలంగా ఉంది. పడవలో 10 మంది సామర్థ్యం ఉంది. కానీ వారు ముగ్గురు నుండి నలుగురు వ్యక్తులను మాత్రమే ఎక్కించుకున్నారు. ఆ రోజు సముద్రంలోకి వెళ్ళిన చివరి పడవ ఇదే. సముద్రంలోకి వెళ్ళడంపై మేము ఆందోళన వ్యక్తం చేసాము, కానీ ఆపరేటర్లు అంతా బాగానే ఉందని మాకు చెప్పారని శ్రీమతి గంగూలీ అన్నారు. సముద్రంలోకి వెళ్ళిన వెంటనే, ఒక పెద్ద అల పడవను ఢీకొట్టిందని ఆమె చెప్పారు. లైఫ్‌గార్డ్‌లు రాకపోతే మేము బతికేవాళ్ళం కాదన్నారు. పడవలో ఎక్కువ మంది ఉంటే, బహుశా అది తిరగబడి ఉండేది కాదని ఆమె అన్నారు. పడవలను నడిపే ఆపరేటర్ల నైపుణ్యంపై మరింత పరిశీలన చేయాలని గంగూలీ పిలుపునిచ్చారు. అధికారులు ఇక్కడ ఈ క్రీడలను నిషేధించాలి. పూరి బీచ్‌లో సముద్రం చాలా అల్లకల్లోలంగా ఉంటుంది. నేను కోల్‌కతాకు తిరిగి వెళ్లిన తర్వాత, ఇక్కడ జల క్రీడలను నిలిపివేయమని కోరుతూ పోలీసు సూపరింటెండెంట్ మరియు ముఖ్యమంత్రికి లేఖ రాస్తాను అని ఆమె చెప్పారు.



# రోడ్‌షోలో మోడీపై పూలు చల్లి స్వాగతం పలికిన సోఫియా ఖురేషి కుటుంబం!

**వదోదర, మే 26:** ఆపరేషన్ సింధూర్ తర్వాత తొలిసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో రెండురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వడోదరలో రోడ్‌షోతో పర్యటనను ప్రారంభించారు. త్రివర్ణపతాకాలతో ప్రధానికి వడోదర ప్రజలు ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ప్రధాని మోదీకి నారీశక్తి స్వాగతం పలికింది మోదీకి 30వేల మంది మహిళలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఆపరేషన్ సింధూర్‌తర్వాత తొలిపర్యటన గుజరాత్‌లోచేసిన మోడీకి స్వరాష్ట్రంలో అపూర్వ స్వాగతం లభించింది. ప్రత్యేకించి వేలాదిగా మహిళలు రోడ్లకిరువైపులా బారులు తీరి మోడీ కాన్వాయ్‌పై పూలు చల్లుతూ కనిపించారు. కాగా గుజరాత్‌లోని వడోదరలో ప్రధాని మోదీ పాల్గొన్న సింధూర్ సమ్మాన్‌యాత్రలో కల్నల్ సోఫియా ఖురేషీ కుటుంబం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సోఫియా ఖురేషీ వడోదర చెందినవారు. ఆమె కుటుంబీకులు అక్కడే స్థిరపడ్డారు. ప్రధాని మోదీ వడోదరలోనే రోడ్‌షో చేయడంతో, ఖురేషీ కుటుంబసభ్యులు రోడ్‌షోలో స్పెషల్‌గా కనిపించారు. మోదీపై కల్నల్‌సోఫియా ఖురేషీ కుటుంబ సభ్యులు పూలవర్షం కురిపించారు. ప్రధాని మోదీ వారికి అభివాదం చేశారు. కాగా పహల్గామ్ ఉగ్రదాడిని కల్నల్ సోఫియా ఖురేషీ కుటుంబీకులు ఖండించారు. మోదీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ తమకు చాలా గర్వంగా ఉందని సోఫియా సోదరి షాయనా చెప్పారు. భారత్‌వైపు ఎవరైనా చూడాలంటే ఇక భయపడతారని షాయనా చెప్పారు. మహిళల సింధూరం కోసం తన కూతురు యుద్ధం చేయడం తనకు గర్వంగా ఉందని సోఫియా తల్లి చెప్పారు.

# నరమాంస భక్షకుడికి జీవితఖైదు

**లక్నో, మే 26:** మనిషిని చంపి ఆ తలతో సూప్ చేసుకుని తాగే నరమాంశ భక్షకుడికి ఉత్తర్ ప్రదేశ్ లోని లక్నో కోర్టు జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పు వెల్లడించింది. ఇద్దరు వ్యక్తుల హత్యకేసులో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సీరియల్ కిల్లర్ రామ్ నిరంజన్ అలియాస్ రాజా కోలందర్, అతడి సహచరుడు బక్షిరాజ్‌కు లఖ్‌నవూ కోర్టు జీవితఖైదు విధించింది. కోలందర్ నరమాంస భక్షకుడని, మనిషితలతో చేసిన సూప్ తాగడానికి ఇష్టపడేవాడనే ఆరోపణలు ఉన్నాయి. జడ్జి శిక్ష విధించే సమయంలో కోలందర్ కోర్టు గదిలో నవ్వుతూ కనిపించాడు. అతడిలో ఎటువంటి పశ్చాత్తాపం, భయం కనిపించలేదు. ప్రయాగ్‌రాజ్‌కు చెందిన జర్నలిస్టు ధీరేంద్రసింగ్ హత్యకేసులో కోలందర్‌పై మొదటి ఎఫ్ఐఆర్ నమోదైంది. పోలీసులు ఈ కేసు దర్యాప్తు ప్రారంభించినప్పుడు అతడి బండారం బయటపడి, అనేక ఇతర నేరాలు వెలుగులోకి వచ్చాయి. ధీరేంద్రసింగ్ హత్యకేసు దర్యాప్తు కోసం పోలీసులు కోలందర్ ఫామ్‌హౌసుకు వెళ్లగా అక్కడ మనుషుల పుర్రెలు కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకుని కోలందర్‌ను ప్రశ్నించగా పాతికేళ్ల కిందట 2000 సంవత్సరంలో మనోజ్ అనే వ్యక్తిని, అతడి డ్రైవరు రవిని తానే హత్య చేసినట్లు అంగీకరించాడు. వారి మృతదేహాలను ముక్కలుగా నరికి పూడ్చిపెట్టినట్లు కోలందర్, బక్షిరాజ్ వెల్లడించారు. జర్నలిస్ట్ ధీరేంద్రను పిప్రీలోని తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి చంపినట్లు కోలందర్ తెలిపాడు.

# ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కమాండర్ మనీష్‌యాదవ్ హతం

**రాంచి, మే 26:** మావోయిస్టు కమాండర్‌గా పేర్కొంటున్న మనిష్‌యాదవ్ సోమవారం జార్ఖండ్‌లోని లతేహార్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయినట్లు పోలీసులు తెలిపారు. యాదవ్‌పై ఐదు లక్షల రివార్డుకూడా ఉంది. మరో వాంటెడ్ మావోయిస్టు కుందర్ ఖేర్వార్‌పైనా 10 లక్షల నగదు రివార్డు ఉంది. ఆతడిని ఎన్‌కౌంటర్‌ప్రాంతంనుంచే అరెస్టు చేసినట్లు తెలిపారు. కరంఖద్ ప్రాంతం, దౌనా ప్రనాంతాల్లోని అటవీప్రాంతాల్లో ఈ ఎదురుకాల్పులు జరిగినట్లు అధికారులు తెలిపారు. లతేహార్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో మావోయిస్టుల సంచారం ఉందన్న సమాచారంతో భారీ ఎత్తున గాలింపు చర్యలకు పాల్పడ్డారు. ఆదివారం రాత్రినుంచే మావోయిస్టులకు, భద్రతా బలగాలకు కాల్పులుప్రారంభం అయ్యాయి.

ఆ తర్వాత తనిఖీల్లో మనిష్ యాదవ్ మృతదేహం లభించిందని పాలము డిఐసి వైఎస్‌రమేష్ తెలిపారు. మనీష్‌యాదవ్ తన బృందంతో అడవుల్లో ఉన్నట్లు సమాచారం అందగానే పోలీస్ టీమ్ ఏర్పాటుచేసి ఆపరేషన్ ప్రారంభించామన్నారు. మావోయిస్టులను గుర్తించిన వెంటనే సెక్యూరిటీ సిబ్బందిపై కాల్పులు ప్రారంభించారని, ప్రతిగా జరిపిన కాల్పుల్లో మనీష్‌యాదవ్ స్పాట్‌లోనే చనిపోయినట్లు తెలిపారు. రెండు ఆటోమేటిక్ తుపాకులు, రోజువారి వినియోగించే సామగ్రి ఆప్రాంతంలో లభించాయన్నారు. బీహార్ కేంద్రంగా ఉన్న



మావోయిస్టు యూనిట్లు, బుద్ధపహాడ్ శిక్షణా కేంద్రం కూడా ఇకముగిసినట్లేనని డిఐజి చెప్పారు. గయ జిల్లాలోనిచక్రబంధ ప్రాంతానికి చెందిన యాదవ్ బీహార్‌లోని బుధపహాడ్‌ప్రాంతంలో టాప్ మావోయిస్టు కమాండర్‌గా కొనసాగుతున్నాడు. దశాబ్దకాలంగా పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నాడు. దళంలో ఒక సామాన్య కేడర్‌నుంచి కమాండర్‌స్థాయికి వచ్చాడు. ఇపుడు ఎన్‌కౌంటర్‌ఝరిగిన ప్రాంతంలోనే ఆతని బంధువులు ఉంటున్నారని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జార్ఖండ్ పోలీసులు రెండో మేజర్ సక్సెస్‌ను సాధించారు. జజెఎంపి కమాండర్ పప్పు లోహ్రా, సబ్‌జోనల్ కమాండర్ ప్రభాత్ గంఝులను కూడా ఎన్‌కౌంటర్‌లో హత్యచేసారు. లోహ్రా, గంజులపైనా వరుసగా పదిలక్షలు, ఐదు లక్షల రివార్డులున్నాయి.

## భారత్ 'బాయ్‌కాట్' వేళ..

# పాక్-తుర్కియే తొలి భేటీ

**అంకారా, మే 26:** ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు సాయం చేసిన తుర్కియేపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఆ దేశ ఉత్పత్తులను నిషేధించాలంటూ 'బాయ్‌కాట్ తుర్కియే' నినాదం మార్మోగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. ఇస్తాంబుల్‌లో ఆదివారం రాత్రి వీరి సమావేశం జరిగింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పాక్ ప్రధాని చేసిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. 'నా ప్రియమైన సోదరుడు ఎర్డోగాన్‌తో గౌరవప్రద భేటీ జరిగింది. భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో మాకు అండగా నిలిచినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించి ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలను సమీక్షించాం. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. పాక్-తుర్కియే స్నేహబంధం సుదీర్ఘకాలం కొనసాగాలి' అని



షెహబాజ్ షరీఫ్ పోస్టులో రాసుకొచ్చారు. అటు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ కూడా షెహబాజ్ వెంట వెళ్లారు. దీనిపై ఎర్డోగాన్ కూడా స్పందించారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహబంధం ఉందని అన్నారు. రాజకీయ, వాణిజ్య రంగాల్లో చారిత్రక బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత వీరిద్దరూ భేటీ అవడం ఇదే తొలిసారి. భారత్-తుర్కియే మధ్య విభేదాలు నెలకొన్న వేళ ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

27-5Pg6exHMNWJQE.qxd:27-5Pg6exHMNWJQE.qxd 1/1/02 7:13 AM Page 1



# ఖరీఫ్ పంటలకు సబ్సిడీతో విత్తనాలు అందించాలి

## కలెక్టరేట్, ఆర్డీఓ, మండల కేంద్రాల్లో కౌలు రైతుల ఆందోళన



కలెక్టరేట్‌లో వినతి పత్రం అందిస్తున్న కౌలు రైతుల సంఘం నాయకులు

**విజయవాడ,మూ26,ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ సీజన్ లో పండించే పంటలకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సూక్ష్మ పోషకాలు, పచ్చిరొట్ట విత్తనాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యల్లమందారావు, కౌలురైతుల సంఘం జిల్లా నాయకులు నిమ్మగడ్డ వాసు తదితరులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ మొదటి వారం నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికి ఇంతవరకు పంటల వారీగా ప్రణాళికలు, క్రెడిట్ ప్రణాళికలు, విత్తన ప్రణాళికలు ప్రకటించలేదని, సబ్సిడీ విత్తనాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఖరీఫ్ కు అవసరమైన పరపతి సౌకర్యం, విత్తనాలు, వ్యవసాయపరికరాలు అందించి రైతులకు అండగా నిలబడాలని కోరారు. నేడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని చేపట్టిన కార్యక్రమంలో భాగంగా యన్ టి ఆర్ జిల్లా, విజయవాడలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఆఫీసర్ లక్ష్మీ నరసింహా గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.జమలయ్య, యం.యలమందారావు, నిమ్మగడ్డ వాసు మాట్లాడుతూ జిల్లాలో 90 శాతం కౌలురైతులే వ్యవసాయం చేస్తున్నారని, వీరికి ఇంతవరకు కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయలేదని గ్రామసభలు నిర్వహించలేదని దీనివల్ల కౌలురైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. మార్కెట్ లో అన్ని రకాల పంటల విత్తనాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని,విత్తనాల ధరలు పెరగడంతో పాటు నాణ్యతలేని విత్తనాలను బయట మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారని, చదువు లేని రైతాంగ అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కల్తీ, నకిలీ విత్తనాలు రైతాంగానికి అంటగడుతున్నారన్నారు.

# గాలివానల వలన విద్యుత్తు సరఫరాకు ఇబ్బంది కలుగకూడదు

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్



**విజయవాడ , మే 26,ప్రభాతవార్తప్రతినిధి:** ముందస్తు రుతుపవనాల ప్రభావంతో ఏర్పడే గాలివానల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశించారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఏపీట్రాన్స్కో , డిస్కాములతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం వచ్చినా, తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని డిస్కాములకు ఆయన సూచించారు. దీనికోసం డిస్కంల దిలీదీలు రోజూ వారి పరిస్థితిని సమీక్షించాలని ఏఈ నుండి ఎస్ఈ ) వరకు ఫీల్డ్ స్థాయిలో సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉందని కె విజయానంద్ పేర్కొన్నారు. అన్ని డిస్కంలు 247 కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని తద్వారా ఎమర్జెన్సీ సమయంలో తక్షణ స్పందన, ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరుగుతాయని తెలిపారు. విద్యుత్ మరమ్మత్తు పనులు లేదా షట్డౌన్ల విషయంలో వినియోగదారులు మరియు ప్రజాప్రతినిధులకు ముందుగా మీడియా, మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇవ్వాలని ఆయన ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం గా వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరంతర విద్యుత్ సరఫరా, వేగవంతమైన స్పందన, పారదర్శక సమాచారం ఇచ్చే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. లైన్ మెయింటెనెన్స్ , చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్ వంటి పనులు నిర్వహిస్తున్నప్పుడు, విద్యుత్ అధికారులు ప్రత్యక్షంగా అక్కడే ఉండాలని, ఇది ప్రజల్లో నమ్మకాన్ని కలిగించడానికీ, సమర్ధవంతంగా పనులు చేపట్టడానికి తోడ్పడుతుందన్నారు . ప్రతి డిస్కమ్ డైరెక్టర్కు రెండు లేదా మూడు జిల్లాల బాధ్యతలు అప్పగించాలని ఆయన ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో, విద్యుత్ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరా పరిస్థితి, పీక్ డిమాండ్ సీజన్కు సిద్ధత, కింద జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు, అలాగే ఇటీవల జరిగిన వాతావరణ ప్రభావాల నుంచి పునరుద్ధరణ చర్యల పురోగతిపై సమీక్ష చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో , ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారం తో, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. వేసవి, అకాల వర్షాలు వంటి అత్యవసర సమయాల్లో విద్యుత్ అవసరాలను తీర్చేందుకు, డిస్కంలు పీక్ లోడ్ మేనేజ్మెంట్ను బలోపేతం చేయాలని , ఆదీలీలీ పనులను వేగవంతం చేయాలని , వినియోగ దారుల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలను మరింత ప్రభావవంతంగా నిర్వ హించాలని సీఎస్ ఆదేశించారు. నమ్మకమైన విద్యుత్ సరఫరా అనేది రాష్ట్రాభివృద్ధికి దోహద పడుతుందన్నారు.



# తిరుపతిలో 'బైక్‌రైడర్ల'పై కొరడా!

**తిరుపతి,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం...విద్యాకేంద్రంగా విరాజిల్లుతున్న తిరుపతినగరం శివార్లలో యువత సామాజిక మాధ్యమాలు వేదికగా నగరరోడ్లపై బైక్‌రేసింగ్‌లు, బైక్ స్టంట్స్ చేస్తున్నవారిపై తిరుపతి జిల్లా పోలీసులు కొరఢా ఝుళిపిస్తున్నారు. ఇప్పటివరకు ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు, చెడువ్యసనాలకు బానిసై శృతిమించిన వారిపై ఏకంగా పోలీసులు కేసులు నమోదు చేసేవారు. తాజాగా తిరుపతి నగరంలో డ్రోన్‌కెమెరాల,సోలార్ సిసికెమెరాల నిఘాతో ఇలాంటి పెడదారిన పట్టిన, నగరరోడ్లపైనేగాక శివార్లలోని బైపాస్‌లలో, చివరకు గరుడవారధిపై రాత్రి సమయాల్లో అర్ధరాత్రి దాటినా బైక్‌రేస్‌లు, బైక్‌స్టంట్స్, బైక్‌తో ఆర్ట్స్ చేస్తుండటంతో డ్రోన్ కనిపెట్టి సమాచారం అందించింది. దీంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తిరుపతి ట్రాఫిక్ పోలీసులు, చంద్రగిరి పోలీసులను అలర్ట్‌చేశారు. తిరుపతి డిఎస్పీ రామకృష్ణమ ఆచారి, రూరల్ డిఎస్పీ ప్రసాద్ సిఐలతో సంఘటనాస్థలికి చేరుకున్నారు. ఇలాంటి వాటికి పాల్పడుతున్న పదిమంది యువతను అదుపులోకి తీసుకున్నారు. సామాజికమాధ్యమాల్లో పోస్టులు పెట్టి యువతను ఆకర్షిస్తున్న అకౌంట్స్‌ను గుర్తించారు. ఏకంగా సోమవారం యువత తల్లిదండ్రులను పోలీసుస్టేషన్‌కు పిలిపించి డిఎస్పీ రామకృష్ణమా ఆచారి, సిఐలు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పిల్లల వ్యసనాలు వెలుగుచూసింది. అంతేగాక అర్ధరాత్రిదాటిన తరువాత పిల్లలు ఇంటికి వస్తే గట్టిగా ప్రశ్నించాలని, ఇలాంటి బైక్‌లతో రేసింగ్‌లకు పాల్పడితే కేసులు నమోదుచేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలతో దళితులు అభివృద్ధి

## - మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

**చిత్తూరు రూరల్, మే 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు. చిత్తూరు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి జిల్లా సాంఘీక సంక్షేమ, సాధికారిత అధికారి చిన్నయ్యతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాలలు, మాదిగలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్నారు. చిత్తూరు జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 954 యూనిట్లు, తిరుపతి జిల్లాలో 1,267 యూనిట్లు మంజూరు అయ్యాయని, ఈ రెండు జిల్లాలకు కలిపి 2,221 యూనిట్లు మంజూరు అయితే 92 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 117 షాపులు వున్నాయని, 2014-2019 సంవత్సర మధ్యకాలంలో రాష్ట్రంలో 7,500 లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెడితే అందులో 40 వేల కోట్ల రూపాయలు దళితుల అభివృద్ధికి కేటాయించడం జరిగిందన్నారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో 2015-2018 సంవత్సర మధ్యకాలంలో జిల్లాలో 242 కోట్ల రూపాయలతో 4 లక్షల మంది యువతకు వివిధ రకాలుగా ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే సబ్‌ప్లాన్ ద్వారా జిల్లాలో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. డ్రైవర్లుగా వున్న దళిత యువతను ఓటర్లుగా మార్చిన ఘనత సిఎం నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. గతంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా వున్న నారా లోకేష్ 4 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు రాష్ట్ర వ్యాప్తంగా వేస్తే అందులో ఎక్కువ శాతం దళిత గ్రామాల్లో వేయడం జరిగిందన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి

# పిల్లల కళ్లముందే తల్లి దుర్మరణం

### కదులుతున్న రైలు ఎక్కబోతుండగా ప్రమాదం

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రైలు బోగీ మారేందుకు యత్నించిన ఓ మహిళ ప్రమాదవశాత్తూ రైలు, ప్లాట్‌ఫాం మధ్య పడిపోయి ప్రాణాలు కోల్పోయింది. చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో కన్నపిల్లల కళ్ల ముందే ఆ తల్లి రైలు బోగీ నుంచి ప్రమాదవశాత్తూ జారిపడి మృతి చెందిన ఘటన ఆదివారం చర్లపల్లి రైల్వేస్టేషన్లో విషాదాన్ని నింపింది. సికిందరాబాద్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపిలోని అనకాపల్లి జిల్లా దొండపూడికి చెందిన మట్ట వెంకటేశ్, శ్వేత (33) దంపతులు. నగరంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న వెంకటేశ్ తన భార్య శ్వేత, ఇద్దరు పిల్లలతో కలిసి లింగంపల్లి హెచ్‌ఎంటీ టౌన్‌షిప్ చింతల్ చంద్రానగర్‌లో నివాసం ఉంటున్నారు. వేసవి సెలవులు పూర్తవుతున్న క్రమంలో కొద్దిరోజులు శ్వేత తన ఇద్దరు పిల్లలతో దొండ పూడిలో గడిపి రావాలనుకుంది. ఇందుకోసం భర్త వెంకటేశ్ ఆన్‌లైన్ టికెట్ కొనుగోలు చేశాడు. ఆదివారం ఉదయం భార్య, పిల్లలను లింగంపల్లి రైల్వే స్టేషన్ తీసుకువచ్చిన వెంకటేశ్ జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కించి డీ-3 బోగీలోని సీట్లలో కూర్చోబెట్టాడు. సీట్ నంబర్ సరిగా ప్రింట్ కాక పోవడంతో.. వీరు డి-8 బోగీలో ఎక్కాల్సి ఉండగా పొరపాటుగా డి-3లో ఎక్కారు. రైలు లింగంపల్లి స్టేషన్‌కు చేరాక..వేరే ప్రయాణికులు వచ్చి తమ సీట్లు అని చెప్పడంతో ఆమె విషయాన్ని గుర్తించారు.

తన వద్ద ఉన్న టికె టును మరోసారి సరిచూసుకోగా తన బోగీ డి-8గా గుర్తించింది శ్వేత. రైలులో రద్దీ ఎక్కువగా ఉండడంతో 3-డి నంబరు బోగీ నుంచి 8-డి నంబర్ బోగీ వరకు బోగీల మార్గం నుంచి వెళ్లడం సాధ్యం కాలేదు. బోగీలో రద్దీ ఉండటంతో ఆమె చర్లపల్లి స్టేషన్‌లో రైలు దిగి ఇద్దరు పిల్లలతో పాటు డి-8 బోగీ వద్దకు చేరుకున్నారు. పిల్లలను, లగేజీని హుటాహుటిన బోగీ లోకి ఎక్కించి తాను ఎక్కేందుకు ఉపక్రమిస్తున్న సమయంలోనే రైలు కదులుతూ వేగం పుంజుకుంది. దీంతో కాలుజారి కిందపడిన శ్వేత బోగీకి ప్లాట్‌ఫామ్ మధ్యలో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలపాలై పట్టాల పక్కన పడిపోయింది. ప్రమాదాన్ని గుర్తించిన ప్రయాణికులు, పోలీసులు ఆమెను రక్షించే ప్రయత్నం చేస్తుండగానే అప్పటికే మృతి చెందింది. తమ కళ్లెదుటే తల్లి చనిపోవడంతో పిల్లలు బోరున విలపిస్తూ తల్లడిల్లిపోయారు. సమాచారం అందుకుని ఘటన స్థలానికి చేరు కున్న భర్త వెంకటేశ్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఆన్లైన్ టికెట్లో ప్రింట్ సరిగా పడని కారణంతోనే తన భార్య రైలు ప్రమాదానికి బలైందన్నాడు. శ్వేత మృతదేహానికి గాంధీ మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించారు.



# అక్రమ ప్యాకింగ్ వాటర్‌పై బిఐఎస్ కొరడా

## - విజయనగరంలోని శ్రీ గంగా భవానీ ఆక్వా ఇండస్ట్రీస్ పై దాడులు



**విజయవాడ, మే 26, ప్రభాతవార్త :** భారతప్రమాణాల మంత్రిత్వ శాఖ వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం విజయవాడ శాఖాధికారులు అక్రమ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్‌ప్లాంట్ పై దాడులు నిర్వహించారు. బిఐఎస్ సర్టిఫికేషన్ లేకుండానే లో నకిలీ బిఐఎస్ లేబుల్స్‌తో ప్యాకింగ్ చేసిన వాటర్‌ను మార్కెట్లో చలామణి చేస్తున్న విజయనగరంలోని శ్రీ గంగాభవాని ఆక్వా ఇండస్ట్రీస్ విజయవాడ బిఐఎస్ అధికారులు రైడ్ చేసి వాటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా బిఐఎస్ విజయవాడ శాఖ సైంటిస్ట్ సి/ డిప్యూటి డైరెక్టర్ మాట్లాడుతూ సెక్షన్ 17(3) ప్రకారం సరైన నిబంధనలు పాటించని సంస్థలపై చట్ట ప్రకారం తాము చర్యలు తీసుకుంటామన్నారు. నిందితులకు మొదటి ఉల్లంఘన సందర్భంలో 2 ఏళ్ళ జైలు శిక్ష లేదా రెండు లక్షల జరిమానా, రెండోసారి అయితే 5ఏళ్ళ జైలు, రు5లక్షల జరిమానా వుంటుందన్నారు. కోర్టు నిర్ణయం మేరకు ఉత్పత్తి చేసిన, విక్రయించిన వస్తువులపై పదిరెట్లు వరకు జరిమానా పొడిగిస్తామన్నారు. నకిలీ వస్తువుల పంపిణీ చేయకుండా నిరోధానికి ప్రజలంతా అప్రమత్తంగా వుంటూ బిఐఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిం చాలన్నారు. అలాగే బిఐఎస్ నిబంధనలు ఉల్లంఘించినట్లు ప్రజలెవరికైనా తెలిస్తే సదరు సమాచారాన్ని బిఐఎస్ యాప్ ద్వారా ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని,

ఫిర్యాదు దారు వివరాలు గోప్యంగా వుంచుతామన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు

## ఇఓ వికె శీనా నాయక్



మీడియాకు వివరిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, మే 26, ప్రభాతవార్త** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో జరిగే అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన జరపించి త్వరలో భక్తులకు అందుబాటులోకి తెస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. సోమవారం ఆయన ఆలయ ప్రాంగణంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జూన్ 3 నుండి 5 వరకు నవగ్రహ మండపం పున:ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో అన్నదాన భవనం, లడ్డూపోటు తదితర నిరా ్మణాలను దసరా నాటికి అందుబాటులోకి తెచ్చేలా పనులు వేగిరం చేసామన్నారు. రాతియాగశాల , పూజా మండపాలు శ్రావణమాసంలో అందుబాటులోకి తెస్తామన్నారు ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తుల సౌకర్యార్ధం బస్టాండ్, రైల్వేస్టేషన్, పున్నమిఘాట్ వద్ద నుండి బస్సులు ఏర్పాటు చేసి కొండపై ట్రాఫిక్ రద్దీ నివారణకు త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. సీతమ్మవారి పాదాల వద్ద 4 ఎకరాల్లో హోల్డింగ్ ఏరియా సిద్ధం చేస్తున్నామని, అవసరమైతే కుమ్మరిపాలెం వద్ద టిటిడి స్థలంలో కూడా హోల్డింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తామన్నారు. దుర్గాఘాట్‌ను విస్తరిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రసాద్ పథకం ద్వారా నిధులను రాబట్టడానికి విజయవాడ ఎంపి, పశ్చిమ ఎమ్మెల్యేలు విశేష కృషి చేస్తున్నారన్నారు. అలాగే అమ్మవారి నైవేద్య విరామ సమయంలో ఉదయం 11.30 నుండి 1.30 వరకు విఐపి దర్శనాలు నిలిపేశామన్నారు. ఆ సమయంలో క్యూలైన్లో భక్తులకు, వృద్ధులకు, పసిపిల్లలకు ఇబ్బందికలగడానికి తాను స్వయంగా చూశానని, దాంతో విఐపి దర్శనాలు క్రమబద్ధీకరణ చేశామన్నారు. దర్శనానికి వచ్చే విఐపిలు వివరాలతో కూడిన ఫార్మట్‌ను ముందుగా తమకివ్వాలన్నారు.

# చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక పాలసీ

## మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,మే 26,ప్రభాతవార్త ప్రతినిధి**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి, సినీ రంగానికి సంబంధించి ఇటీవల చోటు చేసుకున్న పలు పరిణామాల గురించి రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు. ఆయన "ఎక్స్"సినిమా విషయాలపై పరిజ్ఞానం లేని వారు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. సినీ ప్రముఖులు కలవలేదని మేము ఎప్పుడైనా పరి శ్రమకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నామా? అని ప్రశ్నించారు. డీజీపీని మేమేదో అన్నట్లు వక్రభాష్యాలు చెప్పేవాళ్ళు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. సినిమా టికెట్ల రేట్లు పెంచమని సినీ రంగం నుండి నిర్మాతలు విడివిడిగా వచ్చి తమను కలుస్తారని, తాము కూడా అందుకు సరే అని చెబుతున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ క్రమంలో ఎవరో ఒకరు కోర్టుల్లో పిల్ వేస్తున్నారని తద్వారా అధికారులు కోర్టులు చుట్టూ తిరిగే దుస్థితి నెలకొందన్నారు. టికెట్ల ధరల పెంపుపై దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోందన్నారు. ఈ విధానాలన్నింటికి చెక్ పెట్టి నూతన ఫిల్మ్ పాలసీ ద్వారా అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధానాలను తీసుకురావాలని భావించామన్నారు. సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసమే తాము రేట్ల పెంపుకు అనుమతిస్తున్నామన్నారు. తమ సమస్యలు తామే పరిష్కరించుకుంటామని కొందరు అహంభావంతో మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. ఇది సరైన విధానం కాదని సూచించారు. సినిమా రంగం వ్యాపారమని కొందరు మాట్లాడుతున్నట్లుగా సినిమా రంగానికి ప్రభుత్వంతో సంబంధం లేనప్పుడు గత ప్రభుత్వాన్ని సినీ ప్రముఖులు ఎందుకు కలిశారన్నారు.

# యోగాచరణతో దేహదారుఢ్యం, మానసిక ఆరోగ్యం మన సొంతం

## ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు



విజయవాడ యోగ అభ్యసన చేస్తున్న అధికారులు

**విజయవాడ,మే 26,ప్రభాతవార్త ప్రతినిధి**శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకం చేసి.. సుసంపన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. సోమవారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో ఆయుష్ శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో థీమ్ యోగా కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ జి.వీరపాండ్యన్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ, ఎండీ గిరీష పీఎస్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు, నగర ప్రజలు పాల్గొని డా. రత్న ప్రియదర్శిని మార్గనిర్దేశనంతో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ మే 21న ప్రారంభమైన యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 రోజులపాటు 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు వివరించారు. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 104 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతిజిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం కల్పించాలనే యోగాంధ్రను నిర్వహిస్తున్నామని, గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందని.. రాష్ట్రస్థాయి విజేతలు జూన్ 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో గౌరవ ప్రధానితో ఇంటరాక్ట్ కానున్నారని స్పెషల్ సీఎస్ కృష్ణబాబు తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయానికి ఏడుగురు చొప్పున దాదాపు దాదాపు అయిదువేల మంది ట్రైనర్లతో ప్రజలకు యోగాసనాలు నేర్పించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగా ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసుకొని జీవితాంతం అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. విజయవాడలో బీఆర్‌టీఎస్ రోడ్డును యోగా స్ట్రీట్‌గా గుర్తించి, ప్రతిరోజూ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, మెడిటేషన్, యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే, యోగా క్విజ్, యోగా పోస్టర్, స్లోగన్ తదితరాల్లో పోటీలు జరుగుతాయన్నారు.

# కూటమి ప్రభుత్వమొచ్చాక ఆయుష్ బలోపేతం

## - వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్



**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం ఆయుష్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ఆయుష్‌ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించడంతో పాటు వారికి మెరుగైన ఆరోగ్యాన్ని అందించేందుకు కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పర్యాటక విధానానికి రూపకల్పన చేసిందని ఆయన చెప్పారు. కేంద్ర పర్యాటక శాఖతో నిరంతరం కూటమి ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ సోమవారం చెన్నయ్ లో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల మంత్రులు, అధికారుల రెండవ ఆయుష్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఆయుష్ ఆధారిత ఆరోగ్య పర్యాటకాన్ని ప్రచారం చేసేందుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా గతేడాది సెప్టెంబరులో ముంబయిలో మొదటి సదస్సును నిర్వహించింది. చెన్నైయ్ లో జరిగిన రెండవ సదస్సు ఇప్పుడు నిర్వహిస్తుంది.ఇందులో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో మహానంది, బెలుం గుహల వంటి పర్యాటక కేంద్రాలతో పాటు సుదీర్ఘమైన సముద్ర తీరం కూడా ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ సముద్ర తీరం వున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకించి 960 కిలో మీటర్ల సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉందన్నారు. దీంతో పాటు అత్యంత సుందరమైన బీచ్ లు కూడా ఏపీలో పర్యాటకులను ఆకర్షిస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం కొత్త పర్యాటక విధానాన్ని రూపొందించిందన్నారు. ఈ కొత్త విధానంలో ఆయుష్ వెల్నెస్ వంటి అంశాలను సమ్మిళితం చేశామన్నారు. రాష్ట్రంలో పర్యాటకులను యాత్రా స్థలాలకన్నా మిన్నగా పర్యాటక కేంద్రాలు ఆకర్షిస్తున్నాయన్నారు. రాష్ట్ర పర్యటనకొచ్చే వారిలో దేశీయ పర్యాటకులతో పాటు అంతర్జాతీయ పర్యాటకులు కూడా అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో యాత్రా స్థలాలతో పాటు పర్యాటక కేంద్రాలను కూడా విస్తరించి అక్కడ పర్యాటకుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ఆయుష్ వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు.





## మహానాడు పండుగకు పయనమైన
# నర్సీపట్నం తెలుగు తమ్ముళ్లు

తరువాయి 8లో



## నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌పై
# మావోయిస్టుల లేఖ విడుదల

### లొంగిపోయిన ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే ఎన్కౌంటర్



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**

మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్కౌంటర్ పై మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ పేరుతో మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. లొంగిపోయిన ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే ఈ ఎన్కౌంటర్ జరిగిందని లేఖలో వాపోయారు. కేశవరావు 6 నెలలుగా మాడ్ ప్రాంతంలో ఉన్నట్లు నిఘా వర్గాలకు తెలుసన్నారు. కేశవరావు టీమ్ లో ఉన్న ఆరుగురు మావోయిస్టులు ఇటీవల పోలీసులకు లొంగిపోయారని, వాళ్లు ఇచ్చిన సమాచారంతోనే ఈ దారుణం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనిఫైడ్ కమాండో సభ్యుడొకరు సైతం ద్రోహిగా మారాడని లేఖలో పేర్కొన్నారు. ఎన్కౌంటర్ ముందురోజు నుంచి 20 వేలమంది బలగాలు తామున్న ప్రాంతాన్ని చుట్టుముట్టి.. 10 గంటల్లో ఐదు ఎన్కౌంటర్లు చేశాయని మావోయిస్టులు లేఖలో తెలిపారు. 60 గంటలపాటు బలగాలు తమను నిర్బంధించాయన్నారు. అప్పటికే కేశవరావును సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నించగా.. తమను వదిలి వెళ్లేందుకు ఆయన ఇష్టపడలేదన్నారు. నాయకత్వాన్ని ముందుండి నడిపించాలని తమతోనే ఉన్న కేశవరావుకోసం 35 మంది ప్రాణాలు అడ్డుపెడితే.. ఏడుగురం సురక్షితంగా బయటపడ్డామని, మిగిలిన వారంతా ఎన్కౌంటర్లో మరణించారని తెలిపారు. ఇప్పటికే తాము కాల్పుల విరమణ ప్రకటించినట్లు చెప్పారు. దేశ సరిహద్దుల్లో విరమణ ప్రకటించినట్లు చెప్పారు. దేశ సరిహద్దుల్లో ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా పాకిస్తాన్తో కాల్పుల విరమణ జరిపిన కేంద్రం తమతో శాంతి చర్చలు జరిపేందుకు సిద్ధంగా లేకపోవడం గమనార్హమన్నారు. ఈ విషయంపై కేంద్రం పునరాలోచించాలని మావోయిస్టులు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు


### అంకిత భావంతో పనిచేయాలి

### అధికారుల సమక్షంలో అర్జీదారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడిన జిల్లా కలెక్టర్

### అర్జీలు పునరావృతం అయితే అధికారులదే బాధ్యత.

**విశాఖపట్నం, మే 26, ప్రభాత వార్త :**

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అంకితభావంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాద్ అన్నారు. సోమవారం ప్రజా పరిష్కార వేదిక సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలు వచ్చిన 24 గంటలలోపు విచారణ చేపట్టి పునరావృతం కాని విధంగా అధికారులు పరిష్కరించాలని అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 237 విజ్ఞప్తులు అందాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారుల సమక్షంలో అర్జీదారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ముందుగా భీమిలి మండలం చిప్పాడ గ్రామం నకు చెందిన సరగడ అప్పయ్యమ్మ భర్త నరసయ్య రెడ్డి ఎల్ పి ఎం నెంబర్ 726 నకు సంబంధించి వెబ్ లాండ్ నందు 63/7 నకు బదులుగా 63/5 నమోదు చేశారని, దానిని సరి చేయుటకై తేదీ 12-5-2025న పిజిఆర్ఎస్ ద్వారా దరఖాస్తు చేయుట జరిగిందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు.... వెంటనే సదరు అర్జీదారుని సమస్య పై పూర్తి స్థాయిలో పరిష్కరించుటకు స్వయంగా పరిశీలించాలని భీమిలి మండల రెవెన్యూ అధికారిని ఫోన్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పెందుర్తి మండలం, చింతగంట్ల



గ్రామంలో సర్వేనెంబర్ 57/2 నందు 200 గజాలలో ఇల్లు నిర్మించుకొనుటకు పట్టా మరియు పర్మిషన్ కొరకై అర్జీ సమర్పించినట్లుగా జెర్రీపోతుల గ్రామంలో నివసిస్తున్న చీపురుపల్లి నర్సింగరావు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. దీనిపై పెందుర్తి మండల రెవెన్యూ అధికారిని జిల్లా కలెక్టర్ వివరణ కోరుతూ, ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా వెంటనే సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్వో ను ఆదేశించారు. అనందపురం మండలం మామిడి లోవ గ్రామం నందు సర్వేనెంబర్ 85/5 నందు గవర గీత పేరున తప్పుడు డాక్యుమెంట్లతో జరిగిన రిజిస్ట్రేషన్ ను క్యాన్సిల్ చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించవలసిందిగా జిల్లా రిజిస్టార్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక

తరువాయి 8లో..

## అప్పన్న ఆలయ ప్రధాన అర్చకుడిగా
# కరి సీతారామాచార్యులు

**సింహాచలం ప్రభాతవార్త మే 26 ....**



సింహాద్రి అప్పన్న ఆలయ ప్రధాన అర్చకుడి (2) గా కరి సీతారామాచార్యులకు ఆలయ ఈవో ఉత్తర్వులు అందజేశారు.. ఈ మధ్య అకాల మరణం చెందిన ఇరగవరపు రమణాచార్యులు స్థానంలో ప్రధాన అర్చకునిగా ఇచ్చారు. నేటి వరకు 40 సంవత్సరాలకు పైగా అప్పన్న సేవలో విధులు నిర్వహిస్తున్నారు.. గతంలో అలంకారి, పురోహితుడిగా స్వామి సేవకునిగా పనిచేశారు.. అప్పన్న స్వామిని, అమ్మవార్లను ఉత్సవాలకు అలంకరణ లు చేయడంలో అందెవేసిన చెయ్యి సీతారామాచార్యులది.. తన తండ్రి సింగరాచార్యులు ఆలయ కైంకర్యపర్యులుగా కూడా అనేక సంవత్సరాలుగా సింహాద్రి అప్పన్న సేవలో తరించారు.. అదేవిధంగా అర్చక బోధన యూనివర్సిటీ లో బోధనలు చేశారు. ఆలయ సాంప్రదాయలను, ఆచారాలను అవుపాసన పట్టిన ఘనాపాటీ అనే చెప్పాలి.. స్వర్గీయ కోయిల్ కందాడై వీరారాఘవాచార్యులు, మోర్త సీతారామాచార్యుల వద్ద శిష్యరికం పొందిన వ్యక్తి కరి సీతారామాచార్యులు, స్వామివారి కి సంవత్సరాదిలో జరుగుతున్న అన్ని ఉత్సవాలలో సీతారామాచార్యులు పాత్ర ఉండాలనేది ఇప్పటిదాకా ఇక్కడ జరుగుతోంది.. అంతేకాదు ఆ సింహాద్రి అప్పన్న వేదపాఠశాలలో పంచారాత్ర ఆగమం చదివిన అర్చకుడు.. వేదవిద్యలతో పాటు ఈ ప్రధాన అర్చకునికి ఇంకో కళ ఉంది.. అదే విషసర్పాలను పట్టి, వాటికి ఎటువంటి హాని తలపెట్టకుండా, మరోప్రక్క ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగని రీతిలో పాములను పడుతూ ఉంటాడు.. తన గురువు మోర్త సీతారామాచార్యుల వద్ద ఈ విద్యను, పాములను పట్టే మంత్రాన్ని నేర్చుకున్నాడు.. ఈ సందర్భంగా వార్త తో సీతారామాచార్యులు మాట్లాడుతూ.. తమ ఇలవేల్పు, ఆ సింహాద్రి అప్పన్న సేవకు ప్రధాన అర్చకునిగా నాకు ఉన్నత పదవిని ఇవ్వడం తో నాపై బాధ్యత మరింతగా పెరిగిందని, స్వామికి విశేష పూజలు జరిపించి, భక్తుల, అధికారుల మన్ననలు పొందడానికి కృషి చేస్తానని అన్నారు.. ఈ పదవి ఇచ్చిన ఈవో గారికి, ఈ పదవి రావడానికి కారణభూతులయిన గొడవర్తి శ్రీనివాశాచార్యుల వారికి , అర్చక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ జూడో అసోసియేషన్ గౌరవ చైర్మన్‌గా
# ఎంపీ శ్రీభరత్ ఏకగ్రీవంగా ఎన్నిక



**విశాఖపట్నం, మే 26, ప్రభాత వార్త :**

ఆంధ్రప్రదేశ్ జూడో అసోసియేషన్ వార్షిక బాడీ సమావేశం విశాఖపట్నంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో విశాఖపట్నం ఎంపీ, గీతం విశ్వవిద్యాలయం అధ్యక్షులు మతుకుమిల్లి శ్రీభరత్‌ను గౌరవ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు శ్రీభరత్ ని సన్మానించి, తమ పూర్తి మద్దతును ప్రకటించారు. జూడో క్రీడా అభివృద్ధికి ఆయన అనుభవం, దృష్టికోణం ఎంతో ఉపయోగపడుతుందనే నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నామని సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లో జూడో క్రీడను గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించడం, యువతలో స్పోర్ట్స్‌కు ఆసక్తి పెంపొందించడం నా ప్రధాన లక్ష్యం. క్రీడల ద్వారా యువత ఆత్మవిశ్వాసాన్ని పొందాలి. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి జూడో ప్లేయర్లను తయారు చేయడానికి అసోసియేషన్‌తో కలిసి కృషి చేస్తాను" అని తెలియజేశారు. జూడో అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ శిబిరాలు, పోటీలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణకు కృషి చేస్తానని, జూడో అంతర్జాతీయ పోటీలను విశాఖ లో నిర్వహించేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన జూడో కోచ్‌లు, అధికారులు, ప్లేయర్లు పాల్గొన్నారు.

## జిల్లాను పారిశ్రామికంగా
# అభివృద్ధి చేయుటకు చర్యలు

### పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




**అనకాపల్లి, మే 26, ప్రభాత వార్త:**

జిల్లా ను పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు సత్వరమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏక గవాక్ష విధానం క్రింద గత ఏప్రిల్ 15 న జరిగిన సమావేశం నుండి ఇప్పటివరకు 299 దరఖాస్తులు వివిధ శాఖల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగ వాటిలో 239 ధరఖాస్తులను అమోదించడం జరిగిందని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల అనుమతులు యొక్క వివరాలను వివిధ శాఖల అధికారుల తో మాట్లాడి నిర్ణిత సమయంలో అమోదించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా జిల్లాలో 21 పరిశ్రమలకు సంబందించిన వివిధ రాయతీల కొరకు 28 దరఖాస్తులకు గాను 1.72 కోట్ల రూపాయలకు కమిటీ లో ఆమోదం తెలిపామన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం మరియు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పధకాల అమలు తిరు మరియు పురోగతి పై సమీక్షించారు. సురక్షిత తనిఖీ - ప్రమాదకర, హానికర పరిశ్రమల తనిఖీల పై సమీక్షా నిర్వహించారు 2024 అక్టోబర్ 1 నుండి ఇప్పటి వరకు మొత్తం 196 పరిశ్రమలకు గాను 176 పరిశ్రమలకు తనిఖీలు చేయడం జరిగిందని, తనిఖీలలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆ పరిశ్రమలకు 485 పని తిరు మెరుగుదల సూచనలను ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థ (ఎ పి ఐ ఐ సి ) వారు నూతనంగా మంజూరు చేయుబోవు స్థలాల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.ఆది శేషు, ఎ.పి.ఐ.ఐ.సి డి. జి .ఎమ్. రాజశేఖర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇ.ఇ. ముకుందా రావు, జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్.వెంకటరమణ, జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కె.కె. రాజుతో దేవన్ రెడ్డి భేటీ

**విశాఖపట్నం, మే 26, ప్రభాత వార్త :**



విశాఖ జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు ను గాజువాక నియోజకవర్గ ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి సోమవారం కలిసారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పార్టీ కమిటీలు నిర్మాణం కోసం విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇంచార్జ్ కె.కె రాజు చర్చించారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి గాజువాక కు సంబంధించి పలు సమస్యలను కె.కె. రాజు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్వాతి దాస్, రవి రెడ్డి, పేడాడ రమణి కుమారి, పీలా వెంకటలక్ష్మి, సిహెచ్ లావణ్య, నీలి రవి,బి పద్మావతి,మంచ మల్లేశ్వరి,జీలకర్ర నాగేంద్ర,గుండుపల్లి సతీష్,బిశెట్టి ప్రసాద్,చక్కర శేఖర్, వరలక్ష్మి, రాఘవులు, జగజ్జీవనరావు,అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ పిజిఆర్ఎస్ 61 ఫిర్యాదులు




( విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు 61 వినతులు వచ్చాయి. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత భాగ్చి ఆధ్వర్యంలో డి.సి.పి–1(ఎల్ అండ్ ఓ) అజితా వేజెండ్ల, డి.సి.పి–2(ఎల్ అండ్ ఓ) డి.మేరి ప్రశాంతి ప్రత్యక్షముగా పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో ఉండి నగర సబ్–డివిజన్ ఏ.సి.పి లు , పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు.డీసీపీ లు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ కృష్ణకు అంతర్జాతీయ అవార్డు

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త



నగరానికి చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, సైకాలజిస్ట్, విద్యావేత్త అయిన డాక్టర్ ఎన్. సీతా రామ కృష్ణారావు విద్యా, మనో వైజ్ఞానిక శాస్త్ర, వ్యక్తిత్వ వికాస రంగాల్లో చేసిన కృషికి గాను ముంబయి కి చెందిన అంతర్జాతీయ సంస్థ మోటివేషనల్ విజినరీ లీడింగ్ అవార్డ్స్ ట్రస్ట్, ఎం వీ ఎల్ ఏ ట్రస్ట్ " గ్లోబల్ బెస్ట్ ప్రొఫెసర్ గోల్డెన్ పీకాక్ అవార్డు 2025 " ప్రధానం చేసారు. సోమవారం లక్డిక పూల్ వద్ద గల హోటల్ బెస్ట్ వెస్ట్రన్ అశోక కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన అవార్డుల బహుకరణ కార్యక్రమంలో ఈ అంతర్జాతీయ విద్యావేత్త డాక్టర్ డి. జోసెఫ్, మోటివేషనల్ విజినరీ లీడింగ్ అవార్డ్స్ ట్రస్ట్ ఎం వీ ఎల్ ఏ ట్రస్ట్ సంస్థకు చెందిన కోఆర్డినేటర్ యస్. అమోల్ ఈ అవార్డును అందజేశారు. ఈ సంధర్భాన్ని పురస్కరించుకుని కోఆర్డినేటర్ యస్. అమోల్ మాట్లాడుతూ "గ్లోబల్ టీచర్స్ %డ% అచివ్స్ అవార్డ్స్" లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన విద్యా , సైకాలజీ, వివిధ అంశాలలో కృషి చేస్తున్న ప్రముఖులను గుర్తించి ఈ అవార్డులను ప్రధానం చెయ్యడం జరుగుతుందన్నారు , ఈ సంవత్సరం మన దేశంలో 12మంది 16 దేశాలనుండి 26 మందిని గుర్తించి ఈ అవార్డులు ఇస్తున్నామన్నారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకుని డాక్టర్ కృష్ణ ను లాఫ్టర్స్ ఫన్ క్లబ్ సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కోరుకొండ రంగారావు, లిమ్కా బుక్ అఫ్ రికార్డ్స్ గ్రహీత వేముల భాస్కరాచారి సంస్కృతీ స్వచ్ఛంధ సేవా సంస్థ గౌరవాధ్యక్షులు ఎన్ సత్య వర ప్రసాద రావు, ఇతర సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ ఈ 2025 సంవత్సరంలో మొత్తంగా నాలుగు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వచ్చాయని అందుకు చాలా ఆనందంగా ఉందని, తనను ఈ అవార్డు కు ఎంపిక చేసినందుకు మోటివేషనల్ విజినరీ లీడింగ్ అవార్డ్స్ ట్రస్ట్ ఎం వీ ఎల్ ఏ ట్రస్ట్ సంస్థ వారికి, సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలియచేసారు.

## మధురవాడలోని జీవీఎంసీ పార్క్ స్థలాలను కాపాడండి

### జిల్లా కలెక్టర్‌కు సామాజిక కార్యకర్త రజిని వినతి



(మధురవాడ, మే 26) ప్రభాతవార్త:

జీవీఎంసీ జోన్ –2, మధురవాడలోని ప్రభుత్వ పార్కు స్థలాలు కబ్జాకు గురై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని కాపాడాలని వినతి పత్రాలు అందించిన పట్టించుకోవడంలేదని సామాజిక కార్యకర్త చేకూరి రజిని అన్నారు. సోమవారం ఆమె ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఏడవ వార్డు బొట్టవానిపాలెంలో ఈడబ్ల్యూఎస్ లేఔట్, స్వతంత్ర నగర్ లో సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం గతంలో జీవీఎంసీ పార్కు అభివృద్ధి చేసిందన్నారు. పార్కులోని 150 గజాల స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆలయం పేరుతో కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనిపై ఈ నెల 5న జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, దీంతో ఈ నెల 19న జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందించానని చెప్పారు. అధికారులు పట్టించుకోలేదని పైగా సమస్య పరిష్కారమైనట్టు మెసేజ్ వచ్చిందని వివరించారు. అదే విధంగా ఏడో వార్డులోని కళానగర్ లో గల జీవీఎంసీ కృష్ణ నగర్ పార్కును కూడా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. స్వతంత్ర నగర్ లోని బ్రహ్మంగారి గుడి ఎదురుగా గల మరో జీవీఎంసీ పార్కు స్థలాన్ని కూడా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారన్నారు. వీటికి అనధికారికంగా కరెంటు మీటరలను కూడా వేసేసారని వెల్లడించారు. కబ్జాలను అరికట్టి ప్రభుత్వ పార్కు స్థలాలను కాపాడాల్సిన అక్కడి జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ఆక్రమణదారులకు మద్దతుగా వాటికి శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వీటిపై జిల్లా కలెక్టర్, జీవీఎంసీ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని పార్కులను కాపాడాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో యోగపై శిక్షణ.

పద్మనాభం, మే 26, ప్రభాతవార్త :




అంతర్జాతీయ యోగా దినోత్సవం వారోత్సవం యోగాంధ్ర 2025 కార్యక్రమంలో బాగంగా సోమవారం పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ విజయకుమార్ ఆధ్వర్యంలో యోగాపై అధికారులకి,ప్రజాప్రతినిధులకి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ జూన్ 21న విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి హాజరు కానున్న ప్రధాని మోదీ సభకి ప్రతి సచివాలయం నుండి 600 మంది చొప్పున మండలానికి ఏడు వేడవేల మందిని పద్మనాభం మండలం నుండి తరలించడానికి కృషిచేయాలన్నారు.వీరికోసం మండలానికి ప్రభుత్వం నూట నలభై బస్సులను ఏర్పాటు చేసిందని అన్నారు. అలాగే మండల, గ్రామ స్థాయిలో వీరికి త్వరలోనే శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ,కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా వైశాఖి స్పోర్ట్స్ పార్క్ వార్షిక సర్వసభ్య సమావేశం



(మధురవాడ, మే 26) ప్రభాతవార్త:

మురళి నగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్ వార్షిక సర్వసభ్య సమావేశం పార్క్ ప్రాంగణంలోగల వేములపల్లి కళాక్షేత్రంలో పార్క్ అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వరప్రసాద్ మాట్లాడుతూ వైశాఖి పార్క్ అభివృద్ధికి ఆది దశలలో పాలక మండలిలో పనిచేసిన సభ్యుల కృషి, ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ కారణమేనని పేర్కొన్నారు.విశాఖలో అత్యుత్తమ హంగులతో సేవలందించే పార్కుగా వైశాఖి పార్క్ ఎదిగిందని హర్షం వ్యక్తం చేశారు.గత సంవత్సరం కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్టు తెలిపారు.కార్యదర్శి సూర్యనారాయణ రాజు ఏడాది కాలంలో నిర్వహించిన అభివృద్ధి, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల గూర్చి వివరించారు.కార్యక్రమంలో కోశాధికారి మళ్ళ రామకృష్ణ, న్యాయసలహాదారుడు జనపరెడ్డి పృథ్వీరాజ్, అంబికా ప్రసాద్, రొంగలి జగన్నాథరావు,సంకు వెంకటేశ్వరరావు, పల్లా చంద్రమౌళి, శీతిన సత్యనారాయణ, రఘురామ పండ, పప్పల కంకరాజు, సురేష్, ఎం.వి. రెడ్డి, టి.ఎస్.ఎన్. రాజు,చింతాడ రామారావు, శ్రీనివాసరావు, ఆర్.నాగేశ్వరరావు, సన్యాసిరావు, సుధాకర్, పొందూరు సూర్యనారాయణ ఉన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృత దేహం లభ్యం

గాజువాక,మే 26,ప్రభాతవార్త :



బి సి రోడ్ ఆరునోదయ లాడ్జి ఎదురుగా శ్రీ గృహ ప్రియా ఫుడ్స్ మెట్ల మీద ఒక గుర్తు తెలియని మహిళ (55) మృతదేహం సోమవారం లభ్యంమైంది. స్థానికుల సమాచారం మేరకు గాజువాక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కె జి హెచ్ కు తరలించారు. సవయస్సు సుమారుగా 55 నుండి 60 ఉండవచ్చు అని,ఆమె 5 సంవత్సరాల నుండి అజీమాబాద్, న్యూ గాజువాక బీసీ రోడ్ పరిసర ప్రాంతాల నందు షాప్స్ వద్ద మెట్లమీద పడుకుంటది అని ఎవరు ఎం ఇచ్చిన తీసుకుంటాదని, ఎవరు అన్నం పెట్టిన తింటాదని స్థానికుల ద్వారా తెలిసినట్లు పోలీసులు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులు ఎవరు అనేది తెలియాల్సి ఉందని ఆమె ను ఎవరైనా గుర్తు పట్టినట్లయితే ఈ నంబర్స్ 9440796014,9642364770 తెలియజేయాలని గాజువాక సి ఐ పార్థసారథి కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు

(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ కు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖ, ల్యాండ్ సర్వే, అటవీ శాఖ, పోలీస్ మరియు జీవీఎంసీలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు జిల్లా అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లాలో రీ–ఓపెన్ అర్జీలు తరచుగా రావడం పట్ల అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు మండల కార్యాలయాలలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు వారి యొక్క అర్జీ వివరాలను తెలుసుకునేందుకు 1100 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి తమ ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవచ్చుని, అదేవిధంగా ఏవైనా సందేహాలు ఉంటే అడగవచ్చుని కలెక్టర్ తెలిపారు. 1100 కాల్ సెంటర్ ద్వారా కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చున్నారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

## మహానాడు పండుగకు పయనమైన నర్సీపట్నం తెలుగు తమ్ముళ్లు

నర్సీపట్నం, మే 26, ప్రభాత వార్త :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు గారి జన్మదినాన్ని పురస్కరించుకొని కడపలో మూడు రోజుల పాటు జరగనున్న మహానాడు కు నర్సీపట్నం నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో తెలుగు తమ్ముళ్లు పయనమయ్యారు. నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం నాలుగు మండలాలకు చెందిన టిడిపి కార్యకర్తలు, అభిమానులు కడపకు బయలుదేరారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు ఏసీ బస్సులను నర్సీపట్నం పట్టణం నుండి ఏర్పాటు చేశారు. ఈ బస్సులకు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, చింతకల రాజేష్ పసుపు జెండా ఊపుతూ ప్రారంభించారు.పార్టీ వ్యవస్థాపకునికి ఘన నివాళులర్పిస్తూ నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనడం తెలుగు తమ్ముళ్లకు గర్వకారణమని, పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ ఆశయ సాధన దిశగా బలోపేతం కావాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పశుసంవర్ధక శాఖ ద్వారా సబ్సిడీపై పాడి రైతులకు దాణా అందజేత



గాజువాక,మే 26,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై దాణాను సోమవారం అగనంపూడి పశువుల ఆసుపత్రి పరిధిలో పాడి రైతులు అందించడం జరిగినది. డాక్టర్ లావణ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 1110 విలువగల దాణా, పాడి రైతులకు 555రూపాయలకే అందజేస్తున్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలియజేశారు. 120 బస్తాలు దానా 45 మంది రైతులకు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకుడు అప్పలరాజు,గ్రామ పెద్దలు,పాడి రైతులు పాల్గొనడం జరిగింది.

## విమ్స్‌లో వాక్ ఇన్ ఇంటర్వ్యూ

### ఈనెల 29న వైద్యుల పోస్టుల భర్తీ

ఆరిలోవ, మే 26, ప్రభాతవార్త




విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) లో అసిస్టెంట్ ప్రొఫెసర్ వైద్యుల ఉద్యోగాల భర్తీ కోసం ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ జారీ చేసిందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఎటువంటి రాత పరీక్ష లేకుండా కేవలం ఉత్తీర్ణత శాతం అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ బట్టి ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు అని పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీన వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న 28 వైద్య పోస్టులను భర్తీకు అర్హత కలిగిన వైద్యులు నేరుగా హాజరు కావచ్చని పేర్కొన్నారు. స్పెషాలిటీ వైద్యులు రూ.92,000 , సూపర్ స్పెషాలిటీ వైద్యులకు రూ .1,60,000 వేతనంతో ఈ పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 29వ తేదీన హనుమంతవాక వద్ద గల విమ్స్ ఆస్పత్రిలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు ఆసక్తిగల వైద్యులు తమ ఉత్తీర్ణత పత్రాలతో పాటు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు తీసుకొని హాజరు కావలసిందిగా కోరారు. మరిన్ని వివరాల కోసం http://dme.ap.nic.in వెబ్ సైట్ ను సందర్శించాలని కోరారు.

**ఖాళీల వివరాలు**

అనస్తీషియా–10,న్యూరో సర్జరీ–03, కార్డియాలజీ–2, ఎమర్జెన్సీ మెడిసిన్–2, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ (మెడికల్)–3, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ–1, మెడికల్ ఆంకాలజీ–1, ప్లాస్టిక్ సర్జరీ–1, ఎండోక్రైనాలజీ –1, పల్మనాలజీ–1, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ–1, జనరల్ మెడిసిన్ –2 మొత్తం 28 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## హనుమంతువాక సిగ్నల్ వద్ద ఆర్టీసీ బస్సు బీభత్సం

### మూడు కార్లు, ఒక స్కూటీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### పోలీసుల అదుపులో బస్సు డ్రైవర్



ఆరిలోవ, మే 26, ప్రభాతవార్త

హనుమంతువాక సిగ్నల్స్ వద్ద ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విజయనగరం నుండి కూర్మన్నపాలెం వెళ్లే 111 వి ఏపీ 31 జెడ్ 0247 నెంబరు గల ఆర్టీసీ బస్సు సోమవారం హనుమంతవాక బీభత్సం సృష్టించింది. దువ్వాడ ప్రాంతానికి చెందిన బస్సు డ్రైవర్ సబ్బి రాజు బస్సు నడుపుతూ సిగ్నల్స్ వద్ద బస్సు అదుపుతప్పి మూడు కార్లు ను, ఒక స్కూటీ ను బలంగా ఢీకొంది. దీంతో స్కూటీ నడుపుతున్న మహిళ వెనుక కూర్చున్న వ్యక్తి గాయాల పాలయ్యారు. అదేవిధంగా ఈ ప్రమాదంలో మూడు కార్లు దెబ్బతిన్నాయి. బస్సు బీభత్సం చూసిన వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే స్పందించిన ట్రాఫిక్ సిబ్బంది కిలోమీటర్ వరకు ట్రాఫిక్ జామ్ అవడంతో ట్రాఫిక్ ను సరి చేశారు. బస్సు డ్రైవర్ సబ్బి రాజును పోలీసులు అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం చోటు చేసుకుందని వాహనదారులు నుండి సమాచారం. ఈ కేసును ఆరిలోవ సిఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రమాదంలో చోరీకి గురైన రెండు ఉంగరాలు..**

హనుమంతు వాక సిగ్నల్ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన ఎం. సుస్మిత నీలిమ భవానిని కాపాడేందుకు వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు ఆమె చేతి వేళ్ళకి ఉన్న బంగారం ఉంగరం తో పాటు సిల్వర్ ఉంగరాన్ని దొంగలించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఉపాధ్యాయుల బదిలీలతో కళకళలాడుతున్న ఎం ఈ ఒ కార్యాలయం.



పద్మనాభం, మే, ప్రభాతవార్త :

ప్రభుత్వం చేపట్టిన బదిలీలతో మండల విద్యావనరుల కేంద్రం గత మూడు రోజుల నుండి ఉపాధ్యాయులతో కళకళలాడుతుంది. మండలంలో పలు గ్రామాల పాటశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీల జాబితాను సిద్ధం చేయడంలో మండల విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు.అయితే మండలం నుండి సుమారు 48 మంది ఉపాధ్యాయులు బదిలీ అవుతున్నారని అధికారులు తెలిపారు. అలాగే మోడల్ పాఠశాలలకి నూతనంగా 31 పోస్టులు మంజూరైనట్లు చెప్పారు.

### ఇంటికి బయలుదేరిన

## వృద్ధుని అదృశ్యం

(విశాఖ క్రైమ్– ప్రభాతవార్త) :



ఇంటికి బయలుదేరిన వృద్ధుడు అదృశ్యం అయినట్టు ఎంవిపి పోలీసులకు ఫిర్యాదు అందింది. సోమవారం పోలీసులు అందించిన సమాచారం మేరకు ఆరిలోవ ప్రాంతానికి చెందిన ఆగూరు సత్యనారాయణ (75) కొద్దిరోజుల క్రితం పెదవాల్తేరు లోని బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి ఈ నెల నాలుగున మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పెదవాల్తేరులో గల బంధువుల ఇంటి నుంచి ఆరిలోవలో నివాసం ఉంటున్న తన ఇంటికి బయలుదేరాడు. అయితే ఆ విధంగా బయలుదేరిన సత్యనారాయణ ఆరిలోవలోని ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎంవిపి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సిఐ మురళి నేతృతంలో ఎంవిపి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## తప్పిపోయిన బాలిక..

### - గంటల వ్యవధిలోనే తల్లి చెంతకు



(విశాఖ క్రైమ్– ప్రభాతవార్త) :

ఇంటి నుంచి తప్పిపోయిన బాలికను గంటల వ్యవధిలోనే తల్లి వద్దకు చేర్చిన సంఘటన విశాఖ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటు చేసుకుంది. టూటౌన్ సీఐ వివిసీఎం ఎర్రం నాయుడు కథనం ప్రకారం..రామాటాకీస్ ప్రాంతంలో నివాసముంటున్న రాగోలు రేవతికు కూతురు సాయికీర్తన (7) ఉంది. సోమవారం ఉదయం ఇంట్లో ఎవరులేని సమయంలో సాయికీర్తన ఇంటి నుంచి ఏడ్చుకుంటూ గొల్లలపాలెం ప్రాంతంలో తిరుగుతుండగా, కానిస్టేబుల్ వై.శివకుమార్ గుర్తించి వివరాలు పై ఆరాతీయగా సాయికీర్తన వివరాలు చెప్పక లేకపోవడంతో పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు డీసీపీ ఏ.వేజెండ్ల, ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కె.లక్ష్మణమూర్తి పర్యవేక్షణలో బాలిక ఆచూకీ తెలపమని సోషల్ మీడియాలో ప్రకటన చేసినట్టు సీఐ తెలిపారు. ప్రకటనను వీక్షించిన తల్లి తన కుమార్తె సాయికీర్తన పోలీసుల సమక్షంలో ఉన్నట్టు తెలుసుకుంది. ఈ మేరకు సాయికీర్తన ను తల్లి రేవతికి అప్పగించినట్టు సీఐ ఎర్రం నాయుడు తెలిపారు. తమ కూతురిని తమకు అప్పగించేందుకు కృషిచేసిన సీఐ ఎర్రం నాయుడు, అదనపు ఎస్ఐ కాంతమ్మ, కానిస్టేబుల్ వై.శివకుమార్ లకు రాగోలు రేవతి కృతజ్ఞతలు తెలిపారు.

### యువకుడు మందలించాడని

## మహిళ ఆత్మ హత్య

**మనస్థాపంతో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ యువకుడి మృతి**

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త) :

టిపిన్ వేస్ట్ చేస్తుందని యువకుడు మందలించడంతో ఉరేసుకొని మహిళ ఆత్మహత్యకు పాల్పడగా భయపడి విషం తాగి యువకుడు సూసైడ్ చేసుకున్న సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. నగరానికి చెందిన చెందిన పద్మ(40) అనే వివాహితకు భర్త ఉండగా, మెడికల్ రెప్రజెంటేటివ్ గా పని చేసే కొడుకు, డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న కూతురు ఉన్నారు. పద్మకు ఇంస్టాగ్రామ్‌లో శ్రీకాళహస్తికి చెందిన సురేష్(25)తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారడంతో పద్మ, సురేష్ కోసం శ్రీకాళహస్తికి వెళ్ళింది కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసి పద్మను తిరిగి ఇంటికి తీసుకురాగా, 9 నెలల క్రితం మళ్ళీ సురేష్ వద్దకు వెళ్లి సురేష్‌ను రెండో పెళ్లి చేసుకుంది. పెళ్లయ్యాక ఇద్దరు కైలాసగిరి కాలనీలో వేరే కాపురం పెట్టారు. పెళ్లైన దగ్గర నుండి ఇద్దరు మధ్యలో గొడవలు రాగా, టిఫిన్, భోజనం వెస్ట్ చేస్తున్నవంటూ సురేష్, పద్మను మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన పద్మ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఉరేసుకున్న పద్మను కిందికి దించిన సురేష్ భయపడి మహిళ ఆత్మహత్య చేసుకున్న విషయం ఎవరికి చెప్పకుండా అలానే ఇంట్లోనే ఉండిపోయాడు. ఈ తరుణంలో సురేష్ పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. అయితే ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని కోన ఊపిరితో ఉన్న సురేష్‌ను పోలీసులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ కన్నుమూశాడు. ఎంవిపి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 6 (2) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత చిరునామా: ఎస్ఎల్‌టి ఎస్ఎమ్‌టి దోళి, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీమతి కెవిఎన్ఎన్ రత్నం, భర్త : కె. శ్రీనివాసరావు, డి.నెం.10–1–104, పిల్లా వారి వీధి, ఫిష్ మార్కెట్ దగ్గర, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా – 531001. శ్రీమతి వెదురుపర్తి దుర్గ మల్లేశ్వరి, భర్త : వి. శ్రీనివాసరావు, డి.నెం.12–4/1–13, సత్య సాయి నగర్, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా – 531001. వేరొక చిరునామా: శ్రీమతి వెదురుపర్తి దుర్గ మల్లేశ్వరి, భర్త : వి. శ్రీనివాసరావు, డి.నెం.2–117, సత్యనారాయణపురం, రామాలయం దగ్గర, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా – 531001.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.17–06–2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.16–06–2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.94,77,525/- (అక్షరాల తొంభై నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.17.06.2022 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.24.08.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 31–08–2022న (వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.17–06–2022 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

**చరాస్తి వివరములు**

దాక్యుమెంట్లలో తెలిపిన హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తి ప్లాంట్ & మెషినరీ మొ., మెస్సర్స్ ఎస్ఎల్‌టి ఎస్ఎమ్‌టి దోళి, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీమతి కెవిఎన్ఎన్ రత్నం, భర్త : కె. శ్రీనివాసరావు మరియు పార్ట్‌నర్ : శ్రీమతి వెదురుపర్తి దుర్గ మల్లేశ్వరి, భర్త: వి. శ్రీనివాసరావు. మెషినరీ ఉన్న చిరునామా: సిహెచ్. నాగేశ్వరరావు గారి గోడౌన్, జార్జి గట్టు, చిన్నబాబు కాలని, తుంపల, అనకాపల్లి జిల్లా – 531032.

తేది: 23–05–2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




# ప్రభుత్వ ప్యాకేజీ ఆమోదయోగ్యం కాదు

**అనకాపల్లి, మే 26, ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ ఆమోదయోగ్యం కాదని నిర్వాసితులు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, అమలాపురం, డిఎల్ పురం గ్రామాల్లో ప్రభుత్వం వారు ఏపీఐఐసీ వారి ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు భూములు సేకరించారు. ఇందులో భాగంగా బుచ్చిరాజుపేట కొత్తూరు, చందనాడ లో కర్రీ వారి వీధి, తమ్మయ్యపేట, తుమ్మల పేట, పాటిమీద, మూలపర్ర, బోయపాడు, డిఎల్పురం వాడపేటలను వేరే చోటకి తరలిస్తున్నారని తెలిపారు. ఈ తరలింపు సందర్భంగా ఇల్లులు కోల్పోతున్న మా కుటుంబాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఐదుసెంట్లు ఇంటి స్థలం 8,36,000 రూపాయలు ప్యాకేజీ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ నిర్వాసితులమైన మాకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు 2013లో వచ్చినటువంటి భూ సేకరణ చట్టంలోనే ఐదు లక్షల రూపాయలు ప్యాకేజీ ప్రకటించారు ఆ చట్టం వచ్చి నేటికి 12 సంవత్సరాలు అవుతుంది ఈ 12 సంవత్సరాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు, నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరిగాయి పెరిగిన ధరలకు అనుగుణంగా మా యొక్క ఇల్లులు, తరతరాజీవనోపాధిని కోల్పోతున్న మా అందరికీ 25 లక్షల రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని మేము మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము, పెరిగినటువంటి ధరలు మా జీవనోపాధిని మా భవిష్యత్ ను తమరు దృష్టిలో పెట్టుకొని మాకు 25 లక్షల రూపాయలు ప్యాకేజీ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం వారు భూములు తీసుకోవడానికి గ్రామ సభలు ఏర్పాటు చేసినటువంటి అనేక సందర్భాలలో ఇంట్లో ఉన్నటువంటి పెళ్లి కాని, పెళ్లి అయిన ఆడపిల్లలు కూడా 18 సంవత్సరాలు నిండిన వారికి ప్యాకేజీ చెల్లిస్తామని ఆ కుటుంబాన్ని కూడా ఆదుకుంటామని పలు సందర్భాలలో అధికారులు చెప్పడం జరిగిందని అయితే నేడు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కొరకు ఎంపిక చేసిన లబ్ధిదారుల లిస్టులో వివాహమైనటువంటి మహిళల యొక్క పేర్లు లేకుండా వాళ్లకు ప్యాకేజీ రాకుండా లిస్టులు తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ కారణంగా అనేకమంది తీవ్రంగా నష్టపోవడం జరుగిందని, గతంలో ప్రభుత్వం, అధికారులు ఇచ్చిన హామీలు, ఈ భూ సేకరణ సందర్భంగా సర్వం కోల్పోతున్నటువంటి, నష్టపోతున్నటువంటి మా యొక్క జీవితా లను దృష్టిలో పెట్టుకొని మా కుటుంబాలలో వివాహం జరిగినటువంటి 18 సంవత్సరాలు పైబడినటు వంటి ఆడపిల్లలకు కూడా మాతో పాటుగా సమానంగా ఐదు సెంట్లు ఇంటి స్థలం, 25 లక్షల రూపా యలు ప్యాకేజీ ఇప్పించి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. వివాహాలైన టువంటి ఆడపిల్లలకు వివాహం సందర్భంగా తల్లిదండ్రులు ఆడపిల్లల భర్తలకు ప్రభుత్వం మా భూములు సేకరిస్తుంది మా గ్రామాలు తరలిస్తుంది కావున మాతో పాటు మీకు కూడా ప్యాకేజీ ఇస్తామని చెప్పడం జరిగింది దీని దృష్టిలో పెట్టుకొని నేడు ప్యాకేజీ లిస్టులలో వివాహమైన ఆడపిల్లల పేర్లు లేని కారణంగా ఆయా కుటుంబాలలో ఆడపిల్లల పైన వారు తల్లిదండ్రుల పైన విపరీతమైన ఒత్తిడి తీసుకొస్తున్నారు, వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు కావున ఆడపిల్లల యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్యాకేజీ వచ్చే విధంగా తమరు,చర్యలు చేపట్టాలని కోరు కోరుకుంటున్నామని అన్నారు.



## మెప్మా గ్రూప్ సభ్యులకు డ్వాక్రా మహిళలకు వ్యాసరచన పోటీలు

**ఎలమంచిలి, మే 26, ప్రభాతవార్త**



అహల్య బాయ్ హోల్కర్ 300 వ జయంతి పురస్కరించుకుని పట్టణము లోని పురపాలక సంఘ కార్యాలయంలో మహారాణి అహల్య బాయ్ హాల్కర్ జీవిత చరిత్రపై మెప్మా మహిళలు సిబ్బందిచే వ్యాసరచన పోటీలు చైర్ప ర్సన్ పిల్లా రమాకుమారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ ఈ పోటీల్లో మొదటి బహుమతి కింద మంగళగిరి చేనేత చీర అందిస్తామని, పదిమంది ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని అన్నారు. ఈ బహుమతులు ఈనెల 31వ తేదీన జన్మదిన వేడుకల్లో అందిస్తామన్నారు. ఈ వ్యాసరచన పోటీల్లో 65 మంది మహిళలు పాల్గొనగా, న్యాయ నిర్ణేతలుగా డిగ్రీ కళాశాల రిటైర్డ్ వైస్ ప్రిన్సిపల్ జగన్నాథం, కొట్టారు శ్రీను వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఊటకూటి రమేష్, నక్క శివ శంకర్, మనీషా బేగం,మెప్మా ప్రాజెక్ట్ అధికారి పద్మావతి, ఆర్పిలు, సిబ్బంది పాల్గొన్నారు..

## యోగాంధ్ర పోటీలు ప్రారంభం

**నక్కపల్లి,ప్రభాతవార్త**




నక్కపల్లి మండలం వేంపాడు, రాజయ్య పేట గ్రామాలలో సోమ వారం సాయంత్రం అంతర్జాతీయ యోగ డే కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యోగాంధ్ర గ్రామస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ




గ్రామాలలో ఆయుష్ యోగా శిక్షకులు దవరసింగి రాంబాబు,డీ ఎన్ వీ సాయి, తెలుగు పండిట్ ఎన్ వీ ఎస్ ఆచార్యులు పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. వేంపాడులో పిల్లలు, రాజయ్యపేటలో యువకులు ఎంతో ఉత్సాహంగా పోటీలో పాల్గొన్నారు. యోగాంధ్ర పోటీల గురించి వారు వివరించారు. హై స్కూల్ హెచ్ఎం మూర్తి రాజు, పీఈటి రాం కుమార్, సీనియర్ ఉపాధ్యాయుడు ఎన్ వీ ఎస్ ఆచార్యులు, వేంపాడు ఆయుష్ , సిబ్బంది నరసమ్మ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.. సచివాలయ సెక్రటరీ సత్యం సిబ్బంది ఆకేటి పార్వతి, జీ శివ బాబు, గాయత్రి,హైమ,మహేష్, విజయ్ పాల్గొన్నారు.

## యోగాంధ్ర కోసం సమన్వయంతో పనిచేయాలి ఎండిఓ "దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



యోగాంధ్ర 2025 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని నక్కపల్లి ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం నక్కపల్లి మండల పరిషత్తు కార్యాలయంలో యోగాంధ్ర అంతర్జాతీయ యోగా దినోత్సవం కు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, విద్యాశాఖ ,రెవెన్యూ శాఖ మండల పరిషత్తు ఉపాధి పథకం , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది సమన్వయంతో యోగాంధ్ర ప్రోటోకాల్ ను జయప్రదం చేయాలని సూచించారు. తహసిల్దార్ ఆర్. నరసింహమూర్తి మాట్లాడుతూ యోగాంధ్ర యాప్ లో నమోదు చేసుకున్నవారంతా, ఒక్కొక్కరు 50 మంది తో రిజిస్ట్రేషన్ చేయించాలని చెప్పారు. మంగళవారం ఉదయం నక్కపల్లి లో కొన్ని పంచాయితీల పరిధిలో ఉద్యోగులు సిబ్బందికి ప్రోటోకాల్ యోగా శిక్షణ ఉంటుందన్నారు. సమావేశంలో ఆయుష్ డాక్టర్ కే. రఘు, ఎంఈఓ కే .నరేష్, తెలుగు పండిట్ ఎన్ వీ ఎస్ ఆచార్యులు, యోగా గురువు డీ రాంబాబు, ఉపాధ్యాయులు అప్పలరాజు ,రవి తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు బయలుదేరిన టిడిపి నాయకులు

**మాకవరపాలెం, ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలం నుంచి కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక బస్సులో బయలుదేరి వెళ్లారు. ఈ మేరకు సోమవారం ఉదయం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు ఆధ్వర్యంలో మహానాడు మూడు రోజుల కార్యక్రమానికి టిడిపి నాయకులు బయలుదేరి వెళ్లారు. మే 27, 28,29 మూడు రోజులు పాటు జరిగే మహానాడు కార్యక్రమానికి ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పిలుపుమేరకు నియోజకవర్గంలోని 4 మండలాల నుంచి బస్సులు బయలుదేరి వెళ్త న్నట్లు ఆర్ వై పాత్రుడు తెలిపారు. మహానాడు కార్యక్రమానికి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బలరెడ్డి గోవింద, మండల పార్టీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి మండల టిడిపి సీనియర్ మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము,పార్టీ సీనియర్ నాయకులు సుర్ల గౌరీ శంకర్రావు, సిద్దాబత్తుల శ్రీను, దుంగల వెంకటరమణ,కోడూరు భాను,లగుడు గోవింద తరలి వెళ్లారు.

## యోగ గురువు పుల్లేటిని సత్కరించిన ఎస్పీ

**చోడవరం, మే 26, ప్రభాతవార్త**

చోడవరం చెందిన యోగ గురువు పుల్లేటి సతీష్ ను అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా సత్కరించారు. సోమవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అనకాపల్లి రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో అనకాపల్లి జిల్లా ఆయుష్ వైద్యాధికారిని లావణ్య ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ వారందరికీ యోగ ప్రోటోకాల్ నేర్పించినందుకుగాను జిల్లా ఎస్పీ యోగా గురువు పుల్లేటి సతీష్ తో పాటు యోగ గురువులు శ్రీను చంద్రిక జగన్ కూడా సత్కరించి అభినందించారు.



# నిర్ణిత సమయంలో అర్జీలు పరిష్కరించాలి: కలెక్టరు విజయక్రిష్ణన్

**అనకాపల్లి, మే 26, ప్రభాతవార్త**

ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు నిర్ణిత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, పత్యేక డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మీ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. అదే విధంగా డివిజన్, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే



పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పక హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి గడువులోపల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజినీ, జిల్లా అబ్కారి శాఖ అధికారి వి.సుదీర్, జిల్లా సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్ వెంకటరమణ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుండి దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ

- వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే సరుకులు పంపిణీ
- జిల్లా సరఫరాల అధికారి కెవిఎల్ఎన్ మూర్తి

**అనకాపల్లి మే 26, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ 1వ తేదీ నుండి నిత్యవసర సరుకులు చౌక ధరల దుకాణాల ద్వారానే పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా పంపిణీ అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి తెలిపారు. సోమవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుండి చౌక ధరల దుకాణాల వద్దనే నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. మొబైల్ వాహనాల ద్వారా ఇంటింటికి సరుకులు పంపిణీ ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని అన్నారు.



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో గల 1069 చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒకటో తేదీ నుండి 15వ తేదీన లోపల కుటుంబంలోని ఎవరైనా వెళ్లి సరుకులు పొందవచ్చునని తెలియజేశారు. చౌక ధరల దుకాణాలు ఉదయం 8 నుండి 12 గంటలు వరకు మరియు మధ్యాహ్నం 4 నుండి 8 గంటల వరకు పనిచేస్తాయని, ఆ సమయంలో లబ్ధిదారులు సరుకులు తీసుకోవాలని తెలిపారు. 65 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు మరియు విభిన్న ప్రతిభావంతులకు 5వ తేదీ వరకు మధ్యాహ్నం 12 నుండి 4 గంటల సమయంలో వారి ఇంటి వద్దకే సరుకులు అందజేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు రాష్ట్రంలో ఏ చౌక ధరల దుకాణం నుంచైనా వారి సరుకులు పొందవచ్చునని తెలిపారు. రేషన్ కార్డులు మార్పులు చేర్పులు మొదలైన ఏడు అంశాలకు సంబంధించి సేవలను అందించడం జరుగుతుందని, ఇప్పటివరకు 21వేల దరఖాస్తులు అందాయని, వాటిని నిర్దిష్ట గడువు 21 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించండి

**మాకవరపాలెం మే 26 ప్రభాతవార్త**

విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వలన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని శెట్టిపాలెం ప్రభుత్వ పాఠశాల పరిధిలోని విద్యార్థులు తల్లిదండ్రులకు ఇళ్లకు ఉపాధ్యాయులతో కలిసి వెళ్లి ప్రభుత్వ పాఠశాల పనితీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు నేరుగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ఉపాధ్యాయుల పనితీరు పరిశీలించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అంతేకాకుండా శెట్టిపాలెం గ్రామంలో ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తూ విద్యార్థులకు అవసరమైన పూర్తిస్థాయి తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ పెద్దలుగా తమ వంతు పూర్తి సహకారంతో పాటు బాధ్యత తీసుకుంటున్నట్లు నాయుడు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల ఆశయాలు కనుగుణంగా విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల సిద్ధంగా ఉన్నారని,



అనవసరంగా వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవడం వృధా అనే విషయం ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. శెట్టిపాలెం అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో ఉపాధ్యాయులు గంగరాజు, దేవితోపాటు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా గ్రామ పెద్దల సహకారంతో విద్యావాలంటీలను నియమించిన విషయం ప్రతిఒక్కరూ గమనించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామునాయుడుతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# డొంకాడ దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- దళిత సంఘాలు ధర్నా

**అనకాపల్లి, మే 26, ప్రభాతవార్త**

డొంకాడ దళితులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని దళిత సంఘాలు సోమవారం జిల్లా కలెక్టర్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి, జిల్లా ఎస్పీ కి వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డొంకాడ దళితులు పై దాడి జరిగి తొమ్మిది రోజులు అవుతున్న నేటికి నిందుతులను అరెస్టు చేయకపోవడం అన్యాయం అన్నారు, దాడికి గురైన బాదితులు ఇచ్చిన పిర్యాదు కు తగ్గట్టుగా ఎఫ్ ఐ ఆర్ లో సెక్షన్లు నమోదు చేయకుండా దోషలను కాపాడే విధంగా ఎఫ్ఐఆర్లో బెయిలబుల్ సెక్షన్లు వేయడం జరిగిందని ఇలా అయితే బాధితులకు న్యాయం ఎలా జరుగుతుందని ఆవేదన చెందారు. దాడి జరిగిన రోజు నుండి దళితులు పనులు కు వెళ్ళడానికి అవకాశం లేక ఆదాయం లేక పస్తులతో జీవిస్తున్నారని, వెంటనే ప్రభుత్వం దళితులకు బియ్యం, నిత్యావసర వస్తువుల ఇచ్చి ఆదుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ పూర్తి సమాచారం వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దళితులు పై దాడి జరిగిన దాడిని నిష్పక్షపాతంగా విచారణ చేపడతామని, వాస్తవాలు ఆదారం గా తదుపరి చర్యలు చేపడతామని, గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేస్తామని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి సిద్దార్థ, రాజు బాబు,బి.వెంకట రమణ, ఎం.అప్పలరాజు, చిరంజీవి,లోవరాజు, దొరబాబు, రాము, అప్పారావు, కన్నారావు,శివ, ఆనందరావు, స్వర్ణ రాజు, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**ఎలమంచిలి, మే 26, ప్రభాతవార్త**



గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదం లో ఒక వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ ఎస్సై సావిత్రి తెలిపారు. పట్టణ ఎస్ఐ సావిత్రి తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం రాత్రి ఎడ్ల అప్పలస్వామి(37) ఎలమంచిలి పట్టణంలో ఎలక్ట్రికల్ షాపులో పనిచేస్తూ పని ముగించుకుని తిరిగి అత్తవారింటికి పెద్దపల్లి వెళ్లడానికి జాతీయ రహదారి పై నడుచుకుంటూ వెళ్తూ రోడ్డు దాటుతుండగా తుని వైపు నుండి అనకాపల్లి వైపు వెళ్ళు గుర్తుతెలియని వాహనం ఆ వ్యక్తిని ఢీకొండంతో అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండిని కలిసిన డైరెక్టర్ "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలాని సమూన్ లను సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ తో కలిసి కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు సోమవారం విజయవాడ తన చాంబర్లో మర్యాదపూర్వకంగా చైర్మన్ తోట సుధీర్ తో కలిసి కలిశారు. పలు విషయాలపై చర్చించారు.

## యోగేంద్ర యోగపై సమావేశం

**ఎలమంచిలి, మే 26, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో యోగాంధ్ర యోగ ప్రత్యేకంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా వచ్చేనెల 21న ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని రెండు కోట్ల మందితో యోగా కార్యక్రమం నిర్వహించుటకు విశాఖపట్నంలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఈనెల 27 అనగా నేటి నుండి పట్టణంలోని మాస్టర్ ట్రైనీలతో 200 మందికి ట్రైనింగ్ ఇవ్వడం ప్రతి ట్రైనీ ఒక 50 మంది నాలుగు యోగా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని 26 తేదీ నుండి వచ్చే నెల 8వ తారీకు వరకు ఎలమంచిలి పట్టణంలో ఔత్సాహితులతో సచివాలయ పరిధిలో 26 నుండి 30 వ తారీకు వరకు వచ్చే నెల రెండు నుండి ఏడో తారీఖు వరకు యోగ పై వ్యాసరచన ,ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం, పాటలు, పెయింటింగ్స్, స్కిల్ అండ్ రోల్ ప్లే, క్విజ్, స్లోగన్లు కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలమంచిలి పట్టణ ప్రజలు యోగా కార్యక్రమంలో హాజరు కావలసిందిగా కమిషనర్ ప్రసాద్ రాజు ప్రకటనలో తెలియజేశారు.




# గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట

*- జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు*

*జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్*

**పాడేరు,మే26, ప్రభాతవార్త**

జిల్లాలోని గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పెద్దపీట వేస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులు, 22 మండలాల ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గిరిజన దర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్2025 పథకం పక్కాగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో నిర్వహిస్తున్నకార్యక్రమంపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. గిరిజనులకు ఆధార్, ఆయుష్మాన్ భారత్, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్, జన్ ధన్ ఖాతాలు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అటవీ హక్కులు, వన్ ధన్, హౌసింగ్, రహదారులు తదితర పథకాలపై పూర్తి అవగాహన్ కల్పించాలన్నారు. వ్యక్తిగత పథకాల పంపిణీలో అంతరాలు ఉన్న పివిటిజి నివాసాలు, గిరిజన గ్రామాలను గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా గ్రామ స్థాయి అవగాహనలో సంతృప్త శిబిరాలు నిర్వహించాలని, ఆరోగ్యం, ఆహారం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, వ్యవసాయం మరియు రెవెన్యూ వంటి విభాగాల ద్వారా గిరిజనులకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించి అర్హులందరూ వాటి లబ్దిని పొందే విధంగా చైతన్య పరచాలని సూచించారు. ఆధార్, ఈ కే వై సీ మరియు డాక్యుమెంటేషన్ సంబంధిత సేవల



కోసం స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. గ్రామ, మండలాల వారీగా సూక్ష్మ ప్రణాళికలు సిద్ధం చేసి రియల్ టైం లో లబ్ది పొందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే. పద్మలత, ఎస్డిసి ఎంవిఎస్ లోకేశ్వర రావు, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు ఎస్బిఎస్ నంద్, ఎ రమేష్ కుమార్ రావు, కె. అప్పారావు, ఐసిడిఎస్, డ్వామా పిడిలు ఎన్ సూర్య లక్ష్మీ, డివి విద్యాసాగర్, జిల్లా విధ్యాశాఖాదికారి పి. బ్రహ్మాజీ రావు, సిపిఒ ఎస్ఎస్ఆర్ కే పట్నాయిక్, డిపిఓ లవ రాజు, జిఎస్ డబ్ల్యుఎస్ నోడల్ అధికారి పిఎస్ కుమార్, వర్చువల్ విధానంలో మూడు ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు డా. ఎంజె అభిషేక్ గౌడ, కే. సింహాచలం, అపూర్వ భరత్, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంధాలయంలో కేరమ్స్ పోటీలు పోటీలు

**డుంబ్రిగుడ రూరల్, మే26, ప్రభాతవార్త**



మండలం లోని శాఖ గ్రంధాలయం లో విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం శాఖ గ్రంధాలయ అధికారిని శెట్టి సునీత ద్వారా కేరమ్స్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థు లకు ఇటువంటి పోటీలో పాల్గొంటే మంచి నైపుణ్యత కలుగుతుందని ఆమె అన్నారు. సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచిం చారు.కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మేము సైతం.. కడప మహానాడుకు

**కొయ్యూరు మే 26 ప్రభాతవార్త**




మేము సైతం కడప మహానాడుకు అంటూ మండలం నుండి పలువురు తెలుగు తమ్ముళ్లు కడప బయలుదేరి వెళ్లారు. జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ నేతృత్వంలో జిల్లా ఎస్టీసెల్ మాజీ ప్రెసిడెంట్ లోతా బీమరాజు, మాజీ ఎంపీటీసీ బేరా సత్యనారాయణ, జీకే వీధి మండల సెక్రటరీ ఎం. నూకరాజు, కొయ్యూరు సర్పంచ్ ఎం బాలరాజు తదితరులు బయలుదేరి వెళ్ళగా, ప్రత్యేక బస్సులో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు నేతృత్వంలో పలువురు తెలుగు తమ్ముళ్లు మహానాడుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నేతలు స్థానిక సమస్యలను గుర్తించి, మహానాడులో విన్నవించేందుకు సిద్ధమై వెళ్లారు.

## మహానాడుకు తరలి వెళ్ళిన టిడిపి శ్రేణులు

**పాడేరు, మే 26, ప్రభాతవార్త**




యుగపురుషుడు పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గొప్ప మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా పండగ వాతావరణం లో మహానాడు జరుపు కునేందుకు ఈ నెల 27,28,29 తేదీల్లోకడపలో జరగనున్న మహానాడు కు పాడేరు ఆర్టీసీ బస్సులు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సోమవారం తరలి వెళ్లారు.కడప లో జరగనున్న టిడిపి మహానాడుకు వెళ్తున్న బస్సుకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి,సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. పాడేరు నియోజకవర్గం నుంచి 150 మంది కార్యకర్తలు, నాయకులు బస్సులో తరలి వెళ్లారు.బస్సులో కడప మహానాడుకు తరలి వెళ్ళిన వారిలో టిడిపి అరుకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగ పూజారి శివకుమార్, పాడేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దప్పోడి వెంకటరమణ (బుజ్జి) పాడేరు నియోజకవర్గం ఐటిడిపి ఇన్చార్జ్ బుద్ధ జ్యోతి కిరణ్, పాడేరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రొబ్బి రాము, పాడేరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కూడి రామనాయుడు, మండ పాడేరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు అధ్యక్షులు పారిజాతం, పాడేరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాగేరి అప్పలకొండ, లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ,బూత్ కన్వీనర్ రాజేష్ బాబు, రవి, వెంకటేశ్వర్లు సింహాచలం, బుజ్జన్న కొండబాబు తదితరులు ఉన్నారు.

## నాటు సారా రహిత గ్రామంగా అసరాడ

**- ఎక్సైజ్ సీఐ జె. కూర్మారావు**

**చింతపల్లి, మే 26, ప్రభాతవార్త**




నాటు సారా అమ్మిన తయారుచేసిన ఆంధ్ర ప్రదేశ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎక్సైజ్ సీఐ జే. కూర్మారావ్ అన్నారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా సోమవారం జీకే వీధి మండలంలో అసరాడ గ్రామంలో ఏర్పాటు చేసినా నాటు సార వ్యతిరేక సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారుచేసిన, అమ్మిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ను నాటు సారా రహి తంగ తయారు చేసేందుకు ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. నాటు సారా కు సంబంధించి ఫిర్యాదుల కొరకు 14405 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని కోరారు. తహసిల్దార్, డ్వాక్రా మహిళలు, యువకులు గ్రామ ప్రతినిధులు పెద్దల సమక్షంలో కలిసి అసరాడ గ్రామమును సారా రహిత గ్రామంగా నిర్ణయించి ప్రకటించామన్నారు. అలాగే కొంతమంది ఆసక్తి గల వ్యక్తులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సంకల్పించి ఆసరాల గ్రామమును నాటు సారా రహిత గ్రామంగా డిక్లేర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జికె వీధి ఎస్సై అప్పలసూరి, డిప్యూటీ తాసిల్దార్ జి సత్యనారాయణ, వీఆర్వో కృష్ణారావు,సర్పంచ్ బి లక్ష్మీ, ఎక్సైజ్ ఎస్ఐ ఎన్ రాంబాబు, కానిస్టేబుల్ కే రమేష్, ఆర్డి నాయుడు, డి రవితేజ, జి చంద్రరావు, జి శివ,శాంతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతపల్లి గిరిజన సహకార సంస్థ మేనేజర్గా చల్లంగి సుగునాదం

**చింతపల్లి మే 26 ప్రభాతవార్త**



స్థానిక గిరిజన సహకార సంస్థ బ్రాంచి మేనేజర్ గా చల్లంగి సుగునాదం నియమితులయ్యారు. చింతపల్లి బ్రాంచ్ మేనేజర్ పోస్ట్ గత కొంతకాలంగా ఖాళీగా ఉంది. దీంతో డిఎం పి. దేవరాజు అదనపు బాధ్యతలను నిర్వహించేవారు. కాగా తాజా బదిలీల్లో సీనియర్ అసిస్టెంట్ క్యాడర్లో పాడేరు డివిజనల్ మేనేజర్ కార్యాలయం లో అకౌంటెంట్గా విధులు నిర్వహిస్తున్న చల్లంగి సుగునాదముని చింతపల్లి బ్రాంచి మేనేజర్ గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు సోమవారం బ్రాంచి మేనేజర్ గా సుగునాదం బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరిన నూతన మేనేజర్ కి ఎమ్మెల్యే గోదాము ఇన్చార్జి రమణమూర్తి, గ్యాస్ గోదాము ఇన్చార్జి ఎల్ .రమణమూర్తి, సీనియర్ సేల్స్ మెన్ శెట్టి చిన్నబ్బాయి, డీఈవో భారతి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

## నేడు యోగాంధ్ర ర్యాలీ

**పాడేరు, మే 26, ప్రభాతవార్త**

యోగాంధ్రలో కార్యక్రమంలో భాగంగా ఐటిడిఎ కార్యాలయంలో ఉన్న అన్ని శాఖల అధికారులు,సిబ్బంది, విద్యార్థులు, ఎస్హెచ్జి సభ్యులతో ఈ నెల 27వ తేదీ మంగళవారం యోగాంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ ఇంచార్జ్ పిఒ, సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ తెలిపారు. ఈ ర్యాలీ ఉదయం 09.00 గంటలకు ఐటిడిఎ వద్ద ప్రారంభమై అంబేద్కర్ కూడలి వరకు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే. పద్మలత, ఎస్డిసి ఎంవిఎస్ లోకేశ్వర రావు, ఎపిసి స్వామి నాయుడు, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు ఎస్బిఎస్ నంద్, ఎ రమేష్ కుమార్రావు, కె. అప్పారావు, ఐసిడిఎస్, డ్వామా పిడిలు ఎన్ సూర్య లక్ష్మీ, డివి విద్యాసాగర్, జిల్లా విధ్యాశాఖాదికారి పి. బ్రహ్మజీ రావు, సిపిఒ ఎస్ఎస్ఆర్ కే పట్నాయిక్, డిపిఓ లవరాజు, జిఎస్ డబ్ల్యుఎస్ నోడల్ అధికారి పిఎస్ కుమార్, వర్చువల్ విధానంలో మూడు ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు డా. ఎంజె అభిషేక్ గౌడ, కే. సింహాచలం, అపూర్వ భరత్, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

### ఏడు కోట్ల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో

# బాబుసాల పంచాయితీలో తారురోడ్లు మంజూరు

**- శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన స్థానిక సర్పంచ్ మఠం. బంగారమ్మ**

**- రోడ్లు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్, పంచాయతీ ప్రజల**

**ముచంగిపుట్టు, మే 26, ప్రభాతవార్త**



మండలంలో బాబుశాల పంచాయతీలో పలు గ్రామాలకు రోడ్డు సదుపాయం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా సరైన రోడ్డు సదుపాయం లేక అత్యవసర పరిస్థితులలో వర్షాకాలం వచ్చిందంటే రోడ్డు అంత చిత్తడిగా మారి వాహనాలు తిరగలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో స్థానిక సర్పంచ్ మఠం బంగారమ్మ, పంచాయతీ ప్రజలు గతంలో అనేక సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు రోడ్ల విషయమై తమ గోడును వెలబుచ్చారు. దీంతో ఎట్టకేలకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు ఏడు లక్షలు మంజూరు కావడంతో స్థానిక సర్పంచ్ మఠం బంగారమ్మ సోమవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. మంజూరైన ఏడు కోట్ల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో బాబుశాల ప్రధాన రహదారి నుండి సిరగంపట్టు ప్రధాన రహదారి వరకు ఒక కిలోమీటర్, సిరగం పుట్టు ప్రధాన రహదారి నుండి జడిగూడ వరకు కిలోమీటర్ నర, బాబుశాల ప్రధాన రహదారి నుండి బొండాపుట్టు గ్రామం వరకు నాలుగు కిలోమీటర్లు, కొత్తపుట్టు గ్రామం నుండి కుమడ ప్రధాన రహదారి వరకు కిలోమీటర్ నర తారు రోడ్లు వేయనున్నారు. ఏడు కోట్ల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో 8 కిలోమీటర్లు పంచాయతీలో రోడ్లు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి పంచాయతీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మఠం మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు ఏడు లక్షలతో పంచాయితీలో పలు గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. తన హయాంలో రోడ్డు లేని అన్ని గ్రామాలకు రోడ్లు మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. మంజూరైన రోడ్లు ఏడాదిలోపే పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత మఠం రాజేంద్రప్రసాద్, మినుముల అప్పారావు, ఉపసర్పంచ్ గణపతి, వార్డు మెంబర్లు పితంబరం, విజయ్ కుమార్, పీసా కమిటీ సభ్యుడు సుందర్ రావు, ఈశ్వరరావు, జలంధర్, పంచాయతీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 6న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**- ఎంపీడీవో జీడివి ప్రసాదరావు వెల్లడి**

**కొయ్యూరు మే 26 ప్రభాతవార్త**




వచ్చే నెల జూన్ 6న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు బడుగు రమేష్ బాబు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్న ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని అందరూ ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు.

# రెండు బైక్‌లు ఢీ.. ఒకరు మృతి

**రాజవొమ్మంగి, మే 26, ప్రభాతవార్త**





రాజవొమ్మంగి మండలం ఏ.బి కాలనీ కొమరాపురం గ్రామాలు మధ్య సోమవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో రెండు బైక్ లు డీ కొనగా చికిలింత గ్రామానికి చెందిన పాకల లోవరాజు ప్రమాద ప్రాంతంలో మరణించారు. జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జడ్డంగి గ్రామం నుండి పాత్రికేయుడు ముదుసు విజయ్ కుమార్ తన పిన్నిని వాతంగి గ్రామానికి మోటార్ బైక్ పై తీసుకొని వెళ్లి తిరిగి జడ్డంగి వైపు వస్తున్నాడు. జడ్డంగి గ్రామం నుండి చికిలింత గ్రామానికి మోటార్ బైక్ పై చికిలింతకు చెందిన పాకల లోవరాజు, కొచ్చా వీర్రాజు వెళుతున్నారు. ఏ. బి. కాలనీ.. కొమరాపురం మధ్య రెండు బైక్ లు డీ కొన్నాయి. పాకాల లోవరాజు మరణించారు. తీవ్రగాయాలు. అయిన విజయ్ కుమార్, కొచ్చా లోవరాజు లను జడ్డంగి పి. హెచ్.సికి జడ్డంగి అంబులెన్సులో తరలించారు. విజయ్ కుమార్ రెండు కళ్ల పైభాగం, దంతాలు, కుడి చేయికి గాయాలు అయ్యాయి. వీర్రాజు కూడా తలవెనుక భాగం కన్ను,కాళ్ళు బాగాలు గాయాలు కాగా జడ్డంగి పి. హెచ్.సి డా నాగార్జున, స్టాఫ్ నర్స్ సత్యవేణి ప్రాథమిక చికిత్స చేసి ఏలేశ్వరం రిఫర్ చేయగా 108 వాహనంలో తరలించారు. మృతుడు లోవరాజు మృతదేహాన్ని ప్రమాదప్రాంతం నుండి జడ్డంగి అంబులెన్సు ద్వారా అడ్డతీగల పోస్ట్‌మార్టమ్‌కు తరలించినట్లు ఎస్.ఐ అన్నారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ చిన్నబాబు వివరించారు. ప్రమాద వివరాలను కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి నమోదు చేశారు. జడ్డంగి పి. హెచ్. సి లో ప్రమాద బాదితులను వైస్సార్సీపీ మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీ కృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు బారంగి అనుదీప్, ఉపాధ్యాయులు దూడ సాంబయ్య, యువకులు పరామర్శించారు.



## అంతర్జాతీయ యోగ దినోత్సవంపై అవగాహన సదస్సు

**కొయ్యూరు మే 26 ప్రభాతవార్త**



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు (మే 21 నుంచి జూన్ 21 వరకు)ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.సుధ సోమవారం యోగ దినోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన రోజువారి జీవితంలో యోగ ఒక భాగం అవ్వాలి అని వివరించారు. వైస్ ప్రిన్సిపల్ డా. వికెటి మహాలక్ష్మి మాట్లాడుతూ యోగాలో ఉన్న ఆసనాలపై అవగాహన కల్పించారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు కళాశాల విద్యార్థునులు పాల్గొన్నారు.

### చింతపల్లి డిగ్రీ కళాశాలలో

# అంతర్జాతీయ యోగాపై అవగాహన కార్యక్రమం

*- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి*

**చింతపల్లి, మే 26, ప్రభాతవార్త**



చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క ప్రాధాన్యతపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాసనాలు వలన విద్యార్థిని విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యం పెంచుకోవడం, మరియు ఏకాగ్రతను పెంపొందించుకోవడం జరుగుతుందని ఆమె సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 న పురస్కరించుకొని ముందుగానే వివిధ అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని వాలంటీర్లు మీ యొక్క గ్రామాల్లో కూడా యోగా యొక్క ప్రాముఖ్యతను గూర్చి తెలియజేయాలని ఆమె కోరారు. యోగాసనాలు అలవాటు చేసుకోవడం వలన మరియు ప్రతిరోజు ఒక గంట సమయం యోగా కొరకు కేటాయించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆమె అన్నారు. ఒక భూమికి యోగ ఒక ఆరోగ్యం అనే నినాదంతో అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించబడుతుందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస పాత్రుడు మరియు ఎన్ఎస్ఎస్ పిఓ వి. ఈశ్వరరావు ,కే .రవీంద్రబాబు ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**చింతపల్లి మే 26 ప్రభాతవార్త**



చింతపల్లి మండలంలోని, చౌడుపల్లి పంచాయితీ బయలు కించంగి గ్రామంలో నడిచి వెళుతున్న ఓ వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో బాటసారి తో పాటు వాహనం నడుపుతున్న వ్యక్తి తీవ్రంగా గాయ పడ్డారు. స్థానికుల కథనం ప్రకారం బయలుకించంగి గ్రామానికి చెందిన ఆదివాసి ప్రభావిత పదం చర్చి పాస్టర్ తాంగుల బొజ్జన్న దొర చింతపల్లి నుంచి ఆటోలో బయలు కించంగి గ్రామానికి వచ్చాడు. ఆటో దిగి గృహానికి నడిచి వెళుతున్నాడు.అదే సమయంలో పెదబయలు మండలం గుండాల గరువు గ్రామానికి చెందిన బాబు రావు ద్విచక్ర వాహనంలో చెరుకుంపాకలు వెళుతున్నాడు. ఆటో ప్రక్కన నడుస్తున్న పాస్టర్ ని వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం బలంగా ఢీకొంది.ఈ ఘటనలో పాస్టర్ బొజ్జన్న దొర కాలు విరిగిపోయింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న బాబురావుతలకు బలమైన గాయమైంది.గాయపడిన ఇద్దరినీ స్థానికులు చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్ కు తరలించారు.

# జీడిపప్పు తయారీపై మహిళలకు శిక్షణ

**రాజవొమ్మంగి, మే 26, ప్రభాతవార్త**

జీడి పిక్కలు నుండి పప్పును వేరు చేసి ప్యాకింగ్ చేసి పద్ధతిపై వన్ దన్ వికాస కేంద్రాల సభ్యులు రంపచోడవరం కె. వి. కె లో 26, 27 తేదీలు రెండు రోజులు శిక్షణకు మండలానికి చెందిన 40 మంది వి. డి. వి. కె. సభ్యులు, సీసీ సుధాకర్ వెళ్లారన్నారు. ఐ. టి డి. ఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహచలం సహాకారంతో ఈ శిక్షణ పొందుతున్నట్లు రాజవొమ్మంగి వెలుగు ఏ. పి. యం. రామాంజనేయులు వెల్లడించారు. రెండు రోజులు శిక్షణ లో జీడిపిక్కలను గ్రేడింగ్ చేసి బోయల్డ్ చేయడం, మిషన్ ద్వారా కట్ చేసి పప్పును వేరు చేయడం, ప్యాకింగ్ వంటి ఐదు పద్ధతులను జీవనోపాదుల యాంకర్ పర్సన్ ఉదయ్ మహిళలకు వివరించారు. జీడి పిక్కల నుండి పప్పును వేరుచేసిన తరువాత తొక్కలు, పప్పు పైభాగంలో వచ్చే పొట్టుకు అమ్మి అదాయాన్ని పొందవచ్చునని ఉదయ్ మహిళలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిపియం పరమేష్, యాంకర్ పర్సన్ ఉదయ్, సీసీ సుధాకర్, మహిళలు, పురుషులు పాల్గొన్నారు





## ప్రతి మండలం నుండి కనీసం

# 20 వేలమంది యోగాలో భాగస్వామ్యం కావాలి

***- రిజిస్ట్రేషన్లు త్వరగా నమోదు చేయించండి***

***- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్***

**పాడేరు, మే 26, ప్రభాతవార్త**

జిల్లాలోని ప్రతి మండలం నుండి కనీసం 20 వేల మంది యోగ సాధనలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులు, 22 మండలాల ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలం నుండి రెండు వందల మంది శిక్షకులు రిజిస్ట్రేషన్ కావాలని, యోగ అభ్యాసకులను గుర్తించి వారిని ట్రైనర్లుగా నమోదు చేయాలని సూచించారు. మాస్టర్ ట్రైనీలకు నేటితో శిక్షణ ముగిసినందున ఆయా మాస్టర్ ట్రైనీలు మంగళవారం నుండి ట్రైనీలకు శిక్షణ అందించాలన్నారు. ఐతే 3,168 మంది ట్రైనీలు అవసరం కాగా ఇప్పటివరకు 2,468 మంది మాత్రమె నమోదు అయ్యారని, మిగిలిన వారిని గుర్తించి రేపు ఉదయానికి నమోదు చేయించి శిక్షణ ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా 4,32,545 మంది ప్రజల భాగస్వామ్యం నిర్దేశించగా ఇప్పటివరకు 36,532 మంది మాత్రమె నమోదు అయ్యారని సచివాలయ సిబ్బంది, ఆశాలు, ఎఎన్ఎంలు డోర్ డోర్ సందర్శనలో ప్రజలతో పార్టిసిపేషన్ నమోదు చేయించాలని ఆదేశించారు. ప్రతి జిల్లా నుండి ఒక్కొక్క దీంతో యోగాభ్యాసనకు ప్రభుత్వం ఆదేశించిందని, అందులో భాగంగా జిల్లా నుండి ఐదు వేల మంది గిరిజనులతో జూన్ 04 వ తేదీన యోగ సాధన చేయాల్సి ఉన్నందున అందుకు అవసరమైన ప్రాంతాన్ని గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పర్యాటక యోగాలో భాగంగా నాలుగు రోజులు బొర్రా, చాపరాయి, మారేడుమిల్లి, అరకు పర్యాటక ప్రాంతాలలో యోగా ఏర్పాట్లు చేయాలన్నారు. సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మే 26 నుండి 30 వరకు, మండల స్థాయిలో జూన్ 02 నుండి 07 వరకు, జిల్లా స్థాయిలో జూన్ 09 నుండి 14 వరకు యోగా పోటీలు



నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పోటీలలో యోగ సాధన, సూర్య నమస్కారాలు, యోగ ఫోటోగ్రఫి, యోగ షార్ట్ ఫిలిం, యోగ పెయింటింగ్, యోగ క్విజ్, యోగ స్కిట్స్, యోగ సాంగ్స్, యోగ డాన్స్ తదితర అంశాలు ఉండాలన్నారు. అదేవిధంగా జూన్ 16 నుండి 18 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే. పద్మలత, ఎస్డిసి ఎంవిఎస్ లోకేశ్వర రావు, ఎపిసి స్వామి నాయుడు, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు ఎస్బిఎస్ నంద్, ఎ రమేష్ కుమార్ రావు, కె. అప్పారావు, ఐసిడిఎస్, డ్వామా పిడిలు ఎన్ సూర్య లక్ష్మి, డివి విద్యాసాగర్, జిల్లా విధ్యాశాఖాదికారి పి. బ్రహ్మాజీ రావు, సిపిఓ ఎస్ఎస్ఆర్ కే పట్నాయిక్, డిపిఓ లవ రాజు, జిఎస్ డబ్ల్యుఎస్ నోడల్ అధికారి పిఎస్ కుమార్, వర్చువల్ విధానంలో మూడు ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు డా. ఎంజె అభిషేక్ గౌడ, కే. సింహాచలం, అపూర్వ భరత్, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి నేతలు

**రాజవొమ్మంగి, మే 26, ప్రభాతవార్త**




మూడు రోజులు పాటు కడప లో జరిగే మహానాడు రాజవొమ్మంగి నుండి బస్సుల్లో టిడిపి. శ్రేణులు తరలి వెళ్లారు. రాజవొమ్మంగి మండల కేంద్రంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, గణజాల తాతారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు బారంగి అనుదీప్, మరిచర్ల శ్రీనివాస్, మదేరు అనకట్ట చైర్మన్ కాళ్ళకూరి సుందరం, ముప్పన మోహన్, అద్దేపల్లి చిన్న, కోపూరి రత్నం భారీగా పార్టీ శ్రేణులు తరలివెళ్లారు.




## పాడి రైతులకు 50శాతం రాయితీపై సమీకృత మిశ్రమ దాన అందజేత

**కసింకోట, మే 26, ప్రభాతవార్త**

సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తేగాడ గ్రామంలో గల రైతులకు సమీకృత మిశ్రమ దాన అందజేశారు. 50 కేజీలు బస్తా ధర 1110 రూపాయలు కాగా, 50 రైతు పై555 రూపాయలకు మిశ్రమ దాన రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికార కూటమి నాయకులు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వుగ్గిన రమణమూర్తి, కర్రీ వెంకట సత్యనారాయణ, తేగడం మాజీ సర్పంచ్ శ్రీరెడ్డి సూర్యనారాయణ, మాజీ ఎంపిటిసి అద్దేపల్లి బాబురావు, పరవాడపాలెం సర్పంచ్ బలిజ ముసీలి నాయుడు, రావి చంటి, మండల పశు వైద్య శాఖ అధికారి ఆల్ఫాన్సా జార్జ్ తదితరులు పాల్గొన్నారు.



# గింజాలలకు ఘన సత్కారం





**నక్కపల్లి, ప్రభాతవార్త**

టిడిపి మండల శాఖ అధ్యక్షులుగా ఎంపికైన మాజీ సర్పంచ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావులను ఆ గ్రామ టిడిపి శ్రేణులు గజమాలతో సత్కరించారు. హోం మంత్రి అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత రుణం తీర్చుకోలేనని అన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు ,పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ లతోపాటు మండలం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏ నమ్మకంతోనైతే పార్టీ అధ్యక్ష పదవి అప్పచెప్పారో ఆ నమ్మకంతో మండలంలో పార్టీ గ్రామ గ్రామాన విస్తరించినట్లు పనిచేస్తానని చెప్పారు. సందర్భంగా గ్రామంలో ఉన్న పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. డిఎల్ పురం గ్రామ ప్రజలు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు జీవితాంతం రుణపడి ఉంటారని, మాజీ డైరెక్టర్ గింజాల శ్రీనివాసరావు, ఎంపీటీసీ కొండ్రకాసులు, విశ్రాంతి ఉపాధ్యాయులు బుద్ధరాజు దశరథరాజు, బిజెపి నాయకురాలు బి. నాగమణి, విశ్రాంతి పోస్ట్మాస్టర్ సుబ్బరాజు, మత్స్య కార నాయకుడు గరికిన సింహాద్రి, వి. సూర్యనారాయణరాజు, అయినంపూడి సుబ్బరాజు, ఏడిద సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు గింజల తాతలు, లతోపాటు గ్రామానికి చెందిన వీఆర్పీలు, డ్వాక్రా సంఘాలు సత్కరించారు.



## కొప్పిశెట్టిని సత్కరించిన మత్స్యకార నాయకులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ గా కొప్పిశెట్టి వెంకటేష్ ని ఎంపిక చేస్తూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రకటించిన ప్రకటనను స్వాగతిస్తూ మండలంలోని పలువురు మత్స్యకారులు ఘనంగా సత్కరించారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్న కొప్పిశెట్టి వెంకటేష్ లాంటి వ్యక్తికి ఇటువంటి గొప్ప బాధ్యతలు అప్ప చెప్పడం నక్కపల్లి మండలానికి మరింత బలం చేకూరిందని ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు, జిల్లా నాయకులు గోసల చిన్న తాతారావు లతోపాటు పిక్కి కొర్లయ్య ,బొందిదేవుడు తోపాటు పలువురు మత్స్యకారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహానాడుకు తరలివెళ్ళిన తెలుగు తమ్ముళ్లు

**ఎలమంచిలి, మే 26, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ఆధ్వర్యంలో నేటి నుండి కడపలో జరుగు మహానాడు మీటింగ్ కు తరలి వెళ్లారు. పప్పల చలపతిరావు తో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు, అచ్చుతాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తులసీరామ్, మొలజంప మాజీ సర్పంచ్ వేగి రాము, వెంకటరావు, రమణ బాబు, దేవర శీను, సోమలింగపాలెం చెందిన కొరిబిల్లి సత్యనారాయణ తరలి వెళ్లారు. తెలుగుదేశం ఎలమంచిలి పట్టణ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ (నానాజీ) ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి చెందిన బాబురావు, ఐ టి డి ఇంచార్జ్ పి రామకృష్ణ, దుప్పట్ల శంకర్రావు, మాజీ సర్పంచ్ కాకర దేవుడు మహానాడు మూడు రోజుల పండుగకు బయలుదేరి వెళ్లారు.



## నకిలీ పురుగు మందులు విత్తనాలు అరికట్టాలి

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**

**చోడవరం, మే 26, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జిల్లాలో నకిలీ పురుగు మందులు విత్తనాలు రైతులకు అమ్మడం వల్ల రైతులు పూర్తిగా నష్టపోతున్నారని మన జిల్లా రైతు సంఘం పేర్కొంది. ప్రభుత్వం రైతులకు 90 సబ్సిడీ పైన పురుగుమందులు. విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా రైతు సంఘం కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ నకిలీ పురుగు మందులు విత్తనాలు అమ్మే వ్యాపారస్తులపైన చర్యలు చేపట్టి కఠినమైన క్రిమినల్ కేసులు పెట్టాలని, ఏదైతే గతంలో ఉన్న చట్టాన్ని మార్చి నకిలీ పురుగు మందులు విత్తనాలు అమ్మే వ్యాపారుల పైన పి.డి .యాక్ట అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కష్టపడి పండించి పంట చేతికి వస్తాదని ఆశ ఆనందంతో ఉంటున్న నేపథ్యంలో కల్తీ విత్తనాలు పురుగు మందుల వల్ల పూర్తిగా రైతులు నష్టపోతా ఉన్నారు ఆర్థికంగా నష్టపోవడం వలన వడ్డీలు కట్టలేక పెట్టుబడి పెట్టిన రైతులు ఆత్మహత్యలు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం అగ్రికల్చర్అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి కల్తీ పురుగుమందులు విత్తనాలు అమ్మే వ్యాపారుల పైన పిడి యాక్ట్ అమలుచేసి కఠినమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ మేరకు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చోడవరం రైతు భరోసా కేంద్రం వద్ద నిరసన తెలియజేసి అగ్రికల్చర్ అధికారి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పత్తి సత్తిబాబు సింగంపల్లి దేవుడు జోగా శంకర్రావు రైతులు పాల్గొన్నారు

## మహానాడుకు తరలి వెళ్లిన పసుపుదళం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కడప జిల్లా కేంద్రంగా ఈనెల 27, 28 తేదీల్లో జరిగే టిడిపి మహానాడులో పాల్గొనేందుకు నక్కపల్లి మండలం నుంచి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు పర్యవేక్షణలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ప్రత్యేక బస్సులో సోమవారం తరలి వెళ్లారు. నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ జెండా ఊపి బయలుదేరారు. జిల్లా, మండల పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, వైబోయిన వెంకటరమణ తోపాటు గోసల చిన్న తాతారావు, గుణగాల రామకృష్ణ, గింజల శ్రీనివాసరావు, పెదపూడి శంకర్రావు ,సూరకాసుల పెద్ద గోవిందు, ఎరిపిల్లి అప్పల రాజు, ఏడిద సత్యనారాయణ, గుడారు, బోడపాటి శ్రీను తదితరులు ఉన్నారు.

## బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**కసింకోట, మే 26, ప్రభాతవార్త**



మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2004 2005 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలలో కలసి వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు వైద్యనాథం, ఉపాధ్యాయులు కృష్ణారావు, ఆనందరావు, నాగ కుమారి, నాగలక్ష్మి, కేశవరావు, పార్వతి దేవి, చల్లారావ్, జోగి నాయుడు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆర్ సీతాపతి, ఏ మధుబాబు, కే హరి, కే వెంకన్న, సిహెచ్ శ్రీను, జి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక పటనోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**

వేసవి విజ్ఞానం శిక్షణ తరగతులు పురస్కరించుకొని సోమవారము గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులచే పుస్తకములు చదివించారు. నీతి కథలు సంబంధించి పుస్తకములు చదివించి వారి చేత కథలను వినిపింపజేశారు.



## ఎమ్మెల్యే రాజు ఆధ్వర్యంలో మహానాడుకు తరలి వెళ్ళిన కార్యకర్తలు

**చోడవరం, మే 26, ప్రభాతవార్త**

ఈనెల 27 28 29 తేదీల్లో కడపలో జరుగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు చోడవరం ఎమ్మెల్యే కే ఎస్ ఎం ఎస్ రాజు ఆధ్వర్యంలో అనేకమంది కార్యకర్తలు సోమవారం తరలి వెళ్లారు. నియోజవర్గంలో గల నాలుగు మండలం నుంచి సుమారు 500 మంది ప్రత్యేక కార్లు, బస్సులలో కడప బయలుదేరి వెళ్లారు. వారందరికీ కడప లో ప్రత్యేక వసతి భజన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## పశుసంవర్ధక శాఖ ద్వారా సబ్సిడీపై

# పాడి రైతులకు దాణా అందజేత

**అగనంపూడి, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై దాణా ను ఈరోజు అగనంపూడి పశువుల ఆసుపత్రి పరిధిలో పాడి రైతులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పశువైద్యురాలు డాక్టర్ లావణ్య మరియు, పశు వైద్య సహాయకుడు అప్పలరాజు మరియు గ్రామ పెద్దలు,పాడి రైతులు పాల్గొనడం జరిగింది. డాక్టర్ లావణ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 1110 విలువగల దాణా, పాడి రైతులకు 555రూపాయలకే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలియజేశారు.. 120 బస్తాలు దానా 45 మంది రైతులకు అందించడం జరిగింది. ఆమె తెలిపారు.






కడప 'టిడిపి మహానాడు': సోమవారం రాత్రి కడప చేరుకున్న సిఎం చంద్రబాబునాయుడుకు విమానాశ్రయంలో స్వాగతం పలికిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలు..

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## భవిత కేంద్రంలో ప్రవేశానికి దివ్యాంగుల గుర్తింపు

నెల్లిమర్ల, మే 26, ప్రభాతవార్త: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న భవిత కేంద్రాల్లో ప్రవేశాలకు గాను 2025-26 సంవత్సరానికి సంబంధించి మండలంలోని వివిధ గ్రామాల్లో దివ్యాంగుల గుర్తింపు



సర్వే నిర్వహిస్తున్నట్లు ఐఈఆర్టీ బెల్లాన అప్పలనాయుడు తెలిపారు. సోమవారం మండలంలోని తాళ్లపూడి పేట, ఎల్ఎన్ పురం, టెక్కలి, చంద్రంపేట, కొండవెలగాడ గ్రామాల్లో సర్వే నిర్వహించినట్లు తెలిపారు.

## సారిపల్లి దళితులకు 150 రోజుల ఉపాధి పని కల్పించాలి

నెల్లిమర్ల, మే 26, ప్రభాతవార్త: మండలంలోని సారిపల్లి గ్రామ దళితులకు ఉపాధిహామీ పథకంలో భాగంగా ఏడాదికి 150 రోజుల ఉపాధి పని కల్పించాలని డిబిఎస్‌యు నాయకులు ఆర్.ఈశ్వరరావు, ఆర్.రామేశ్వరరావు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గ్రీవెన్స్ సెల్‌లో సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం ప్రతిని స్థానిక విలేకర్లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సారిపల్లి గ్రామంలో దశాబ్దాల కాలంగా అగ్రవర్ణాల వారి సాగు భూముల్లో కూలి ద్వారా ఉపాధి పొందేవారమని, అయితే గ్రామానికి చెందిన అధిక శాతం భూములు తారక రామతీర్థ సాగర్ రిజర్వాయర్‌లో ముంపు భూములుగా మారడంతో తాము ఉపాధి కోల్పోయామని అన్నారు. ఉపాధి హామీ పనులను తమ దళిత కుటుంబాల వారికి 150 రోజుల వేసే అవకాశం కల్పించాలని ఈశ్వరరావు, రామేశ్వరరావు కోరారు.

## తప్పిపోయిన పిల్లలను గుర్తించడంలో ప్రజల సహకారం అవసరం

గజపతినగరం, మే 26, ప్రభాతవార్త: తప్పిపోయిన పిల్లలను గుర్తించడంలో ప్రజలు సహకారం ఎంతో అవసరమని స్థానిక మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్‌కుమార్ అన్నారు. మండల స్థాయి న్యాయ అవగాహన సదస్సులో సోమవారం ఆయన మాట్లాడుతూ, తప్పిపోయిన పిల్లలను గుర్తించడంపై ఆయన అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, రక్షకులు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలపై




వివరించారు. పిల్లలను కాపాడటంలో భాగస్వామ్యమవ్వాలనే సంకల్పానికి బలం ఇవ్వాలన్నారు. గల్లంతైన పిల్లల గురించి ప్రచారం చేస్తూ, వారిని తిరిగి ఇంటికి చేర్చే ప్రయత్నాలు పోలీస్ అధికారులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 'బొత్స' పరామర్శ

మెరకముడిదాం, మే 26 ప్రభాతవార్త: మెరకబుడిదాం మండలం ఇప్పలవలస గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆర్.కుమారస్వామినాయుడు ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన సోదరుడు రమేష్‌ను, కుమార్తెను సోమవారం వారు స్వగృహంలో శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ



విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, మండల వైసీపీ నాయకులు కోట్ల వెంకటరావు, తాడ్డి వేణుగోపాలరావు, శిరువూరి వెంకటరమణరాజు, ఇప్పలవలస సర్పంచ్ బెహరా రామలింగేశ్వరరావు, గరివిడి, చీపురుపల్లి, గుర్ల మండలాలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## 'భూఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలి'

నెల్లిమర్ల, మే 26, ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాల్లో భూఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టొంపల నర్సయ్య, కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు, పార్లమెంటు ఇన్చార్జ్ చిన్నం అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నెల్లిమర్ల ఇన్చార్జ్ తహశీల్దార్ రవిశంకర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని



గుషిణిలో గతంలో అక్రమణల భూమికి సంబంధించి రెవెన్యూ సిబ్బంది బోర్డులు పాతారని, ఆ బోర్డులను తొలగించి తిరిగి సాగు చేసుకుంటున్నారని వారు తెలిపారు. అలాగే కొండవెలగాడ రెవెన్యూ పరిధిలోని రోళ్లవాక రహదారిలో సీతమ్మ చెరువును అనుకుని ఓ ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థ ప్రతినిదులు 9 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారని నర్సయ్య, శ్రీనివాసరావు, అరుణ్ కుమార్ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రామభద్రపురంలో అన్నసమారాధన

రామభద్రపురం, మే 26 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీగిరిజా రామలింగేశ్వరస్వామి 57వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం భారీ అన్నసమారాదన నిర్వహించారు. ఆలయ అర్చకులు బాదంపూడి నాగరామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా



పార్వతీపరమేశ్వరుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా అన్నసమారాధనను భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 'యోగాడేను విజయవంతం చేయాలి'

రామభద్రపురం, మే 26 ప్రభాతవార్త: మండల కేంద్రంలో మంగళవారం యోగాడేను విజయవంతం చేయాలని ఎంపీడీవో రత్నం కోరారు. స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్లో సోమవారం ఆమె యోగా డే సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



సుమారు 500 మందితో ఈ యోగా దినోత్సవాన్ని జరపడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఔత్సాహికులైన అందరూ ఈ యోగాడేలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు, రామభద్రపురం పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, మండల పరిషత్ ఏవో సన్యాసిరావు, మండల పరిషత్ సిబ్బంది చొక్కాపు శ్రీరాములునాయుడు, చిట్టూరు శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ వెంకటరమణ, రావివలస పంచాయతీ కార్యదర్శి బొద్దూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 'యోగా శిక్షణను విజయవంతం చేయాలి'

గరుగుబిల్లి, మే 26, ప్రభాతవార్త: జిల్లా కలెక్టరు ఆదేశములు మేరకు అందరు మండల స్థాయి అధికారులకు తెలియజేయునది. మీరూ మరియు మీకు సంబంధించిన సిబ్బంది అందరూ తే 27 -05-2025 దీన యోగా శిక్షణ మార్పు చేస్తూ తే 30-05-2025 దీకి మార్చడమైనది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం తోటపల్లి రిజర్వాయర్ ఐటీడీఏ



పార్కు దగ్గరలో వున్న రిజర్వేయర్ ట్యాంక్ బండ్ పై యోగా కార్యక్రమం జరుపబడును. కావున తప్పనిసరిగా హాజరు కావాలసినదిగా కోరడమైనది. మరియు అందరూ కార్యదర్శులు మరియు సచివాలయం సిబ్బంది కూడా తప్పనిసరిగా హాజరు కావాలసినదిగా తెలియజేయడమైనది. యోగాసనం కొరకు ఒక మేట్ తీసుకొని రావలసినదిగా కోరడమైనది.

## హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

శృంగవరపుకోట, మే 26 ప్రభాతవార్త: మండలంలోని వెంకటరమణపేట గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి ఈనెల 17న హత్యకు గురైన సంగతి అందరికీ తెలిసిందే. ఆమె హత్యకు పాల్పడిన మరో ఇద్దరు నిందితులను సోమవారం అరెస్ట్ చేశామని డిఎస్పీ శ్రీనివాసరావు ఎస్.కోట పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ముందుగా వెంకటలక్ష్మిని హత్యకు ప్లాన్ చేసిన స్వయంగా కూతురును విచారణ చేసి ఆమెను అరెస్ట్ చేశామని అలాగే తల్లి హత్యకు సహకరించిన కూతురు విచారణలో తెలిపిన వివరాలు ప్రకారం ఆమె ప్రియుడు మరోక స్నేహితుడుని కూడా అరెస్ట్ చేశామన్నారు. కూతురు తన ప్రియుడుతో వివాహం చేయాలని తల్లి వెంకటలక్ష్మికి తెలిపిందని అయితే



తల్లి ప్రేమ వివాహనికి ఒప్పుకోపోవడంతో కూతురు తన ప్రియుడు అలాగే స్నేహితుడుతో కలిసి తల్లి అయిన వెంకటలక్ష్మిని హత్య చేసినట్లు విచారణలో తెలిందని ఈ మేరకు పరారీలో ఉన్న ఇద్దరి నిందితులను వచ్చిన సమాచారంతో అరెస్ట్ చేశామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సీఐ విఎన్.మూర్తి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

వేపాడ, మే 26 ప్రభాతవార్త: మండలంలోని చినగుడిపాల గ్రామానికి చెందిన పాడి గేదె గురువారం సాయంత్రం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు రైతు ఎలమంచిలి అప్పలనాయుడు తెలిపారు.



గురువారం మధ్యాహ్నం గ్రామానికి సమీపంలో ఉన్న పీసుబంధ చెరువు గట్టుపై పశువులు మేపుతున్నామని, విద్యుత్ స్తంభం వద్దకు పాడి పశువు రావడంతో విద్యుత్ షాక్ గురై, స్పృహ తప్పి చెరువులోకి బోల్తా కొట్టింది. ఆ మేరకు తోటి రైతులు వచ్చి సపర్యలు చేసిన ఫలితం లేకపోయిందని వాపోయాడు. తన పశువు మృతి చెందడంతో సుమారు లక్ష రూపాయలు వరకు నష్టం వాటిల్లిందని తనను ఎవరు ఆదుకుంటారని రైతు గుండెలు బాదుకుంటూ రోధిస్తున్నాడు.

## రక్తదాన శిబిరం విజయవంతం

గజపతినగరం, మే 26, ప్రభాతవార్త: స్థానిక సాయి సిద్ధార్థ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన 28వ స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతమైంది. డాక్టర్ మైత్రేయి పరివేక్షణలో 24 మంది రక్తదాతలు రక్తదానం చేయగా, విజయనగరం సర్వజన ఆసుపత్రి, గజపతినగరం ఏరియా ఆసుపత్రి రక్తనిల్వ కేంద్రం వైద్య సిబ్బంది రక్త పూతలను సేకరించారు. కళాశాల




కరస్పాండెంట్ ఎస్. చంద్రశేఖర్ ఈ శిబిరంలో పాల్గొని 46వ రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని తొలిత కళాశాల చైర్మన్ డాక్టర్ ఎస్.పెద్దినాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 'యోగాంధ్ర'పై శిక్షణ



గజపతినగరం, మే 26 ప్రభాతవార్త: యోగాంధ్ర 2025 కాంపెయిన్‌లో భాగంగా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజుల పాటు మండల స్థాయిలో టిఓటిలకు యోగా శిక్షణ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎంపీడీవో బి.కళ్యాణి సోమవారం తెలిపారు. ఉదయం 6 గంటలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

## గ్రూపు రాజకీయాలు గ్రామాల్లోనా? పార్టీలోనా?

### -ఎంపీ భరత్ వ్యాఖ్యలు వెనుక అంతర్యం ఏంటి?



శృంగవరపుకోట, మే 26 ప్రభాతవార్త: గ్రూపు రాజకీయాలు గ్రామాల్లోనా లేదా పార్టీలోనా ఎంపీ భరత్ చేసిన వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారో దీని వెనుక అంతర్యమేమిటో మరి. ఎస్.కోట నియోజకవర్గంలో విశాఖ ఎంపీ భరత్ ఆదివారం పర్యటించి పలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈమేరకు వేపాడలో జరిగిన ఒక కార్యక్రమంలో గ్రామాల్లో గ్రూపు రాజకీయాలు లేకుండా ఎమ్మెల్యే బాధ్యత వహించాలని రెండు గ్రూపులు ఉంటే అభివృద్ధి సాధ్యం కాదని ఎంపీ భరత్ చేసిన వ్యాఖ్యలు వెనుక ఎవరిని ఉద్దేశించి చేశారోనని టీడీపీ పార్టీలో ఈవిషయం అప్పుడే చర్చాంశనీయంగా మారినట్లు తెలుస్తోంది. గ్రామాల్లో గ్రూపు రాజకీయాల విషయాన్ని పక్కన పెడితే ముందు ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీలో గ్రూపు రాజకీయాలు ఏర్పడిన్నట్లు సమాచారం. గత ఎన్నికల్లో పార్టీలోని ఎంతో కలిసి కట్టుగా ప్రచారం చేసిన నియోజకవర్గ పెద్ద నేతల్లో ప్రస్తుతం కొందరు ఏడాదిగా ఎడ మొహం పెడ మొహం దిశగా పయనిస్తున్నట్లు తెలుస్తుంది. ఈనేపథ్యంలో ఎంపీ భరత్ చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలో గ్రూపులు ఏర్పడ్డాయనే ఉద్దేశ్యంతో ఎంపీ వ్యాఖ్యలు చేశారా లేదా ప్రత్యేకంగా పార్టీలో ఎవరినో ఒకరిని ఉద్దేశించి చేశారో తెలియాల్సి ఉంది. మొత్తం మీద ఎంపీ భరత్ చేసిన వ్యాఖ్యలతో ఎస్.కోట నియోజకవర్గంలోని టీడీపీ పార్టీలో గ్రూపు రాజకీయాలు వేడెక్కుతున్నట్లు సమాచారం. ఇంతకీ నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు ఎవరు ముందు శ్రీకారం చుట్టారో తెలియాల్సి ఉంది.

## కడప 'టిడిపి మహానాడు'కు పార్టీ నేతల పయనం

శృంగవరపుకోట, మే 26 ప్రభాతవార్త: టీడీపీ పార్టీ కడపలో ఈనెల 27, 28 తేదీల్లో రెండు రోజుల పాటు భారీ ఎత్తున నిర్వహిస్తున్న మహనాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎస్.కోట టీడీపీ నేతలు సోమవారం పయనమయ్యారు. రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి ఆధ్వర్యంలో పలువురు



సర్పంచ్, ఎంపీటీసీలు టీడీపీ నాయకులు పలు కార్లలలో బయలుదేరి వెళ్ళారు.

## డిప్యూటీ మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపిన 'వబ్బిన'



శృంగవరపుకోట, మే 26 ప్రభాతవార్త:విశాఖ డిప్యూటీ మేయర్‌గా జనసేన పార్టీ నుండి పదవిని అలకరించిన దల్లి గోవింద రెడ్డిను ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ వబ్బిన సత్యనారాయణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వబ్బిన డిప్యూటీ మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ మహనగరానికి జనసేన పార్టీకి డిప్యూటీ మేయర్ పదవి దక్కడం ఎంతో సంతోషిస్తున్నామని ముందు ముందు ఆయన ఇంకా పెద్ద స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి మల్లువలస శ్రీను, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి 'మహానాడు'కు తరలి రావాలి: మాజీ ఎంపిపి బలరాం



గరివిడి, మే 26 ప్రభాతవార్త: కడపలో టిడిపి నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి తరలి రావాలని మాజీ ఎంపిపి, సీనియర్ తెలుగుదేశం నాయకులు పైల బలరాం కోరారు. ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ టిడిపి మహానాడుకు గరివిడి మండలం నుండి 200 మంది నాయకులు, కార్యకర్తలు పయనిస్తున్నామన్నారు. బస్సులు, కార్లు, ఇతర వాహనాలతో 200 మంది వెళుతున్నామన్నారు. కాగా మహానాడు విజయవంతానికి కార్యకర్తలు, నాయకులు ఉత్సాహవంతంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## 'డీలర్లు ద్వారా రేషన్ పంపిణీకి ఏర్పాట్లు హర్షణీయం'

దత్తిరాజేరు, మే 26 ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయంతో పాత విధానంతో రేషన్ డీలర్ల ద్వారా సరుకులు పంపిణీ చేయడం హర్షనీయమని మండల డీలర్ల సంఘం అధ్యక్షులు పాలూరి అప్పారావు, శ్రీను సీఎం చంద్రబాబు నాయుడుకి పవన్ కళ్యాణ్‌కి పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం మానాపురం



సంతోట్లో ఒక ప్రైవేట్ షాప్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న రేషన్ సరుకులు గత ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా సరుకులు పంపిణీ చేసి డీలర్లు తీసుకొచ్చిన రేషన్ సరుకులు మీరు విచ్చలవిడిగా పంపిణీ చేసి వ్యవస్థను సర్వనాశనం చేశారు. లబ్ధిదారులకి సకాలంలో సరుకులు పంపిణీ చేసేవారు కాదని గ్రామాల్లో పెద్ద ఆరోపణలు వచ్చాయన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా డీలర్లు ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి ప్రభుత్వ పెద్దలకు అనేకసార్లు తమ సంఘాల తరఫున వినతిపత్రాలు అందజేయడంతో మంత్రి మండలి ఈ సమావేశం నిర్వహించి జూన్ ఒకటి నుంచి సరుకులు నేరుగా డీలర్ల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ జరిగే విధంగా వద్ద చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించడంతో డీలర్లంతా ఆనందోత్సవంతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో యోగాపై అవగాహన


సాలూరు, మే 26 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పుర కమీషనర్ డీవిటి కృష్ణారావు ఆదేశాల మేరకు మున్సిపల్ డి.ఈ బి.వి.ప్రసాద్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై యోగా గురువులు సూచనలతో



మున్సిపల్ స్టాఫ్ ఇంకా ఆరోగ్యశాఖ సిబ్బంది యోగాసనాలు వేశారు. అంతేకాకుండా యోగాసనాలు వలన కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ శివకుమార్, గంగరాజుశేఖర్, లలిత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, రాజీవ్, మెప్మా సీఎంఎం పుష్పా ఇంకా యోగ సెంటర్ సభ్యులు, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొట్టుకుపోయిన మారిక రహదారి.. నిర్మాణంలో నాణ్యత లోపం!

వేపాడ, మే 26 ప్రభాతవార్త: రుతుపవనాల ప్రభావంతో కురుస్తున్న కొద్దిపాటి వర్షాలకు మారిక రహదారి కొట్టుకుపోవడం పట్ల మండల ప్రజలు తీవ్ర అసంతృప్తి, ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా అధికారుల అలసత్వానికి, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం



తోడు కావడంతో పది కాలాలపాటు సేవలందించాల్సిన రహదారి కొద్ది రోజులకే కొట్టుకుపోయింది. అందుకు ఉదాహరణగా వేపాడ మండలంలోని మారిక గిరిజన రహదారిని చెప్పుకోవచ్చు. మారిక గిరిజనులు సిపిఎం నేతలు సహకారంతో ఎన్నో ధర్నాలు నిర్వహించి సాధించుకున్న మారిక రహదారి కొద్దిపాటి వర్షానికి కొట్టుకుపోయింది. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఈ రహదారిలో వర్షపు నీరు పోయేందుకు వీలుగా అధికారులు, కాంట్రాక్టర్ కనీస చర్యలు చేపట్టకపోవడంతో రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయిందని, దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిందని కరకవలస పంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల కోసం వేసిన మారిక రోడ్డు నిర్మాణంలో లోపం అధికారులదా, కాంట్రాక్టర్ దా అంటూ సిపిఎం నేత చల్లా జగన్ సోమవారం రోడ్డును పరిశీలించి నిలదీశారు. కొండపై నుంచి వస్తున్న నీటి ప్రవాహాన్ని పక్కనుంచి పోయేలా ఎటువంటి ఏర్పాట్లు చేయని అధికారులు, ,కాంట్రాక్టరు పై కఠిన చర్యలు తీసుకుని వెంటనే ప్రజా రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని జగన్ డిమాండ్ చేశారు.



'మహానాడు'కు వెళ్తూ కార్యకర్త కొట్టుకు వెళ్లి టీ తాగిన మంత్రి నారా లోకేష్



సోమవారం కుప్పంలోని నూతన నివాసంలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలపై వినతులు స్వీకరించిన మంత్రి నారా లోకేష్

# శ్రీకాకుళం వార్త



## భగవద్గీత పోటీల్లో రోజారాణికు స్వర్ణం

సంతబొమ్మాళి, మే 26 ప్రభాతవార్త: సంతబొమ్మాళి మండలం మర్రిపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అట్టాడ వెంకటరమణ సతీమణి అట్టాడ రోజారాణి ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన



భగవద్గీత పోటీ పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించారు. మైసూర్ శ్రీగణపతి సచ్చిదానంద ఆశ్రమం అవదూత దత్తా పీఠం నిర్వహించిన భగవద్గీత పరీక్షలో రోజారాణి ఉత్తమ శ్రేణి పొందారు. గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా సోమవారం గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొని రోజారాణి బంగారు పతకం సాధించడంతో గ్రామస్తులు బంధుమిత్రులు ఆమెకు అభినందనలు తెలిపారు.

## సబ్సిడీపై పశువుల దాన పంపిణీ

సంతబొమ్మాళి, మే 26 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి సబ్సిడీ పైన పశువుల దానను ప్రజా ప్రతినిధులు, అధికారులు సోమవారం



లబ్ధిదారులకు అందించారు. మండల కేంద్రం సంతబొమ్మాళి పశు వైద్య కేంద్రం వద్ద టెక్కలి పశు వైద్య సహాయ సంచాలకులు జయరాజ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు కూచెట్టి కాంతారావు, పప్పు కృష్ణారావుల చేతులు మీదుగా పాడి పశువుల యజమానులకు అందించారు. రూ.1110లు విలువ చేసే 50కిలోల ఈ దాన బస్తా లబ్ధిదారులకు ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై రూ.555లకు అందించింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ గౌతమ్, సిబ్బంది, ఇంజమూరు వీరాస్వామి, నక్క సత్యనారాయణ, బోర వెంకటరమణ, మన్యాన రమణ, మీసాల వెంకటరమణ, మెండ భూమిక, దుబ్బ తిరుపతిరావు, పాడి పశువుల యజమానులు పాల్గొన్నారు.

## జూన్ 5లోగా సంక్షేమ పథకాల నగదు బదిలీకి ఆధార్‌కు అనుసంధానం కావాలి

వీరఘట్టం, మే 26 ప్రభాతవార్త: సంక్షేమ పథకాల నగదు బదిలీకి ఆధార్‌కు బ్యాంక్ అకౌంట్‌ను జూన్ 5వ తేదీ లోగా అనుసంధానం చేయాలని పార్వతీపురం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ రెడ్డి బాబురావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్



పిసిఐకు అనుసంధానం చేయుట తప్పనిసరి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న, చేయనున్న సంక్షేమ పథకాల నగదు నేరుగా బ్యాంక్ ఖాతాకు జమ చేయుటకు ఎన్‌పిసిఐ మ్యాపర్‌లో ఆధార్‌కు బ్యాంక్ అకౌంట్ మ్యాపింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ సీడింగ్ లేని కారణంగా గత సంవత్సరం గ్రామ, వార్డు సచివాలయ విభాగం, పోస్టల్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొంత పురోగతి సాధించడం జరిగిందన్నారు. అయితే ఇంకా లబ్ధిదారుల్లో చాలా మందికి ఆధార్ అనుసంధానం కాలేదని, ఈ నేపథ్యంలో పోస్టల్ డిపార్ట్‌మెంట్ సచివాలయ యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జూన్ 5వ తేదీ లోగా అందరికీ ఆధార్ సీడింగ్‌తో పాటు ఎన్‌పిసిఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం ద్వారా సంక్షేమ పథక ఫలితాలు ఇబ్బందులేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఆధార్ సీడింగ్ జరిగితే ఐపిపిబి ఖాతాలో జమ అయి ఉన్న పథకాల నగదు ను ఏ పోస్ట్ ఆఫీస్ లో అయినా తీసుకునే సదుపాయంతో పాటు ఫోన్‌పే, గూగుల్‌పే వంటి యాప్‌లకు లింక్ చేసుకుని ఆన్‌లైన్ ట్రాన్జక్షన్స్, నెఫ్ట్, ఐఎంపిఎస్, యుపిఐ కూడా చేసుకునే సౌకర్యం ఉందని వివరించారు. ఆధార్ సీడింగ్ (ఎన్‌పిసిఐ మ్యాపింగ్) ఇంకా పూర్తి చేయని వారు వెంటనే తమ దగ్గరలోని పోస్టు ఆఫీసును సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలకు సిద్ధంగా ఐపిపిబి అకౌంట్‌కు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని ఆయన కోరారు.

## 'జీవో నెంబర్ 3 స్థానంలో కొత్త చట్టం చేయాలి'

సీతంపేట, మే 26 ప్రభాతవార్త: జీవో నెంబర్ 3 స్థానంలో కొత్త చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో సీతంపేట వారపు సంత నుంచి ర్యాలీగా వెళ్లి ఐటిడిఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఐటీడీఏలో కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు వినతిపత్రం



అందజేశారు. ఐటీడీఏ పరిధిలో గల ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అన్ని శాఖల్లో ఉద్యోగ నియామకాల్లో వంద శాతం గిరిజన అభ్యర్థులచే భర్తీ చేయాలని, మెగా డీఎస్సీలో గిరిజనులకు రావలసిన పోస్టులను కలిపి చూపించారు. వాటిని వెంటనే మినహాయించాలన్నారు. షెడ్యూల్ ప్రాంతానికి సంబంధించి ప్రత్యేక డీఎస్సీ ప్రకటించి నియామకాలు చేపట్టాలన్నారు. ఐటీడీఏ పరిధిలో అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ గిరిజన అభ్యర్థులచే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసరావు, తిరుపతిరావు, రామ్మోహన్, భాస్కర్రావు, ఉమామహేశ్వరరావు, రామస్వామి, పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాల్గొన్నారు.

## నౌపడ సచివాలయంలో యోగాంధ్రపై అవగాహన

సంతబొమ్మాళి, మే 26 ప్రభాతవార్త: మండలంలో నౌపడ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయంలో యోగాంధ్ర 2025లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా వైద్యాధికారి ప్రవీణ్ అవగాహన కల్పిస్తూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ప్రతి ఒక్కరికి కలుగుతుందని దీనిపై అవగాహన పరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ ఉమాపతి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి 'మహానాడు'కు మండల నాయకుల పయనం

ఆముదాలవలస, మే 26 ప్రభాతవార్త: తెలుగు ప్రజల కోసం తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం దశాబ్దాలుగా కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీ మహా పండుగ కడపలో జరుగు మహానాడుకు ఆముదాలవలస మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం వెళ్ళనున్నారు. కొత్త రోడ్డు ప్రాంతంలో జెండా ఊపి మహానాడు మహా



పండుగకు బయలుదేరు తెలుగుదేశం అభిమానులకు, కార్యకర్తలకు, వాహన సౌకర్యాలు కల్పించారు. ఈనెల 27, 28, 29వ తేదీల్లో జరుగనున్న మహానాడుకు నియోజకవర్గం టిడిపి కార్యకర్తలు తరలి వెళ్ళనున్నారు. గతంలో వారికి ఉన్న అర్హతలతో కూడిన ఐడి కార్డులను వేసుకొని వేదిక వద్దకు హాజరుకానున్నారు. అలాగే మహానాడు వేదిక వద్ద మండలాలు నియోజకవర్గాల నుంచి వచ్చే పార్టీ అభిమానులు అక్కడ రిజిస్ట్రేషన్ చేయవలసి ఉంటుంది. ఆదేవిధంగా పురపాలక సంఘంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తమ్మినేని గీతతో పాటు పట్టణ ప్రజలు కడపలో జరుగు మహానాడుకు బయలుదేరారు.

## డిప్లమో కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తులు: -ప్రిన్సిపాల్ నీలవేణి



ఆముదాలవలస, మే 26 ప్రభాతవార్త: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డిప్లమా కోర్సులకు నోటిఫికేషన్ విడుదల అయిందని తొగరం వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సేపాన నీలవేణి సోమవారం తెలిపారు. వ్యవసాయ డిప్లొమా కోర్సులు చదివేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారు ఈనెల 28 నుండి జూన్ 16 వరకు సమయం ఉందన్నారు. ఈ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. దరఖాస్తు చేసుకునేందుకు జూన్ 16 వరకు సమయం ఉందన్నారు. సందేహాల నివృత్తికి ఆముదాలవలస వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల కార్యాలయంలో పనివేళల్లో సంప్రదించాలని దూర ప్రాంతం వారు 7702394824 నెంబర్ ద్వారా సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ నీలవేణి తెలిపారు.

## బొన్న వెంకటేష్‌కు ఘన సత్కారం

జలుమూరు, మే 26 ప్రభాతవార్త:శ్రీకాకుళం జిల్లా అల్లాడపేట గ్రామానికి చెందిన బొన్న వెంకటేష్ ఐపిఎస్, పోలీస్ జిల్లిటి ధర్మాన కృష్ణ చైతన్య, జలుమూరు ఎంపీపీ వాన గోపి, నరసన్నపేట నియోజకవర్గానికి చెందిన పలువురు ఎంపీపీలు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఆయన స్వగ్రామములో ఇంటి వద్దకు వెళ్లి అనేక ప్రాంతాల వారు అతనిని సత్కరించారు.

## రైతులకు అందుబాటులో విత్తనాలు

సంతకవిటి, మే 26 ప్రభాతవార్త: రైతులకు కావల్సిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి నవీన్ అన్నారు. సోమవారం మందరాడ ఆర్ఎస్‌కెలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీఫ్ విత్తనాల కోసం రైతులు ఆర్ఎస్‌కేలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై



రైతులకు అవగహన కల్పించారు. రైతులకు అందుబాటులో ఇంద్ర, అమర, స్వర్ణ మసూరు, సాంబమసూరు ఉన్నాయన్నారు. ఇప్పటికే పచ్చిరొట్ట విత్తనాలు అందించినట్టు తెలిపారు.

## మహిళ ఆకస్మిక మృతి

బూర్జ, మే 26 ప్రభాతవార్త: మండలంలోని లక్కుపురం గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన పొదిలాపు చంద్రమ్మ అనే మహిళ సోమవారం ఆకస్మిక మరణం చెందింది. ప్రతిరోజు లాగే అందరితో సరదాగా తిరుగుతూ తన పని ముగించుకొని ఇంటికి వచ్చి కుప్పకూలి పోయింది అనంతరం ఊపిరి



గాలిలో కలిసిపోయిందని తెలుసుకుని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామానికి చెందిన మదర్ థెరిసా, స్వామి వివేకానంద యువజన సేవా సంఘాల ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబానికి 16 వేల ఐదు వందల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ నగదును మృతురాలి భర్త సింహాచలం, కుమార్తె తేజేశ్వరికి అందించి వారి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి మేము తోడై ఉంటామని యువత భరోసా ఇచ్చారు. స్థానికులు యువత ఉదార స్వభావానికి అభినందించారు. ఇటువంటి నిరుపేద కుటుంబాలకి చేయూతనిచ్చి ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థల ముందుకు రావాలని వారు కోరారు.

## ధ్యానంజనేయ విగ్రహ ప్రతిష్ఠ జలయాత్ర

ఇచ్ఛాపురం, మే 25 ప్రభాతవార్త: స్థానిక గొల్లవీధి సత్యసాయిబాబా మందిరం పక్కన నూతనంగా నిర్మించిన ధ్యానంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్లి పవిత్ర బాహుదానది జలాలను కలశాలతో తీసుకు వచ్చారు.



పూర్ణ కళశాలతో నిర్వహించిన జలయాత్ర గొల్లవీధి, మెయిన్‌రోడ్డు, వీకేపేట, శాంతినికేతన్ స్కూల్ మీదుగా వైభవంగా సాగింది. ఈ శోభాయాత్రలో గంగావహనం చేసుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. 27న విశేషపూజలు నిర్వహించి 28న ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు విగ్రహ కమిటీ తెలిపింది.

## 'గాంధీనగర్‌కు రోడ్డు సౌకర్యం కల్పించండి'

ఇచ్ఛాపురం, మే 26 ప్రభాతవార్త: స్థానిక రైల్వేస్టేషన్ పశ్చిమ వైపు 17వ వార్డు గాంధీనగర్‌లో రోడ్డు



సౌకర్యం కల్పించాలని రైలు యూజర్స్ కమిటీ కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. అమృత్‌భారత్ స్టేషన్‌లో భాగంగా పశ్చిమ వైపు ఎంట్రన్స్ గేటు టికెట్ కౌంటర్, రెస్ట్ షెడ్, ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నందున దీనికి అనుసంధానంగా మున్సిపాలిటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే పురుషోత్తపురం పాత చెక్‌పోస్టు వద్ద రహదారిపై ఉన్న రెండు స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని కోరారు. కట్టా సూర్యప్రకాశరావు దేవరాపల్లి గోపాలరావు, ప్రఫుల్‌కుమార్ పండాలు వినతిపత్రం అందజేశారు.

## తహశీల్దార్‌కు కాంగ్రెస్ నేతల వినతి

జలుమూరు, మే 26 ప్రభాతవార్త: మండలంలోని జగన్మోహన్ షెడ్యూల్ కులాల కాలనీలో ప్రధాన సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎమ్మార్వో జె.రామారావుకు నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మామిడి సత్యనారాయణ సోమవారం వినతి పత్రంను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ కమ్యూనిటీ భవనము



నిర్మించాలని, త్రాగునీటి సమస్య, కాలువల పరిశుభ్రత, ఎస్సీ ఎస్టీ వీధి అధ్వాన్నంగా ఉందని, పరిష్కరించాలని పలు సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఈ.రమణ, జిల్లా సహాయ కార్యదర్శి బి.వెంకటరమణ, ఆమదాలవలస కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొత్స రమణ, తదితరులు పాల్గొన్నారు.

## మర్రి పోలేరమ్మ గ్రామదేవత ఉత్సవాలపై సమీక్ష

మెళియాపుట్టి, మే 26 ప్రభాతవార్త: మెళియాపుట్టి మర్రిపోలెరమ్మ గ్రామదేవత ఉత్సవాలు (వారాలు) (ఇవే మనకి ఉత్సవాలు,వారాలు, పండగలు, సంబరాలు) 3 రోజులు జరపాలని గ్రామంలో ఉండే ప్రజలు యువత కోరుకుంటుంది. కావున ఊరిలో ఉన్న పెద్దలు, చిన్నలు అందరూ సహకరించి మన అందరం కలిసికట్టుగా ఉంటే ఈ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ ఉత్సవాలలో ప్రోగ్రాం, వేషాలు, డంకాలు, తప్పెటగుళ్ళు బాణసంచా, మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమం మీద మాట్లాడడానికి ఆదివారం వేణుగోపాల ఆలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ ప్రజలు పండగలు చేయడం మంచిదని అన్నారు. అమ్మవారి పండగలు మెలియాపుట్టి యూత్ ఆధ్వర్యంలో జరగాలని నిర్ణయించారు. అందుకు పురోహితులను అడిగించి పండగలు ఎప్పుడు చేయాలనేది నిర్ణయించి తెలియజేస్తామని అన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో 'యోగాంధ్ర' నిర్వహణ

నరసన్నపేట, మే 26 ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 కార్యక్రమం ప్రభుత్వ కార్యాలయాలలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయుష్ వైద్యాధికారిని సీతామాలక్ష్మి తెలిపారు. సోమవారం నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ టి.సత్యనారాయణ, ఎంపీడీవో మధుసూదనరావు ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ పంచాయతీ కార్యదర్శులతో యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం 11 నుండి 12 గంటలవరకు నిర్వహిస్తామన్నారు.

## 'ఇంటి పన్ను బకాయిలు వసూలు చేయండి'

సీతంపేట, మే 26 ప్రభాతవార్త: ఇంటి పన్ను బకాయిలు వసూలుపై దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి కే.కొండలరావు స్పష్టం చేశారు. సోమవారం సీతంపేట సచివాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ రాంప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో ఇన్‌చార్జ్ బి.రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 29న శ్రీముఖలింగేశ్వరస్వామి భూములకు కౌలు వేలంపాట

జలుమూరు, మే 26 ప్రభాతవార్త: మండలంలోని శ్రీముఖలింగేశ్వర స్వామి పరిధిలో ఉన్న మెట్టు, పల్లము భూములను ఈ నెల 29న బహిరంగ వేలంపాటను ఉదయం 10 గంటలకు వేస్తున్నట్లు దేవాదాయ శాఖ వారు తెలియజేశారు. 2025-26 నుండి2027-28 సంవత్సరం వరకు కౌలుకు ఇచ్చుటకు టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలిగిన వారు బిట్టు ఒక్కంటికి లక్ష రూపాయలు ధరావత్తు చెల్లించి, సర్టిఫికెట్ తీసుకొని 30,000 ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెనని ఈవో ప్రభాకర్‌రావు తెలిపారు.

## పిజిఆర్ఎస్ దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

సీతంపేట, మే 26 ప్రభాతవార్త: సీతంపేట ఐటిడిఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 137ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చే దరఖాస్తుదారుల సమస్యలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం



వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించాలన్నారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను మండల, డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకో వచ్చని తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మండ గ్రామ పంచాయతీ రాయమాను గూడ గ్రామస్తులు ఎస్.నవీన్‌కుమార్, ఎస్.రమేష్, ఎస్.బాలకృష్ణలు తమ గ్రామంలో త్రాగునీరు సమస్యతో బాధపడుతున్నామని, గ్రామానికి మంచి నీటి ట్యాంక్‌ను మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి, ఏ.పి.ఓ. చినబాబు, ఇ.ఇ. రమాదేవి, ఎం.వి.కరుణాకర్, పి.వీర్రాజు, డ్వామా పిడి కె.రామచంద్రరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్‌పాల్, ఉద్యానవన శాఖ అధికారి బి.శ్యామల, పశు సంవర్ధక శాఖాధికారి డా. ఎస్.మన్మథరావు, డిఆర్డిఏ పీడీ ఎమ్.సుధారాణి, ఐసీడీఎస్ పిడి డా. టి.కనకదుర్గ డిఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, ఏపీఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీర్ కె.చలపతిరావు, డీడీ ఆర్.కృష్ణవేణి, తహశీల్దార్ పి. అప్పలరాజు పాల్గొన్నారు.

## 'అక్రమ మైనింగ్‌దారులపై చర్యలు తీసుకోవాలి'

కోటబొమ్మాళి, మే 26 ప్రభాతవార్త: మండలం చిన్నసాన పంచాయతీ పరిధిలోని 340 సర్వే నంబర్లో ఎలాంటి అనుమతులు లేకుండా జరుపుతున్న అక్రమ మైనింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ బి.పావని, వార్డు మెంబర్లు, పలువురు డి.పట్టా లబ్ధిదారులు కోరారు. ఈ మేరకు వారు



తహశీల్దార్, జిల్లా కలెక్టర్, జిల్లా మైనింగ్ అధికారి, మైనింగ్ విజిలెన్స్ డైరెక్టర్‌లకు వినతిపత్రాలు అందజేశా మన్నారు. కొండపై ఎలాంటి అనుమతుల్లేకుండా కొందరు అక్రమ మైనింగ్ దారులు భారీ యంత్రాలతో గ్రానైట్ బ్లాక్‌లు తవ్వి ఇప్పటికే సుమారు రూ.2 కోట్లు సొమ్ము చేసుకున్నారని తెలిపారు. దీంతో ప్రభుత్వానికి, పంచాయతీకి రావల్సిన ఆదాయం గండి పడుతుందన్నారు. అలాగే రాళ్లు తీస్తున్న ప్రాంతంలో ఏడుగురుకు 1998లో ప్రభుత్వం డి.పట్టా ఇచ్చినప్పటికీ వారికి ఎలాంటి పరిహారం ఇవ్వకుండా అక్రమణదారులు దౌర్జన్యంతో క్వారీ నిర్వహించి దోచుకుంటున్నారన్నారు. అక్రమ మైనింగ్ విషయం కొంతమంది అధికారులకు తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తురన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దీనిపై దర్యాప్తు నిర్వహించి ప్రభుత్వానికి, పంచాయతీకి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు

## పశువులకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు

కోటబొమ్మాళి, మే 26 ప్రభాతవార్త: మండలంలో గల రామయ్యపేట, పాకివలస గ్రామాలలో 239 పశువులకు సోమవారం గొంతువాపు నివారణ టీకాలు వేయటం జరిగిందని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని



గ్రామాలలో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయడం జరుగుతుంది. కావున రైతులందరూ పశు వైద్య సిబ్బందికి సహకరించి తమ యొక్క పశువులకు టీకాలు వేసుకునే బాధ్యతను తీసుకొని సరైన కాలంలో సక్రమంగా వేయించుకోవాలని వ్యాధులు రాకుండా నివారించుకుకోవాలని ఆయన పాడిరైతులకు కోరారు. ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తున్నాయని, ఎక్కువగా మూడు మాసాల నుంచి ఏడు మాసాలు దూడలు ఈ వ్యాధి బారిన పడుతుంటాయని, ఈ వ్యాధి సోకిన పశువులు మేత ఆపడం, లేవలేకపోవడం ఎక్కువగా వెనుక కాళ్ల కండరాలలో గాలి చేరి, కణజాలము కుళ్లుతుందని, దీనివలన అధికంగా 104-105 డిగ్రీల జ్వరం వచ్చి చనిపోతాయన్నారు. పశువైద్య సహాయకులు కె.ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తిలారులో ఉచిత నేత్ర వైద్యశిబిరం

కోటబొమ్మాళి, మే 26 ప్రభాతవార్త: మండలం తిలారు గ్రామంలో శ్రీ శిమ్మనాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి అసుపత్రి వారిచే మంగళవారం ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహించటం జరుగుతుందని మాజీ ఎంపీపీ, టిడిపి సీనియర్ నాయకులు తర్ర రామక్రిష్ణ సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిలారు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఈ శిబిరం నిర్వహించటం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరుతుందని, అవసరమైతే ఉచితంగా కంటి ఆపరేషన్ కూడా చేయటం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 13ఏళ్ల విద్యార్థినిపై ఉపాధ్యాయుని లైంగిక దాడి

### -గర్భం దాల్చడంతో ఆలస్యంగా వెలుగులోకి -రాజీమార్గంలో ఉపాధ్యాయుని యత్నం ।-ఫిర్యాదు చేయడానికి భయపడుతున్న బాధితురాలి కుటుంబ సభ్యులు

రేగిడి, మే 26 ప్రభాతవార్త: కామాంధులపై ప్రభుత్వాలు ఎన్ని కఠిన చట్టాలు రూపొందించి కోర్టులు అమలు చేస్తున్న అశుభం, శుభం తెలియని చిన్నారులపై వయసులో ఉన్నవారు చిన్నారులపై అఘాత్యాలు, అత్యాచారం, లైంగిక దాడులు ఆగడంలేదు. ఇలా జరిగిన సభ్యసమాసం ఏమైపోతుందోనని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఉపాధ్యాయుడు వృత్తిలో ఉండి 8వ తరగతి చదువుతున్న ఆ చిన్నారి విద్యార్థిని బాలిక పై ఆంగ్ల ఉపాధ్యాయులు లైంగిక దాడి చేసి గర్భం దాల్చడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..గత మూడు రోజులుగా ఆ ఉపాధ్యాయుడు రాజీమార్గంలో ప్రయత్నం చేయటం విశేషం. బాలిక కుటుంబ సభ్యులకు భయపెట్టి పోలీసులకు ఫిర్యాదు చేయకుండా నాయకులను పట్టుకొని రాజీమార్గంలో ప్రయత్నం చేస్తున్నాడు. గురువు దైవంతో సమానం అన్న నానుడి సభ్య సమాజం సిగ్గు పడుతుందని ఈ కీచక ఉపాధ్యాయుడికి చట్టాలు చుట్టంగా మారాయని భావించవచ్చా అని పలువురు విమర్శించుకుంటున్నారు.. వివరాల్లోకి వెళితే విజయనగరం జిల్లా రేగిడి మండలం లో గల ఓ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి బాలికపై అదే పాఠశాలలో ఆంగ్ల బోధిస్తున్న ఉపాధ్యాయుడు ఎన్నో నెలల నుంచి లైంగిక దాడి చేయడంతో బాలిక గర్భం దాల్చడం దాల్చడం ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. ఈ విషయం గ్రామాల, మండలం, నియోజకవర్గస్థాయిలో దావాలంగా చర్చలు జరుగుతున్నాయి. ఉపాధ్యాయుడు నిర్వాహకం బయటపడడంతో ఈయన పనిచేసిన పాఠశాలలో ఇంకెంత జరిగిందని కొంతమంది చెబుతున్నారు.


**ఆముదాలవలస పురపాలకసంఘం**

ఆర్.సి.నెం.422/2023/ఇ1, తేది. 26-05-2025

**ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు**

Supply and Delivery of 1.5 HP Submersible Pumpsets (2Nos) 2.100MM Dia Sluice Walls (7Nos) 3.150 MM Dia Sluice Walls (3Nos) 4.200 MM Dia Sluice Walls (2Nos) 5.250 MM Dia Sluice Walls (2Nos) 6.300 MM Dia Sluice Walls (2Nos) 7. Cost Iron Specials in Amadalavalasa Municipality ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్స్ పిలువబడుచున్నవి.

పనులు సంఖ్య - 01 అంచనా కాంట్రాక్టు విలువ : రూ. 5,62,990/- లు

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ చేయుటకు ప్రారంభపు తేది : 27-05-2025 ఉ॥ 11.00 గంటలకు

2) బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ చేయుటకు ఆఖరు తేది మరియు సమయం : తేది. 12-06-2025 మ॥ 1.00 గంట వరకు

3) బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది మరియు సమయం : తేది. 12-06-2025 మ॥ 3.00 గంటల వరకు

4) ప్రైస్ బిడ్ తెరుచు తేది : 12-06-2025 సాయంత్రం 4.00 గంటలకు

తదుపరి వివరముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

కమీషనరు, ఆముదాలవలస పురపాలకసంఘం

# ఫ్రిజ్‌లో ఎన్ని రోజులు పెట్టవచ్చు ?



ఫ్రిజ్‌లో పెడితే పదార్థాలు పాడైపోవు అనుకుంటారు చాలామంది. కానీ వాటికీ ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది. అంతేకాదు. అవి చూడ్డానికి, రుచికి బాగానే ఉంటాయి. కానీ మన ఆరోగ్యాన్ని పాడు చేసే బ్యాక్టీరియా వాటిలో అభివృద్ధి చెందుతుంది అంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ పదార్థం ఎప్పుడు ఫ్రిజ్‌లో పెట్టాలి? ఎన్ని రోజులు ఉంచాలి? తెలుసుకుందాం..

✦ ఏ కాలంలోనైనా ఫ్రిజ్‌లో ఉష్ణోగ్రత 40 డిగ్రీల ఫారన్‌హీట్ (4.4 డిగ్రీల సెల్సియస్)కు మించకుండా చూసుకోవాలి.

✦. పాలు, పాల పదార్థాలు, మాంసం, కోడిగుడ్లు, చేపలు.. వంటి త్వరగా పాడైపోయే పదార్థాలు బయటి నుంచితెచ్చిన రెండు గంట ల్లోపే ఫ్రిజ్‌లో పెట్టేయాలి. ఒకవేళ బయట ఉష్ణోగ్రత 90 డిగ్రీల ఫారన్‌హీట్ (32.2 డిగ్రీల సెల్సియస్) కంటే ఎక్కువగా ఉన్నట్లయితే తెచ్చిన గంటలోపే ఈ పదార్థాల్ని ఫ్రిజ్‌లో పెట్టాలి.

✦ గడ్డకటిని పదార్థాలను కిచెన్ ప్లాట్ ఫామ్, టేబుల్‌పై పెట్టి వాటంతటవే కరిగిపోతాయి అని వదిలేయడం మంచిది కాదు. ఎందుకంటే గది ఉష్ణోగ్రత వద్దకు చేరేసరికి ఆయా పదార్థాల్లోని బ్యాక్టీరియా రెండింతలవుతుంది. కాబట్టి కౌంటర్ టాప్స్‌పై పెట్టి ఘనీభవించిన పదార్థాల్ని అస్సలు కరిగించ కూడదు. నీటిలో/ మైక్రోవేవ్ ఒవెన్‌లో పెట్టి కరిగించడం సురక్షితం.

✦ సూప్స్, ఇతర కూరల్ని 'కాయగూరలు లేదా ఇతర మాంసాహారం కలిపి తయారుచేసినా మూడు నాలుగు రోజుల వరకు ఫ్రిజ్‌లో నిల్వ చేయచ్చు.

✦. మిగిలిపోయిన ఆహార పదార్థాలు (మాంసం, పౌల్ట్రీ, చికెన్ నగెట్స్/ ప్యాటీస్, పిజ్జా.. వంటివి ఫ్రిజ్‌లో మూడునాలుగు రోజులు ఉంచచ్చు. అలాగని అన్ని పదార్థాలను రోజుల తరబడి ఫ్రీజర్లో పెట్టి ఎప్పుడో వినియోగించడం కరక్ట్ కాదు. అయితే సాధ్యమైనంతవరకు మనం తీసుకునే ఆహార పదార్థాల్ని తాజాగా, పరిశుభ్రంగా, అప్పటికప్పుడు వండుకొని, వేడివేడిగా తీసుకోవడమే మంచిదని చెబుతున్నారు నిపుణులు. కాబట్టి వీలైనంత వరకు మిగిలిపోయిన అన్ని పదార్థాలనీ ఫ్రిజ్‌లో తోసేయకుండా జాగ్రత్త పడడం మంచిది. □

# మిస్ వరల్డ్ క్రీడల ఛాలెంజ్ విజేతలు

మిస్‌వరల్డ్ పాజెంట్-2025లో భాగంగా జరిగిన క్రీడల ఛాలెంజ్ పోటీల్లో మిస్ వరల్డ్ ఎస్టోనియా ఎలిస్ రాండ్మా విజేతగా నిలవగా ,మొదటి, రెండో రన్నరప్‌లుగా మిస్ వరల్డ్ మార్టినిక్ ఆరేలీ జోచిమ్, మిస్ వరల్డ్ కెనడా ఎమ్మా మోరిసన్‌లు నిలిచారు.

**అనాథల కోసం ... ఎలిస్ రాండ్మా**

ఈ పోటీల్లో స్వర్ణ పతకం గెలుచుకున్న రాండ్మా కిర్నాలో పుట్టి పెరిగారు. స్మూలింగ్ పూర్తయ్యాక ఐటి సిస్టమ్స్ డెవలప్‌మెంట్‌లో డిగ్రీ పూర్తిచేశారు. ఎలిస్‌కి ఆటలేకాదు.. డ్యాన్స్, మేకప్, పర్యావరణంపై ప్రత్యేక ఆసక్తి. ఈ పోటీలకు



ముందు మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్, ది మిస్‌గ్లోబ్, మిస్ ఎర్త్, టాప్ మోడల్ ఆఫ్ వరల్డ్.. వంటివాటికి తన దేశం తరపున ప్రాతినిధ్యం వహించారు. 'బ్యూటీ విత్ ఎ పర్పస్' కోసం 'సువిన్ ఐడాటా' అనే ఆన్‌లైన్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నారు. అనాథాశ్రమాల అవసరాలను గుర్తించి దాతలలో అనుసంధానించే లక్ష్యంతో ఇది నడుస్తోంది.



**ప్రకృతిపై ప్రేమ.. - ఆరేలీ జోచిమ్**

72వ అందాల పోటీ క్రీడల ఛాలెంజ్‌లో ఆరేలీ జోచిమ్ రజత పతకాన్ని అందుకున్నారు. డ్యూకోస్ ఆమె స్వస్థలం. 18 ఏళ్ల వయసులో మొదటిసారి అందాల పోటీల్లో పాల్గొని మిస్ మార్టినిక్ కిరాటాన్ని సొంతం చేసుకున్నారు. తొమ్మిదేళ్ల తర్వాత ఇప్పుడు మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీపడుతున్నారు. అథ్లెట్ అయిన ఆరేలీకి సముద్రాన్ని చూడటమన్నా, ప్రకృతిని ఆస్వాదిస్తూ హైకింగ్ చేయడమన్నా ఇష్టమట. తోటివారికి సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని చెప్పే ఆరేలీ 'మైసన్ లాన్మే' అనే సంస్థను స్థాపించి మానసిక ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నారు.


**మొదట కాదన్నా... - ఎమ్మా మోరిసన్**

స్పోర్ట్స్ ఛాలెంజ్‌లో ఎమ్మా మోరిసన్ కాంస్య పతకాన్ని అందుకున్నారు. 'ప్రపంచ సుందరి పోటీలు... సామాజిక సేవకు చక్కటి వేదిక' అంటారామె. ఒంటారియోలోని ప్రాచీన ఆదిమ తెగలో జన్మించారు. టూరిజంలో డిగ్రీ చేశారు. మిస్ కెనడా కిరీటాన్ని గెలుచుకున్నాక పదివేల అమెరికన్ డాలర్లను దాతృత్వ కార్యక్రమాలకోసం వెచ్చించారు. ఓసారి తెలిసిన వారొకరు ఎమ్మాను ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనమని అడిగారట. మొదట కాదన్నా... తర్వాత ఇవి ఆత్మసౌందర్యాన్ని ప్రతిబింబించేలా, సామాజిక సేవకు అవకాశం కల్పించేలా సాగడం తెలిసి ఒకే చెప్పారట. అందులో భాగంగా 'రీ కనెక్టింగ్ విత్ రిబ్బన్ స్కర్ట్స్' పేరుతో అమ్మమ్మ తనకి నేర్పిన అల్లికలతో మహిళలకు ఉపాధి కల్పించే ఓ ప్రాజెక్టుని రూపొందించారట. అదే ఎమ్మా గెలుపుకు కీలకమైంది.



ఎంతమంది హేళన చేసినా... అనుకున్నదానికోసం కష్టపడే తత్వమే తనని ముందుకు నడిపిస్తారామె. □

# ఇంట్లో మేనిక్యూర్..



చేతులు కోమలంగా, గోళ్లు ఆరోగ్యంగా కనిపించాలంటే మేనిక్యూర్ అవసరమే. దీన్ని ఇంట్లోనే ఎలా చేసుకోవాలంటే..

✦ ముందుగా గోళ్లపై ఉన్న నెయిల్ పాలిష్ తొలగించండి. ఆపై అరచెంచా ఉప్పు, కొద్దిగా బాదం నూనె, కాస్త నిమ్మరసం కలిపిన మిశ్రమంలో కనీసం 10 నిమిషాలపాటు గోళ్లను నానబెట్టండి. దీనివల్ల గోళ్లు శుభ్రపడటమే కాదు... పసుపు తగ్గి ప్రకాశిస్తాయి. చేతులు టాన్ తగ్గి మెరిసిపోతాయి.

✦ .రెండో దశలో గోళ్లను కత్తిరించి రౌండ్, స్క్వేర్, ఓవల్... ఇలా మీకు నచ్చిన రూపు ఇవ్వండి. ఆపై గోరువెచ్చని నీళ్లలో రెండు చుక్కల షాంపూ లేదా బాడీవాష్ కలిపి అందులో కనీసం పది నిమిషాలు చేతుల్ని నాననివ్వండి.

✦ తర్వాత ఆరెంజ్ స్టిక్ లేదా క్యూటికల్ పుషర్ చుట్టూ ఉన్న మృతచర్మాన్ని తొలగించండి. ఆపై ఆలివ్ ఆయిల్తో రుద్దాలి. తర్వాత చిన్న బ్రష్ తీసుకుని గోళ్లపై రుద్దితే సరి. మురికి వదులుతుంది. ఇప్పుడు చెంచా చొప్పున పెరుగు, పంచదార, తేనె కలిపిన మిశ్రమాన్ని చేతులకు రాసి వేళ్లతో వలయాకారంగా స్క్రాబ్ చేయండి.

✦ చివరగా చేతుల్ని చల్లటి నీళ్లతో కడిగేసి కాస్త బాదం నూనె రాసి మరోసారి మృదువుగా మర్దన చేయండి. వారానికోసారి ఇలా చేయడంవల్ల చేతులు నాజూగ్గా కనిపిస్తున్నాయి. ఆరోగ్యంగానూ ఉంటాయి. గిన్నెలు తోమడం, బట్టలు ఉతకడం వంటి పనులు ఎక్కువగా చేసేవారు... రోజూ రాత్రిపూట గ్లిజరిన్ రాయడాన్ని అలవాటుగా మార్చుకోండి. □

# ఇన్‌స్టంట్ పల్లీ పౌడర్

ఇడ్లీ, వడ, దోశ ఇలా ఏ టిఫిన్ చేసినా.. అందులోకి పల్లీ పచ్చడి ఉండాల్సిందే. అప్పటికప్పుడు చట్నీ చేయాల్సిన పని లేకుండా రెడీమేడ్గా ఉందనుకోండి. సగం పని తగ్గినట్లే అందుకోసం ముందుగానే పౌడర్ చేసిపెట్టుకోవచ్చు. ఈ ఇన్‌స్టంట్ పల్లీ చట్నీ కోసం.. పల్లీలు అర కప్పు, పుట్నాలపప్పు ముప్పావు కప్పు, ఆవాలు, మినప్పప్పు, జీలకర్ర చెంచా చొప్పున, కారం ముప్పావు చెంచా, ఉప్పు రుచికి తగినంత నూనె, ఎండుమిర్చి 8, వెల్లుల్లి తరుగు చెంచా, కరివేపాకు రెండు రెబ్బలు, రెండు రెబ్బలు, చింతపండు కడాయిలో పల్లీలను వేయించి పళ్లెంలోకి తీయాలి. తర్వాత పుట్నాలపప్పు, వెల్లుల్లి, ఆరు ఎండుమిర్చిలను వేయించాలి. అందులో చింతపండు వేసి.. తేమ పోయేదాకా వేయించి తీయాలి. అన్నీ చల్లారాక మిక్సీ జార్లో వేసి గ్రైండ్ చేయాలి. కడాయిలో నూనె కాకనిచ్చి.. ఆవాలు, మినప్పప్పు, జీలకర్ర, మిగిలిన ఎండుమిర్చి, కరివేపాకులను ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక, గ్రైండ్ చేసిన పొడి జతచేసి కలియతిప్పుతూ ఒక నిమిషం వేయించాలి. చల్లారిన తర్వాత తడిలేని గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకోవాలి. అవసర మైన ప్పుడు తగినంత పొడిని కాసిని వేడినీళ్లలో కలిపా మంటే.. రోజూ చేయాల్సిన శ్రమ తప్పుతుంది. తాజా పల్లీ చట్నీ తిన్నట్టే ఉంటుంది. □



# సన్‌ఫ్లవర్ గింజలతో మెరుపు !



చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే. ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.

**చర్మం శుభ్రపడటానికి..**

సన్‌ఫ్లవర్ గింజలతో తయారుచేసిన స్క్రబ్ ఉపయోగించడం ద్వారా చర్మం, చర్మరంధ్రాలు శుభ్రపడి కొత్త కళ సంతరించుకొంటుంది. ఈ ఫలితాన్ని పొంద డానికి.. అరకప్పు పొద్దుతిరుగుడు గింజలను తీసుకొని మిక్సీలో వేసి పొడిలా తయారు చేసుకోవాలి.దీనికి కొద్దిగా నీరు కలిపి చిక్కటి మిశ్రమంలా చేసుకొని గాజు సీసాలో వేసి ఫ్రిజ్‌లో భద్రపరచుకోవాలి. ఈ మిశ్రమంతో రోజూ ముఖాన్ని మెడను రుద్దుకొంటూ ఉంటే. చర్మం శుభ్రపడటంతోపాటు తగిన పోషణ అంది ఆరోగ్యంగా తయారవుతుంది.

**పొడిబారిన చర్మానికి...** పొద్దుతిరుగుడు గింజలను రెండు నుంచి మూడు గంటల పాటు ఎండలో ఉంచాలి. ఆ తర్వాత వాటిని మిక్సీలో వేసి పొడిలా చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు మరీ మెత్తగా కాకుండా.. కాస్త గరుకుగా ఉండేలా చూసుకోవాలి. దీన్ని గాజు సీసాలో భద్రపరుచుకోవాలి. ఇలా తయారుచేసిన పొడిని టీస్పూన్ పరిమాణంలో తీసుకొని.. దీనికి మరో టీస్పూన్ వెన్న తొలగించని పాలు, చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పావుగంట నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఈ ప్యాక్ ముఖంపై పేరుకొన్ని మురికిని తొలగిస్తుంది. చర్మానికి తేమనందించి పొడి చర్మం సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. అలాగే



చర్మఛాయ సైతం మెరుగుపడుతుంది. ఈ ప్యాక్‌ని వారానికోసారి వేసుకోవడం ద్వారా చక్కటి ఫలితం కనిపిస్తుంది.

**మిశ్రమ చర్మతత్వం ఉంటే..** మిశ్రమ చర్మతత్వం కలిగిన వారికి చర్మంపై ప్యాచెస్ మాదిరిగా అక్కడక్కడా పొడిగా కనిపిస్తూ ఉంటుంది. ఇలాంటి వారికి పొద్దుతిరుగుడు గింజలతో తయారుచేసిన ఫేస్‌ప్యాక్ చక్కగా నప్పుతుంది. దీనికోసం పై పద్ధతిలో తయారుచేసి పెట్టుకొన్న సన్‌ఫ్లవర్ గింజల పొడిని టీస్పూన్ తీసుకోవాలి. దీనికి కొద్దిగా గంధం పొడి, రోజ్‌వాటర్ కలిపి మిశ్రంగా తయారుచేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత తడివస్త్రంతో ముఖం తుడుచుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖంపై డ్రై ప్యాచెస్ పోవడంతో పాటు చర్మం సైతం అందంగా కనిస్తుంది. □

# చకచకా చేసేయొచ్చు..



బరువు తగ్గడానికో.. మధుమేహం వల్లో లేదా ఇతర కారణాల మూలంగానో చపాతీలు తినేవాళ్లు ఎందరో ఉంటారు. ఇవి తినడానికి ఎంతో రుచిగా ఉంటాయి కానీ పిండి కలపాలంటేనే కాస్త విసుగ్గా ఉంటుంది. ఆ పనిని సులువు చేసేందుకు వచ్చిందే 'సిలికాన్ నీడింగ్ అండ్ రోలింగ్ మ్యాట్. గిన్నెలో పిండి కలుపుతుంటే, రొట్టెల పీట మీద చపాతీ చేస్తున్న ప్పుడూ చేతులతోపాటు, పీటకూ పిండి అతుక్కు పోతుంది. కానీ ఈ సిలికాన్ మ్యాట్ మీ దగ్గర ఉంటే ఇక అలాంటి సమస్యే ఉండదు. పిండి కలపడం, రొట్టె చేయడం కూడా చకచకా అయి పోతాయి. చాలా సౌలభ్యంగా ఉండే ఈ మ్యాట్ నచ్చితే మీరూ ఒకటి కొనుక్కోండి. పైగా దీన్ని శుభ్రం చేయడం కూడా చాలా తేలిక. □



# శాకాహారంతో మెనోపాజ్ లక్షణాలకు చెక్ !

మెనోపాజ్ దశలో రుతుక్రమం ఆగడం, వేడి ఆవిర్లు, నిద్రలేమి, బరువు పెరగడం, భావోద్వేగాల్లో మార్పులు... తదితర లక్షణాలు ఉంటాయి. జీవక్రియలోనూ మార్పులు చోటుచేసుకుంటాయి. శాకాహారానికి ప్రాధాన్యమిస్తే ఈ మెనోపాజ్ లక్షణాల తీవ్రతను తగ్గించవచ్చు అంటోందో పరిశోధన, పప్పుదినుసులు, ఆకుకూరలూ కూరగాయలను అధిక మోతాదులో తీసుకోవడంతోపాటు, భిన్నమైన రకాలు ఉండేలా చూసుకోవాలంటున్నారు లండన్‌లోని కింగ్స్ కాలేజీ. ఒక ఆరోగ్య, పోషకాహార యాప్‌ని ఉపయోగించే 7వేల మంది మహిళలను ఈ పరిశోధ నకు ఎంపికచేసింది. వాళ్లంతా శాకాహారానికి మారిన ఏడు నెలల తర్వాత మెనోపాజ్ లక్షణాల్లో తీవ్రత మూడో వంతు తగ్గినట్లు తెలుస్తోంది. పోస్ట్ మెనోపాజ్ దశలోని మహిళల్లో ఈస్ట్రోజన్ స్థాయులు తగ్గడం మూలాన చక్కెరలూ, కొవ్వులతో కూడిన ఆహారం తీసుకుంటే పొట్టలోని సూక్ష్మజీవుల వ్యవస్థ మారుతుంది. బదులుగా ఈ దశలో ఉండే మహిళలు ప్రొటీన్ అధికంగా ఉండే నట్స్, విత్తనాలు, బీన్స్, పప్పులు తీసుకోవడం మేలంటున్నారు పరిశోధకురాలు ఫెడెరికా అమాటి. పై విషయాన్ని దృష్టిలో పెట్టుకుని వారంలో 30 విభిన్న శాకాహార పదార్థాల్ని తీసుకుంటే ఎంతో మేలు అంటారు. □



# మహాభారతము

ఆధ్యాత్మికం



రైభ్యుడు, భరద్వాజుడు గొప్ప తపస్వులు, మంచి మిత్రులు. ఆరణ్యంలో ఆశ్రమాలు నిర్మించుకొని తపస్సు చేసేవాళ్లు. భరద్వాజుడి కొడుకు యవక్రీతుడు ఒక రోజు రైభ్యుని ఆశ్రమానికి పోయి రైభ్యుడి కొడల్ని చూసి ఆమె అందచందాలకు మోహితుడై తనకోరికను తెలిపాడు. ఆమె చాకచక్యంగా తప్పించుకొనిపోయి, ఏడుస్తూ రైభ్యుడికి విషయాన్ని వివరించింది. కోపంతో రైభ్యుడు తన జటలను రెండు ఊడపెరిగి అగ్నిహోత్రంలో వేశాడు. ఒక జట నుండి చాలా అందమైన స్త్రీ, మరొక్క దాన్నుండి రెండు కోరలతో వున్న భయంకర ఆకారంగల రాక్షసుడు, ఉద్భవించి బయటికి వచ్చారు. మహర్షీ! ఏమి ఆజ్ఞ? అన్నారు. రైభ్యుడు వారితో, మీరు వెళ్ళి యవక్రీతుణ్ణి సంహరించండి అన్నాడు. ముందు ఆసుందరాంగి వెళ్ళి యవక్రీతుడితో సరసాలాడుతూ అతడి కమండలాన్ని తీసేసికొంది. దాంతో అతడు అపరిశ్రుడై తపశ్శక్తిని కోల్పోయాడు. ఇక వెంటనే రాక్షసుడు వచ్చి యువక్రీతుణ్ణి తన శూలంతో పొడిచి చంపాడు. సుందరాంగి, రాక్షసుడు రైభ్యుని వద్దకు వెళ్లి యవక్రీతుణ్ణి చంపామని చెప్పారు. ఆ మహర్షి వారిద్దరికీ వివాహం చేసి పంపారు. భరద్వాజుడు ఆశ్రమానికి వచ్చి తన కొడుకు చచ్చిపిడి ఉండటాన్ని చూసి శోకాన్ని భరించలేక కొడుకు చితిలో పడి తానూ మరణించాడు. ఇది మనకు మహాభారత ములో అరణ్యపర్వము తృతీయాస్వాసము పుటలు 298-299లో కనపడే కథ (రామకృష్ణ మఠ ప్రచురణ) కోపమనేది ఎంతటి తపస్సులచేనైనా ఎంతటి ఘోర కృత్యాలనైనా చేయిస్తుందని తెలుపుతుంది ఈ కథ. తన మిత్రుడు భరద్వాజుడు అను స్పృహను కూడా కోల్పోయి రైభ్యుడు భరద్వాజుని కుమారుడైన యవనరకీతుణ్ణి చంపించాడు. యవక్రీతుడు చేసిన నేరం ఏమంత ఘోరమైనదికాదు, ఒక హెచ్చరికతో సరిదిద్దవచ్చు. కానీ రైభ్యుడు ఒకేసారి అతనికి చావును విధించాడు. మిత్రుని కొడుకని కనికరించలేదు. అతని కోసం మిత్రునికీ కూడా మృత్యువయింది. కోపం తెచ్చిపెట్టే దుష్ఫలితాల్ని చెప్పి దాని పట్ల జాగ్రత్త వహించమని బోధిస్తుంది. ఈ కథ. ఇక కొడుకుపైనున్న మమకారం భరద్వాజుడంతటి తపస్విని ఆత్మహత్యకు పురికొల్పింది. అందుకే అహంకారమమకారాలుండరాదంటుంది వేదాంతం. వివేకవంతునికి మహాభారతం విజ్ఞాన ఖనే.

- రాచమడుగు శ్రీనివాసులు.

# పిల్లల ముందు పరుష పదజాలం వద్దు !

ప్రస్తుతం టివిలు, సామాజిక మాధ్యమాల వల్ల సమాజంలో చోటుచేసుకునే ప్రతి సంఘటన గురించి పిల్లలు సైతం తెలిసిపోతోంది. ఈ క్రమంలో ఎటువంటి పరిస్థితుల్లోనైనా సరే మహిళలపైన పురుషుల తన బలాన్ని ప్రదర్శించడం తప్పు అనే సంకేతాన్ని పిల్లలకు చేరేలా చేయాలే తప్ప జరిగిన ఘటనల్లో పురుషుడి పాత్ర తగ్గించి మహిళలని మాత్రమే బాధ్యురాలిని చేయకూడదు. అలాగే అబ్బాయిలు చేసే పనిని అమ్మాయిలు చేస్తున్నప్పుడు కూడా అది అబ్బాయిల పని నీకెందుకు? అమ్మాయిలెవరైనా ఇలా చేస్తారా? అంటూ వేరు చేసి కించపరిచేలా మాట్లాడకూడదు.

**.సానుకూల పదజాలంతోనే...** పది చేతి దెబ్బల కంటే ఒక్క మాట గుండెను పగిలేలా చేయగలదు. కొంతమంది తల్లిదండ్రులు పిల్లల ముందే పరుష పదజాలాన్ని ప్రయోగిస్తుండడం నేటి సమాజంలో భాగమైపోయింది. ఆడ, మగ మధ్య వ్యత్యాసం ఉందని అపోహపడడానికి, పరుషుడంటే బలవంతుడు అనే బీజం పిల్లల నరనరాల్లో నాటుకుపోవడానికి తల్లిదండ్రులు ఉపయోగించే పురుష పదజాలమై కారణమవుతుంది. అందుకే ఇటువంటి విషయాల్లో ముందు తల్లిదండ్రులకు శిక్షణ అవసరం అంటున్నారు మానసిక నిపుణులు. ముందు మనం మాట్లాడే మాటలు సానుకూలంగా ఉంటే.. చేతలు కూడా సానుకూలంగా మారతాయనే సత్యాన్ని తల్లింద్రులు అర్థం చేసుకోవాలి.



**ప్రతికూల ధోరణులకుదూరంగా. ...**

పిల్లలకు ఇంట్లో సానుకూల వాతావరణాన్ని ఏర్పరచడం ఎంత అవసరమో బయట నుంచి వారు ఎటువంటి ప్రతికూల ధోరణులను అలవర్చుకోకుండా ఉండడం కూడా అంతే అవసరం. ప్రత్యేకించి సినిమాలు, కొన్ని రకాల టివి షోలు, స్నేహితుల ప్రభావం వల్ల పిల్లలు నెగెటివిటీకి ఎక్కువ ఆకర్షితులయ్యే ప్రమాదం ఉంటుంది. ప్రతి అంశంలోనూ మంచి, చెడుకి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గ్రహించేలా పిల్లలకు శిక్షణ ఇవ్వాలి. □

# 30న 'షష్టిపూర్తి' విడుదల

డా.రాజేంద్ర ప్రసాద్, నటి అర్చన ప్రధాన పాత్రల్లో రూపేశ్ హీరోగా, నిర్మాతగా పవన్ ప్రభ తెరకెక్కించిన చిత్రం షష్టిపూర్తి. ఈ మూవీలో ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రను పోషించారు. ఈ సినిమాను మే 30న విడుదల చేయబోతోన్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో దర్శకుడు పవన్ ప్రభ షష్టిపూర్తి గురించి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే..నేను హోటల్ మేనేజ్మెంట్‌చేశాను. మా ఇంట్లో అంతా ట్రెడిషనల్ సింగర్స్ ఉంటారు. నాకు చిన్నతనం నుంచే సినిమాలపై మక్కువ ఏర్పడింది. సినిమాలతోనే మనం మంచిని చెప్పగలమని నమ్ముతాను. అలా నేను చివరకు ఇండస్ట్రీలోకి వచ్చాను. ఫిట్టింగ్ మాస్టర్ సినిమాకు డైరెక్షన్ టీంలో పనిచేశాను. ఆ సినిమాలో ఓ చోట, ఓ చిన్న సీన్‌లో కూడా నేను కనిపిస్తాను. సినిమా విషయంలో నాకు చాలా గ్యాప్ వచ్చింది. ఇన్నేళ్లలో సినిమా అంటే ఏంటో ఇంకా నేర్చుకున్నాను. నేను ఈ షష్టిపూర్తి గురించి చాలా చోట్ల తిరిగాను. ఇళయరాజా కావాల్సిందే అని ముందు నుంచీ ఫిక్స్ అయ్యాను. ఇళయరాజా ఎలా వస్తారు? అని చాలా మంది అంటుండే వారు. ఫ్యామిలీ డ్రామాకు ఎక్కువ క్యాస్టింగ్ కావాల్సి ఉంటుంది. ఇలాంటి చిత్రాలకు డేట్లు అడ్జస్ట్ అవ్వాలి.. షూటింగ్‌కి టైం పడుతుంది. కానీ నేను ఈ సినిమానే చేయాలని ఫిక్స్ అయ్యాను. అందుకే ఇన్నేళ్లు పట్టింది. మాది చాలా పెద్ద ఉమ్మడి కుటుంబం.



నాకు అందరి ప్రేమ తెలుసు. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, పిన్నమ్మ, పెద్దమ్మ, మేనత్త ఇలా అందరి మధ్య పెరిగాను. కానీ ఇప్పుడు కొందరికి అమ్మానాన్నలు కూడా బరువు అవుతున్నారు. నడి రోడ్డు మీద వారిని వదిలేస్తున్నారు. అమ్మానాన్నల గొప్పదనాన్ని, ప్రేమ విలువను చెప్పాలనే ఉద్దేశంతోనే షష్టిపూర్తిని తీశాను. ఇప్పటి వరకు షష్టిపూర్తి గురించి చూసిన దాని కంటే మే 30వ తేదీని మీరు సర్ ప్రైజ్ అయ్యే అంశాలెన్నో సినిమాలో ఉంటాయి. షష్టిపూర్తి విషయంలో నేను ముందు నుంచీ చాలా క్లారిటీతో ఉన్నాను. రాజేంద్ర ప్రసాద్, అర్చనని నేను మళ్లీ రెండో టేక్ అని అడగాలంటే ఎంత ధైర్యం కావాలి. ఎందుకు అని వారు ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పేలా, క్లారిటీ ఇచ్చే స్థాయిలో నేను ప్రిపేర్ అవ్వాలి. అసలు వాళ్లు ఎలా చేయాలో చెప్పే స్థాయిలో నేను ఉండాలి. వాళ్లని యంగ్ లుక్‌లోకి తీసుకెళ్లి.. మళ్లీ ఓల్డ్ లుక్‌లోకి తీసుకు వచ్చాను. ఓ స్ట్రిక్ట్ మదర్ ఎలా ఉంటారో అలానే చూపించాను. ఓ జోవియల్ ఫాదర్ ఎలా ఉండాలో అలా రాజేంద్ర ప్రసాద్‌ని చూపించాను. షష్టి పూర్తి ట్రైలర్‌ను అందరూ మెచ్చుకుంటారు. సినిమాలో ఏదో విషయం ఉందని అంతా అంటున్నారు. మరీ ముఖ్యంగా బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ గురించి మాట్లాడుతున్నారు.

# 'థగ్ లైఫ్' పైనే మా నమ్మకం

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హైయాక్షన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా థగ్ లైఫ్. ఈ భారీ చిత్రం జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా సెన్సేషన




క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. ఈ సందర్భంగా చెన్నైలో భారీ ఆడియో లాంచ్ ఈవెంట్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోక నాయకుడు కమల్ హాసన్ మాట్లాడుతూ ఈ జర్నీలో నాతో కలిసి ఎందరో ఉన్నారు. ఇప్పటికీ వారు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. గుండెల్లో ఎంతో కన్నీరుంది. సంతోషంతో వచ్చే కన్నీరుంది.. బాధతో నిండిన కన్నీరు కూడా ఉంది. ఎంతో మంది, ఎన్నో తరాలుగా నన్ను ఆదరిస్తున్నారు. వారికి ధన్యవాదాలు తప్ప మరేం చెప్పలేను. నేను సినిమాకు పెద్ద అభిమానిని. థగ్ లైఫ్ సినిమా గురించి మాట్లాడాలంటే ముందుగా ఎ.ఆర్.రెహమాన్ గురించి. ఇళయ రాజా తర్వాత తన సంగీతంలో నన్ను ముంచెత్తింది రెహమానే. వారిద్దరూ మన దక్షిణాది గర్వపడే గొప్ప కళాకారులు వారు. వారి వయసు మనం లెక్కపెట్టలేం. నన్ను, మణిరత్నంగారిని కలిపింది సినిమానే. ప్రేక్షకులు మమ్మల్ని చూసి వేసే విజిల్స్ మాకోసమే కాదు..సినిమా కోసం కూడా అని నాకు తెలుసు. నేను ఇక్కడున్నందుకు సంతోషపడుతున్నాను. సినిమాటోగ్రాఫర్ రవి కె.చంద్రన్‌గారు గొప్ప టెక్నీషియన్.హాలీవుడ్ రేంజ్‌కు వెళ్లాల్సిన టెక్నీషియన్. ఆయనతో పని చేయటాన్ని గర్వకారణంగా భావిస్తాం. అన్బరివు గొప్ప యాక్షన్ సన్నివేశాలను కంపోజ్ చేశారు. ఇక నటీనటుల విషయానికి వస్తే అందరూ భవిష్యత్తులో గొప్పవారు అవుతారు. శింబు తనెంత గొప్ప స్థాయిని చేరుకుంటాడో నాకు తెలుస్తుంది. ఈ సమూహాన్ని ముందుక నడిపే నాయకుడిగా శింబు ఎదుగుతాడు. ఆ బాధ్యత తనకుంది. త్రిష గురించి చెప్పాలంటే బాహ్య సౌందర్యమే కాదు.. మానసికంగా ఎంతో అందమైనవారు. మరోవైపు జీవాగా నటించిన అభిరామి.. గొప్పగా నటించారు. అశోక్ సెల్వన్‌ను చూస్తుంటే నాజర్‌ను చూస్తున్నట్లే అనిపించింది. నాజర్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సినిమాను చూసేటప్పుడు అందరూ ఎంతో సంతోషిస్తారు. కానీ తీసేటప్పుడు చాలాసమస్యలను దాటిచిత్రీకరించాల్సి ఉంటుంది. అలాంటి సమస్యలను నేను ఎన్నింటినో దాటి వచ్చాను. అందుకు కారణం.. అభిమానులే. వారికి నేను ఎలా ధన్యవాదాలు చెప్పలో కూడా తెలియటం లేదు. అలాంటి వారి కోసమే నేను రాజకీయాల్లోకి వచ్చాను. నేను ముఖ్యమంత్రి కావటానికో, ఎం.ఎల్.ఎ, ఎం.పి నోమకావటానికి రాజకీయాల్లోకి రాలేదు. ఓ ఎం.ఎల్.ఎ ఏం చేస్తాడో దాన్ని తమిళనాడుకి మెల్లగా చేస్తున్నాం. నాతో పాటు ఉన్నవారందరూ ఇప్పుడు సమాజంలో పెద్దవారిగా ముందుకు నడుస్తున్నారు. అది నాకెంతో గర్వంగా ఉంటుంది. రేపు శింబు కూడా తన వారిని అలాగే ముందుకు తీసుకెళ్లాలి.

# 'కుబేర' సెకండ్ గ్లింప్స్

ధనుష్ నాగార్జున హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్‌ప్యాక్డ్ డ్రామా కుబేర సెకండ్ గ్లింప్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రాన్స్ ఆఫ్ కుబేర్ఠ పేరుతో ఉన్న ఈ వీడియో, ప్రేక్షకులను కుబేర డార్క్ అండ్ హిప్నోటిక్ వరల్డ్‌లోకి తీసుకెలుతోంది. సినిమాలోని కీలక పాత్రలను, వారు క్రియేట్ చేయబోయే తుఫానును అద్భుతంగా ప్రజెంట్ చేసింది. ముగ్గురు నేషనల్ అవార్డ్ విన్నర్స్ ధనుష్, విజనరీ డైరెక్టర్ శేఖర్ కమ్ముల, రాక్ స్టార్ శ్రీ ప్రసాద్ కలిసి గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతున్నారు. ఈ సినిమా లార్జర్ దెన్ లైఫ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుందని ట్రాన్స్ ఆఫ్ కుబేర ప్రామిస్ చేస్తోంది. ఈ ఎక్సయిటింగ్ టీజర్‌లో డీఎస్‌పీ మ్యూజిక్ హైలైట్‌గా నిలిచింది. నాది నాది నాది నాదే ఈ లోకమంతా అనే హిప్నాటిక్ కోరస్ అదిరిపోయింది. నంద కిషోర్ రచించిన ఈ పాటను ధనుష్, హేమచంద్ర వేదాల కలిసి తన డైనమిక్ వోకల్స్‌తో అదరగొట్టారు. ఎస్.పి.అభిషేక్, శెణ్బగరాజ్, సాయి శరణ్, శ్రీధర్ రమేష్, భరత్ కె రాజేశ్ తమ ఎనర్జిటిక్ వోకల్స్‌తో హార్మోనీలను యాడ్ చేశారు. ఈ పాట కుబేర వరల్డ్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది.నాగార్జున



ఫవర్ ఫుల్ అండ్ ఎమోషనల్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టారు. ఆయన పాత్ర బలమైనది, భావోద్వేగంతో కూడినది, విలువలతో నడుచుకునే వ్యక్తిలా కనిపించినా అంతర్గతంగా ఎన్నో ప్రశ్నలతో ఉన్నట్టుగా ఉంది. ఆయన పాత్రను మంచో చెడో అనలేని విధంగా రూపొందించటం సినిమా పట్ల ఎక్సయిట్మెంట్ మరింతగా పెంచుతుంది.

# సంక్రాంతి కానుకగా 'అనగనగా ఒక రాజు'

తనదైన ప్రత్యేక కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న బ్లాక్ బస్టర్ మెషిన్ నవీన్ పొలిశెట్టి మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ అనగనగా ఒక రాజుతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే చిత్ర బృందం విడుదల చేసిన మోషన్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంతో నవీన్ పొలిశెట్టి థియేటర్లలో నవ్వుల పండుగను తీసుకురాబోతున్నాడని మోషన్ పోస్టర్ తోనే అర్థమైంది. తెలుగు సినీ అభిమానులు సంక్రాంతి పండుగను సినిమా పండుగలా భావిస్తుంటారు. ముఖ్యంగా సంక్రాంతి సమయంలో ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లకు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ ఉంటుంది. ఈ క్రమంలోనే పండుగకి సరైన సినిమాగా అనగనగా ఒక రాజు వచ్చే సంక్రాంతికి థియేటర్లలో అడుగుపెట్టనుంది. తెలుగు సినీ పరిశ్రమలో వరుస విజయాలతో దూసుకుపోతున్న మీనాక్షిచౌదరి అనగనగా ఒక రాజులో నవీన్ పొలిశెట్టికి జోడిగా నటిస్తున్నారు. ఈ చిత్రం మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రేక్షకులను సరికొత్త వినోదాన్ని అందించేలా ఈ చిత్రాన్ని మలుస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. పండుగ రుచికి సరిగ్గా సరిపోయేలా ఆయన తనదైన మ్యూజిక్‌తో మరోసారి మ్యాజిక్ చేయనున్నారు.



ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ సంస్థలు కొన్నేళ్లుగా వరుస ఘన విజయాలను సొంతం చేసుకుంటున్నాయి. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన డాకు మహారాజ్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. 2026 సంక్రాంతికి అనగనగ ఒక రాజుతో మరో పండగ విజయాన్ని ఖాతాలో వేసుకోవడానికి సిద్ధమవుతున్నారు. తారాగణం: నవీన్ పొలిశెట్టి, మీనాక్షిచౌదరి
ఛాయాగ్రహణం: జె. యువరాజ్
సంగీతం: మిక్కీ జె. మేయర్.

# ఘనంగా భావయామి పుస్తక ఆవిష్కరణ!

సీతాయణం చిత్ర దర్శకుడు ప్రభాకర్ ఆరిపాక రచించిన కథల సంపుటి భావయామి పుస్తక ఆవిష్కరణోత్సవం హైదరాబాద్ ప్రసాద్ ఫిలిం ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. దర్శకుడు వైవిఎస్ చౌదరి, దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్ నటులు అజయ్ ఘోష్, గుండు సుదర్శన్, గేయ రచయిత సురేంద్ర కృష్ణ, డియర్ కామ్రేడ్ దర్శకుడు భరత్ కమ్మ, ప్రముఖ కథా రచయిత మహమ్మద్ ఖదీర్ బాబు, సీనియర్ నిర్మాత వేమూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణ సభకు ప్రముఖ నటుడు, రచయిత డా. తనికెళ్ల భరణి ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా



తనికెళ్ల భరణి మాట్లాడుతూ, ఒకప్పుడు రచయితలు తమ పుస్తకం తామే రాసుకుని వాళ్లే ప్రింట్ చేసుకుని వాళ్లే అమ్ముకునే స్థితి నుంచి ఈరోజు పుస్తకం సింహాసనంపై కూర్చుని రచయిత గర్వపడే విధంగా పాఠకుల ముందుకు పుస్తకాన్ని తీసుకొచ్చిన ఘనత పబ్లికేషన్ సంస్థలదేనన్నారు. ఇలాంటి అద్భుతాలు అన్విక్షికి వంటి సంస్థలు రావడం వల్లే సాధ్యమైందన్నారు.పాఠకులు, రచయితలు ఇటీవల కాలంలో బాగా పెరిగారని కొత్త రచయితల రాక వలన లక్షల్లో పుస్తకాలు అమ్ముడుపోయే విధంగా అద్భుతాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పుడే విడుదలైన భావయామి పుస్తకంలో మంచి కథలు ఉన్నాయని రచయితను అభినందించారు.

# 'భైరవం' ప్రిరిలీజ్ ఈవెంట్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెల్తుతోంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గాడా సమర్పిస్తున్నారు. ఈ సినిమా మే 30న సమ్మర్ సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. మీరందరూ కూడా మాకు మంచి హిట్ పడాలని కోరుకుంటున్నారు. అది మాకు తెలుస్తుంది. ఈ సినిమాల్లో పని చేసిన సాంకేతిక నిపుణులకు నటీనటులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ఇరగదీశారు. మే 30న మీరందరూ సినిమా చూసి మా టీమ్ అందరిని బ్లెస్ చేయాలి అని కోరుకుంటున్నాను. సినిమా మీ అందరికీ ఒక అద్భుతమైన ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. ఒక మంచి సినిమా చూసామనే సాటిస్ఫాక్షన్ ఉంటుంది. ఈ సినిమా కోసం మేము చాలా కష్టపడి ఇష్టపడి మీ అందరికీ ఒక మంచి సినిమా ఇవ్వాలని ఇవ్వాలని ఉద్దేశంతో చేసాం. డైరెక్టర్ విజయ సినిమాని చాలా కష్టపడి తీశారు. ఆయన హార్డ్ వర్క్ ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తుంది. ఈ సినిమా ఫైనల్ కట్ చూశాను. అదిరిపోయింది. మామూలుగా ఉండదు. మే 30న మనందరికీ పెద్ద పండగ. ఆ పండగలో మీరందరూ భాగం కావాలని కోరుకుంటున్నాను. రాధా మోహన్ లాంటి నిర్మాతలు ఇండస్ట్రీలో ఉండాలి. మనోజ్ అన్నకి రోహిత్‌కి అతిథి ఆనంద్‌కి ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. సినిమా అద్భుతంగా ఉండబోతుంది. సక్సెస్ మీట్‌లో మాట్లాడుకుందాం. లవ్ యు ఆల్ అన్నారు హీరో మంచు మనోజ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమా మే 30న రిలీజ్ కాబోతుంది. చాలా ఆనందంగా ఉంది. రోహిత్ నేను సాయి సొంత బ్రదర్స్ లాగే ఉన్నాం. ఈ సినిమాతో మా బంధం మరింత పెరిగింది. కలకాలం అది ఇలాగే ఉండాలని ఆ దేవున్ని కోరుకుంటున్నాను. అతిథి ఈ సినిమాలో పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది. ఆనంది గారితో కలిసి వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. మా టీమ్ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. సినిమా అనేది కులం చూడదు.





త్రిష నయా లుక్

# తెలుగు, హిందీలో 'డకాయిట్' గ్లింప్స్

అడివి శేష్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియన్ థ్రిల్లర్ డకాయిట్ ఫైర్ గ్లింప్స్ తెలుగు, హిందీలో రిలీజ్ అయ్యింది. ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్‌తో ఫైర్ గ్లింప్స్ అదిరిపోయింది. శేష్, మృణాల్ ఠాకూర్ మధ్య ఉద్రిక్త క్షణంలో గ్లింప్స్ ప్రారంభమోతోంది. సానుభూతితో నిండిన వాయిస్‌లో శేష్ ఆమెను జూలియట్ అని పిలుస్తాడు, అందరూ ఆమెకు అన్యాయం చేశారని చెబుతాడు. కానీ వెంటనే అతని వాయిస్ మారుతుంది. నేను నిన్ను మోసగించడానికి రాలేదు, అంతకంటే ఎక్కువ చేస్తా అని మిస్టీరియస్ స్మైల్‌తో శేష్ చెప్పే డైలాగ్ అదిరిపోయింది. నెక్స్ట్ ఎపిసోడ్, ఖైదీ యూనిఫాంలో జైలు వ్యాన్‌లో వున్న శేష్ కూల్‌గా తన నోటి నుండి ఒక కీని బయటకు తెస్తాడు. తర్వాత ఓ రైలు వ్యాన్ మీదుగా దూసుకెళ్తుంది. చివరి సన్నివేశంలో, మృణాల్ అతని పక్కన కూర్చుంటుంది, శేష్ ఫైరింగ్ చేస్తాడు. ప్రేమ, ప్రతీకారం, మోసంతో నిండిన ఓ గొప్ప కథకు ఇది నాంది. విజువల్‌గా డకాయిట్ ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. అడివి శేష్ ఇంటెన్స్ అండ్ రగ్గడ్ పాత్ర కోసం పూర్తిగా మేకోవర్ అయ్యారు. మదనపల్లె యాసలో అదరగొట్టాడు. అతని వాయిస్ మాడ్యులేషన్, ఎక్స్ ప్రెషన్స్ అద్భుతంగా వున్నాయి. హిందీ వెర్షన్‌కు కూడా తనే డబ్బింగ్ చెప్పారు. అది అద్భుతంగా వచ్చింది. మృణాల్ ఠాకూర్ స్ట్రాంగ్ క్యారెక్టర్‌లో కనిపించింది. అనురాగ్ కశ్యప్ ప్రజెన్స్ ఇంపాక్ట్ ఫుల్‌గా వుంది. దర్శకుడు షానియల్ డియో విజువల్ ప్రజెంటేషన్ అదరగొట్టాడు. టీజర్ సినిమా స్కేల్ ఎంత బిగ్గర్‌గా వుంటుందో తెలియజేసింది. భీమ్స్ సిసిరోలియో నేపథ్య సంగీతం ఎమోషన్ని మరింత ఎలివేట్ చేసింది.



# ఒరు ఆధార్ లవ్ మూవీతో 'ప్రియా ప్రకాష్ వారియర్' ఎంట్రీ

మలయాళ పరిశ్రమ నుంచి వచ్చే భామలకు మిగతా సౌత్ భాషల్లో మంచి డిమాండ్ ఉంటుంది. ముఖ్యంగా అక్కడ భామలు అభినయానికి ప్రాధాన్యత ఇచ్చే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తూ ఉంటారు. అందుకే అక్కడ ఏదైనా హీరోయిన్ క్లిక్ అయితే చాలు వెంటనే తెలుగు, తమిళ భాషల్లో ఛాన్స్‌లు ఇస్తుంటారు. అలా మలయాళం నుంచి వచ్చిన ఎంతోమంది హీరోయిన్స్ తెలుగు, తమిళ్‌లో సక్సెస్ ఫుల్ హీరోయిన్స్‌గా రాణించారు. ఐతే అందరికీ అలాంటి బజ్ వస్తుందని చెప్పడం కష్టం. ముఖ్యంగా పాపులారిటీ వచ్చినా కథల ఎంపికల వల్ల ఆ క్రేజ్ తెచ్చుకోవడంలో వెనుకబడతారు.



అలాంటి వారిలో చెప్పుకుంటే ముందు వరుసలో ఉంటుంది వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ సినిమా టీజర్ తో నేషన్ మొత్తాన్ని తన కన్నుగీటి మాయలో పడేసింది అమ్మడు. ఆ సినిమా రిలీజ్ టైంలో ప్రియా క్రేజ్ ఒక రేంజ్‌లో ఉంది. ఐతే సినిమాలో ఆమె సైడ్ హీరోయిన్ అవ్వడం అంచనాలను అందుకునేలా సినిమా లేకపోవడం వల్ల నిరాశపరిచింది. ఐతే ఆ క్రేజ్ తో తెలుగు ఆఫర్లు వచ్చినా అమ్మడు అప్పుడు కాదనేసింది. స్టార్ ఛాన్స్‌ల కోసం ఎదురుచూసి వచ్చిన ఒకటి అర అవకాశాలు కాదనుకుంది. కట్ చేస్తే తెలుగు పరిశ్రమ అమ్మడికి లైట్ తీసుకుంది. ఆ తర్వాత మళ్లీ కొన్ని ఆఫర్లు రాగా వాటిని ఒకే చేసింది. నితిన్, తేజా సజ్జ లాంటి వారితో సినిమాలు చేసిన ప్రియా ప్రకాష్ ఆ సినిమాతో ఇంపాక్ట్ క్రియేట్ చేయలేకపోయింది. ఫైనల్‌గా తెలుగులో ఆశించిన బ్రేక్ రాబట్టలేదు సరికదా అసలు ఆమెను పట్టించుకోలేదు. ఐతే ఇదే క్రమంలో తమిళ్‌లో ప్రయత్నాలు చేస్తుంది అమ్మడు. రీసెంట్‌గా అజిత్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో ఆమె స్పెషల్ క్యామియో ఆడియన్స్‌ని అలరించింది. ఇక రీమిక్స్ సాంగ్ కి డ్యాన్స్ చేసి అలరించింది అమ్మడు. ఆ సినిమా కూడా అజిత్ ఫ్యాన్స్‌ని అలరించింది. సో హిట్ వైబ్‌ని క్యాచ్ చేస్తూ అమ్మడు మరికొన్ని అవకాశాలు అందుకుంటుందా లేదా అన్నది చూడాలి. ప్రియా ప్రకాష్ వారియర్ సినిమా ఆఫర్లు ఎలా ఉన్నా అమ్మడు సోషల్ మీడియాలో మాత్రం గ్లామర్ షోతో అదరగొట్టేస్తుంది. కెరీర్‌లో ఒక మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న అమ్మడు ప్రయత్నాలు మాత్రం ఆపట్లేదు. మరి అమ్మడికి అలాంటి ఛాన్స్ ఎవరిస్తారన్నది చూడాలి.

27-5pg10exH.qxdo/p:27-5pg10exH.qxd 1/1/02 8:15 AM Page 1



# ఐపిఎల్‌లో.. కాస్ట్‌లీ స్టార్లు ఫెయిల్యూర్

## రూ.కోట్లతో కొన్నా ఫలితం సున్నా చెత్త ప్రదర్శన చేసిన టాప్ 5 ప్లేయర్లు


గ్లెన్ మాక్స్‌వెల్


రిషబ్ పంత్


మహమ్మద్ షమీ


రచిన్ రవీంద్ర

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 18వ సీజన్ ఇప్పుడు చివరి దశకు చేరుకుంది. అభిమానులు ఇప్పటివరకు చాలా ఉత్తేజకరమైన మ్యాచ్‌లను చూశారు. చాలా మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు తమ పేలుడు ఆటతో అందరి హృదయాలను గెలుచుకున్నారు. క్రికెట్ ప్రేమికులు అద్భుతమైన ప్రదర్శనను ఆశించిన చాలా మంది ఆటగాళ్ళు ఉన్నారు. కానీ వారు ఆ అంచనాలను చేరుకోలేకపోయారు. ఐపిఎల్ 2025కి ముందుజరిగిన మెగావేలంలో భారీ ధరకు అమ్ముడు పోయిన కొంతమంది స్టార్ ఆటగాళ్లు మైదానంలో ఫెయిల్ అయ్యారు. వీరు తమ టీమ్స్‌కు భారంగామారిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈజాబితాలో ఉన్న టాప్ 5 టీమిండియా క్రికెటర్స్ కూడా ఉన్నారు. 65 మ్యాచ్‌ల తర్వాత ఈ ఐపీఎల్‌లో అత్యంత చెత్త ప్రదర్శనగా నిలిచిన ఐదుగురు ఆటగాళ్లలో రిషబ్ పంత్ ఒకడు. ఈ ఐపిఎల్ ప్రారంభానికి ముందు, అందరి దృష్టి టీం ఇండియా ఆశాజనక వికెట్ కీపర్ రిషబ్ పంత్ పైనే ఉంది. పంత్ కోసం అన్ని జట్ల మధ్య పోటీ నెలకొంది. కానీ లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రికార్డు స్థాయిలో రూ.27 కోట్లకు వేలం వేయడం ద్వారా అతనిని తమ ఫ్లీట్‌లో చేర్చుకోవడంలో విజయవంతమైంది. కానీ మైదానంలో ప్రదర్శన విషయానికి వస్తే, పంత్ అందరినీ తీవ్రంగా నిరాశ పరిచాడు. రిషబ్ పంత్ లాగే, ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ గ్లెన్ మాక్స్‌వెల్ కూడా ఈ ఏడాది అత్యంత చెత్తగా ఆడాడు. వేలంలో గ్లెన్‌మాక్స్వెల్‌పై నమ్మకం ఉంచి, పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ రూ.4.20 కోట్లకుకొన్నది. కానీ అతను బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఘోరంగా విఫలమయ్యాడు. గాయం కారణంగా వైదొలగడానికి ముందు అతను తన జట్టు తరపున మొత్తం ఏడు మ్యాచ్‌లు ఆడాడు. మహ్మద్ షమీ గాయం తర్వాత తిరిగి వచ్చిన టీం ఇండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీకి ఈ ఐపిఎల్ 18వ సీజన్ ప్రత్యేకం అంటూ ఏమీ లేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున తొమ్మిది మ్యాచ్‌ల్లో పాల్గొన్నాడు. అతను తొమ్మిది ఇన్నింగ్స్‌లో 56.16 సగటుతో ఆరు విజయాలు మాత్రమే సాధించాడు. ఇక గతేడాదిఅద్భుతమైన బ్యాటింగ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్న ఆస్ట్రేలియా యువ బ్యాట్స్‌మన్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ బ్యాట్ కూడా ఈ ఏడాది మాత్రం రాణించలేకపోయాడు. ప్రస్తుత ఐపిఎల్‌లో అతను తన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తరపున మొత్తం ఆరు మ్యాచ్‌ల్లో పాల్గొన్నాడు. అతను ఆరుఇన్నింగ్స్‌లో 9.17 సగటుతో 55 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కాగా ఈఏడాది న్యూజిలాండ్ క్రికెట్ జట్టు ఆశాజనక ఆట గాడు రచిన్‌రవీంద్ర ప్రదర్శన కూడా అంతగా లేదనే చెప్పవచ్చు. అతను చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఎనిమిదిమ్యాచ్‌ల్లో ఆడాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లో 27.29 సగటుతో 191 పరుగులు మాత్రమే చేయగలిగాడు.




# ఫార్ములా రేస్ విజేత కుష్ మైనీ

## చరిత్ర సృష్టించిన ఇండియన్

**న్యూఢిల్లీ:** ఫార్ములా ఎఫ్ 2 రేస్-2025 చరిత్రలో తొలిసారి భారతీయుడు చరిత్ర సృష్టించాడు. 25 ఏళ్ల భారత యంగ్ రేసర్ కుష్ మైనీ విజేతగా నిలిచాడు. ఫార్ములా ఎఫ్ 2 స్ప్రింట్ రేసింగ్‌లో విజయం సాధించిన తొలి భారతీయుడిగా రికార్డులకెక్కాడు. మొనాకోలోని కోట్ డి అజుర్‌లో భారత్ కాలమానం ప్రకారం సోమవారం జామున జరిగిన ఈ స్ప్రింట్ రేసులో కుష్ తొలి స్థానంలో నిలిచాడు. దీంతో, మొనాకోలో టాప్‌లో నిలిచిన ఏకైక భారతీయ రేసర్‌గా అరుదైన ఘనత సాధించాడు. ఫార్ములా 2 యొక్క రివర్స్‌గ్రిడ్ నియమం ద్వారా మైనీ స్ప్రింట్ రేసును పోల్ పొజిషన్ నుండి రైడ్ ప్రారంభించి, దాదాపు 30 ల్యాప్‌ల్లో లీడ్‌లో కొనసాగాడు. తన ప్రత్యర్థి గాబ్రియేల్ మినీ నుంచి తీవ్ర పోటీ ఎదురైనప్పటికీ కుష్ నిలకడగా రాణించి, రేసు పూర్తి చేశాడు. అతడు 44:57.63 నిమిషాల్లోనే రైడ్ కంప్లీట్ చేశాడు. ఇక తన విజయం పట్ల కుష్ సంతోషం వ్యక్తం చేశాడు. తనకు మద్దతుగా నిలిచి వారందరికీ ధన్యవాదాలు తెలిపాడు. ఇక ఈ తాజా విజయంతో కుష్ తదుపరి ఫీచర్ పి-10 రేసుకు కూడా అర్హత సాధించాడు. కాగా 2024లో బుడాపెస్ట్ స్ప్రింట్ రేస్‌లో కుష్ మైనీ తన తొలి విజయాన్ని సాధించాడు. అతని విజయం ఎఫ్2 స్ప్రింట్ ఫార్మాట్‌లో అతని మూడవ ప్రచారాన్ని సూచిస్తుంది. ఎంపి మోటార్‌స్పోర్ట్‌తో 2022 ఎఫ్ఐఏ ఫార్ములా 3 డ్రైవర్స్ ఛాంపియన్‌షిప్‌లో 13వ స్థానంలో నిలిచిన తర్వాత ఈ భారత డ్రైవర్ ఫార్ములా 2కి చేరుకున్నాడు. అతని సింగిల్ సీటర్ ప్రయాణం 2016లో ఇటాలియన్ ఎఫ్4తో ప్రారంభమైంది, ఆ తర్వాత 2018లో బ్రిటిష్ ఎఫ్3లో మూడవ స్థానంలో నిలిచింది మరియు 2020లో రన్నరప్‌గా నిలిచింది. ఈ మార్గంలో, మైనీ ఎఫ్3 ఆసియా సిరీస్‌లో కూడా అనుభవాన్ని పొందాడు.

# ఫోర్ నేషన్స్ హాకీ టోర్నీలో.. భారత్ మహిళా టీమ్‌కే రెండో మ్యాచ్

## ఉరుగ్వేపై 3-2 తేడాతో విజయం



**న్యూఢిల్లీ:** నాలుగు దేశాల జూనియర్ మహిళల హాకీలో భారత్ దూసుకుపోతోంది. ఫోర్ నేషన్స్ టోర్నమెంట్‌లో భారత్ జూనియర్ మహిళల హాకీ జట్టు తన రెండో మ్యాచ్‌లో ఉరుగ్వేపై 3-2 తేడాతో విజయం సాధించింది. అర్జెంటీనాలోని రోసారియోలా జరిగిన ఈ మ్యాచ్‌లో కనికా డబుల్ గోల్స్ సాధించింది. కనికా (46వ నిముషం, 50వ నిముషం) సోనమ్ (21వ నిముషం) భారత్ తరపున గోల్ చేయగా, మిలాగ్రోస్ సీగల్ (3 నిముషం), అగస్టినా మారి (24 నిముషం) ఉరుగ్వే తరపున గోల్స్ చేశారు. ఆట ప్రారంభం నుంచి మూడో నిమిషంలోనే మిలాగ్రోస్ సీగల్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచడంతో ఉరుగ్వే తొలి ఆధిక్యంలో నిలిచింది. రెండవ క్వార్టర్‌లో, 21వ నిమిషంలో సోనమ్ పెనాల్టీ కార్నర్‌ద్వారా గోల్ చేయడంతో భారతదేశం ఈక్వలైజర్‌ను సాధించింది. అయితే, కేవలం మూడు నిమిషాల తర్వాత, అగస్టినా మారి పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ చేయడంతో ఉరుగ్వే తిరిగి ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ చివరి దశలో కనికా సివాచ్ కీలకమైన బ్రేస్ గోల్స్ చేసి భారత్ విజయం సాధించడంలో సహాయపడింది. ఆమె మొదట 46వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్‌చేసింది, ఆ తర్వాత 50వ నిమిషంలో నిర్ణయాత్మక ఫీల్డ్ గోల్ చేసి విజయాన్ని ఖరారు చేసింది. కాగా భారత్ జూనియర్ మహిళల హాకీ జట్టు తన తదుపరి మ్యాచ్‌లో ఈ నెల 27వ తేదీన ఆతిథ్య అర్జెంటీనాతో తలపడనుంది.

# క్వలాండర్స్‌కు పాక్ సూపర్ లీగ్ టైటిల్

## 6 వికెట్ల తేడాతో గ్లాడియేటర్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** జింబాబ్వే ఆల్ రౌండర్ సికందర్ రాజా స్టన్నింగ్ ఆటను ప్రదర్శించాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో లాహోర్ క్వలాండర్స్ జట్టు తరపున అతను వీరవిహారం చేశాడు. కేవలం 7 బంతుల్లో 22 రన్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. వాస్తవానికి పిఎస్ఎల్ ఫైనల్ మ్యాచ్ కోసం టాస్ వేయడానికి 10 నిమిషాల ముందే అతను లాహోర్ స్టేడియం చేరుకున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఆడిన సికందర్ రాజా బర్మింగ్‌హామ్ నుండి ఆగమేఘాల మీద లాహోర్ చేరుకుని లాహోర్ జట్టుకు టైటిల్ అందించాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫైనల్లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన క్వెట్టా గ్లాడియేటర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 201 రన్స్ చేసింది. ఆ జట్టులో నవాజ్ 76 రన్స్ చేశాడు. ఆ తర్వాత భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన లాహోర్ జట్టుకు మరో బంతి మిగిలి ఉండగా విజయాన్ని అందుకున్నది. లాహోర్ టీమ్‌లో పెరీరా 62, నహీమ్ 46, షఫీక్ 41, రాజా 22 రన్స్ చేశారు. ఆరు వికెట్ల తేడాతో లాహోర్ గెలిచింది. ఈ మ్యాచ్‌లో సికందర్ రాజా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. 24 గంటల క్రితం ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో ఆడిన రాజా ఆ మ్యాచ్‌లో 25 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఆ తర్వాత 20 ఓవర్ల వరకు బ్యాటింగ్ చేశాడు. ఆ మ్యాచ్‌లో జింబాబ్వే ఓటమి పాలైంది. కానీ లాహోర్‌లో జరుగుతున్న పీఎస్ఎల్ ఫైనల్ మ్యాచ్‌తో 3 ఓవర్లలో 47 రన్స్ అవసరమైన దశలో బ్యాటింగ్‌కు దిగిన సికందర్ రాజా బ్రేవ్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. చివరకు 3 బంతుల్లో 8 రన్స్ అవసరమైన టైంలో రెండు బౌండరీలు కొట్టి జట్టుకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. దీంతో లాహోర్ మూడోసారి టైటిల్ చేజిక్కించుకున్నది.

# వెస్టిండీస్ చేతిలో ఐర్లాండ్ చిత్తు

## మూడో వన్డే సిరీస్ సమం



**న్యూఢిల్లీ:** ఐర్లాండ్‌తో జరిగిన మూడో వన్డే సిరీస్‌ను వెస్టిండీస్ సమం చేసింది. మూడో వన్డేలో డక్ లూయిస్ పద్ధతిన 197 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్ 1-1తో సమమైంది. డబ్లిన్ వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 385 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. విండీస్ ఇన్నింగ్స్‌లో ఫస్ట్ డౌన్ బ్యాటర్ కిస్ కార్టీ అద్భుత సెంచరీతో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో 142 బంతులు ఎదుర్కొన్న కార్టీ 15 ఫోర్లు, 8 సిక్స్‌లతో 170 పరుగులు చేశాడు. వెస్టిండీస్ బ్యాటర్లలో కార్టీతో పాటు, కెప్టెన్ షాయ్ హోప్ (75), జస్టిన్ గ్రీవ్స్ (50) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఐరిష్ బౌలర్లలో బారీ మెక్‌కార్తీ 3 వికెట్లు పడగొట్టగా, లైమ్ మెక్‌కార్తీ 2, మెక్‌బ్రైన్, డకిరల్ తలా వికెట్ సాధించారు. అనంతరం వర్షం కారణంగా 46 ఓవర్లలో ఐర్లాండ్ లక్ష్యాన్ని 365గా నిర్ణయించారు. భారీ లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ 29.5 ఓవర్లలో 165 పరుగులకే కుప్పకూలింది. ఐర్లాండ్ బ్యాటర్లలో కేడ్ కార్మైకేల్ (48) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. విండీస్ బౌలర్లలో జైడన్ సీల్స్ 3 వికెట్లు పడగొట్టి ఐర్లాండ్‌ను దెబ్బతీయగా, జోషఫ్, గ్రీవ్స్, ఛేజ్ తలా వికెట్ సాధించారు.

# వాణిజ్యం

# టయోటా కార్ల విక్రయాలు భేష్

**ముంబై, మే 26:** టయోటా కంపెనీ భారతదేశంలో ఫార్చ్యూనర్ కార్లనే ఏకంగా మూడు లక్షల యూనిట్లను విక్రయించింది. 2009లో ప్రారంభమైన ఈ కారు ఆ తర్వాత కాలంలోనే అనేక అప్‌డేట్స్ పొందుతూ వచ్చింది. ఇందులో భాగంగానే 2021లో లెజెండర్ వేరియంట్ విడుదలైంది. అంతకంటే ముందు ఫేస్‌లిఫ్ట్ వేరియంట్స్ కూడా లాంచ్ అయ్యాయి. ఫార్చ్యూనర్ ప్రస్తుతం 2.8 లీటర్ డీజిల్, 2.7 లీటర్ పెట్రోల్ అనే రెండు ఇంజిన్ ఎంపికలలో అందుబాటులో ఉంది. డీజిల్ వేరియంట్ 6 స్పీడ్ మాన్యువల్ లేదా 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికలను పొందుతాయి. పెట్రోల్ వేరియంట్ 5 స్పీడ్ మాన్యువల్ లేదా స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్స్ పొందుతుంది. లెదర్ సీట్లు, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, క్రూయిజ్ కంట్రోల్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, ఆండ్రాయిడ్ ఆటో అండ్ ఆపిల్ కార్ప్లే కనెక్టివిటీతో కూడిన 8 ఇంచెస్ ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, జెబిఎల్ స్పీకర్లు, డ్రైవింగ్ మోడ్‌లు, పార్క్ అసిస్ట్ వంటి ఫీచర్స్ ఫార్చ్యూనర్ కారులో ఉన్నాయి. టయోటా ఫార్చ్యూనర్ ధరల విషయానికి వస్తే, పెట్రోల్ 4/2 ఎటి వేరియంట్ ధర రూ.35.37 లక్షలు. డీజిల్ వేరియంట్ ధర 4/2 ఎంటి ధర రూ.36.33 లక్షల నుంచి రూ.51.94 లక్షల వరకు ఉంటుంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు..

**ముంబై, మే 26:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో, మెటల్ స్టాక్స్ అండతో సూచీలు వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్‌లోనూ లాభపడ్డాయి. ఈయూతో వాణిజ్య చర్చల గడువును జులై 9 వరకు పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడింది. తాత్కాలికంగా అనిశ్చితులు చల్లారడంతో ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. నిఫ్టీ 25 వేల మార్కు ఎగువన ముగిసింది.



సెన్సెక్స్ ఉదయం 81,928.95 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే జోరును కొనసాగించింది. ఇంట్రాడేలో 82,492.24 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 455.37 పాయింట్ల లాభంతో 82,176.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 148 పాయింట్ల లాభంతో 25,001 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి 85.10గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.75 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,332 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.


# డాలర్ డీలా..రూపాయి పైపైకి

**ముంబై, మే 26:** డాలర్‌తో పోలిస్తేరూపాయి విలువ 40పైసలు పెరిగింది. కరెన్సీ 85.02 వద్ద ప్రారంభమై ప్రారంభ ట్రేడింగ్ లో 84.98ని తాకింది. దీనికి డాలర్ విలువ పతనం, ఆసియా కరెన్సీలలో, ముఖ్యంగా చైనీస్ యువాన్‌లో ర్యాలీ మద్దతు ఇవ్వడంతో రూపాయి ధర పెరిగింది. ఇది ఏడు నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. సోమవారం (మే 26)అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 40 పైసలు బలపడి 85.05 వద్ద ప్రారంభమైంది. డాలర్‌లో విస్తృత బలహీనత దేశీయ ఈక్విటీలు బలంగా ఉండటం వంటి కారణాలతో శుక్రవారం (మే 23) నుండి లాభాల వైపు రూపాయి ప్రయాణించింది. భారత కరెన్సీ 85.02 వద్ద ప్రారంభమై ప్రారంభ ట్రేడింగ్‌లో 84.98ని తాకింది. దీనికి డాలర్ విలువ పతనం, ఆసియా కరెన్సీలలో, ముఖ్యంగా చైనీస్ యువాన్‌లో మార్పులతో రూపాయి విలువ పెరిగింది. ఇది ఏడునెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. రూపాయి విలువను ఏది నడిపిస్తోంది? ప్రపంచ ఆర్థిక ఆందోళనలు, అమెరికా వాణిజ్యంలో హెచ్చుతగ్గులు కారణంగా డాలర్ ఇండెక్స్ 0.34శాతం తగ్గి 98.67కి చేరుకుంది. డాలర్ విలువ తగ్గడంతో ఆసియా కరెన్సీలు అన్ని చోట్ల లాభపడ్డాయి. చైనీస్ యువాన్ డాలర్‌కు 7.1650కి బలపడి ప్రాంతీయ సెంటిమెంట్‌ను పెంచడంలో సహాయపడింది. ప్రభుత్వానికి ఆర్‌బిఐ రికార్డు స్థాయిలో రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్ ఆర్థిక ఒత్తిడిని తగ్గించడం ద్వారా రూపాయికి మద్దతు ఇస్తూనే ఉంది. శుక్రవారం (మే 23) రూ.1,794 కోట్ల నికర ఈక్విటీ కొనుగోళ్లతో బలమైన ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు భారత మార్కెట్లలో పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ప్రపంచ సంకేతాలు, స్థానిక స్థూల డేటా ద్వారా ఈ వారం రూపాయి 84.9085.30 మధ్యలో ఉంటుందని కరెన్సీ వ్యాపారులు భావిస్తున్నారు. ఏప్రిల్ ఐఐపి, క్యూ1 జిడిపి సంఖ్యలతో సహా కీలకమైన దేశీయ డేటా పాయింట్లు ఈ వారం చివరిలో రానున్నాయి. ఇవి స్వల్పకాలిక సెంటిమెంట్‌ను రూపొందించవచ్చు. శుక్రవారం (మే 23) మార్కెట్ పుంజుకున్నప్పటికీ, ఈ నెలలో ఆసియా కరెన్సీలలో రూపాయి బలహీనమైన వాటిలో ఒకటిగా ఉంది. కొరియన్ వోన్, థాయ్ బాట్, ఇండోనేషియా రూపాయి బలమైన లాభాలను నమోదు చేశాయి.ఇక భారతదేశం జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది.త్వరలోనే జర్మనీని అధిగమించి మూడవ స్థానాన్ని కూడా పొందే అవకాశం ఉందని నీతీ అయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం తెలిపారు. నీతీ అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ 10వ సమావేశం అనంతరం ఆయన మీడియా సమావేశంలో భారత ఆర్థిక పురోగతిపై పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఇప్పుడు ప్రపంచంలో మనం నాల్గవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ. భారత్ 4 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ. భారతదేశం జపాన్ కంటే పెద్దది. ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే మనకంటే ముందు ఉన్నాయి. మనం ప్రణాళిక వేసిన, ఆలోచించిన దానికే కట్టుబడి ఉంటే, మనం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి మరో 2 నుండి 3 సంవత్సరాల సమయం మాత్రమే ఉంది అని బీవీఆర్ సుబ్రమణ్యం అన్నారు.



# అధిక-రిస్క్ మొబైల్ నంబర్లపై యుపిఐ లావాదేవీలు బ్లాక్

**ముంబై, మే 26:** భారత ప్రభుత్వం ఒక పెద్ద ప్రకటన చేసింది. ఇప్పటి నుండి అనేక మొబైల్ నంబర్లకు ఆర్‌బిఐ చెల్లింపులు చేయలేరు. దేశంలోని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆర్థిక మోస ప్రమాద సూచిక సాంకేతికతను ప్రవేశపెట్టింది. ఈ సేవ అన్ని మొబైల్ నంబర్‌లను విశ్లేషిస్తుంది. వాటిలో ఇది అధికరిస్క్ మొబైల్ నంబర్‌లపై యూపీఐ లావాదేవీలను బ్లాక్ చేస్తుంది. దేశంలో ఆర్థిక నేరాలను గుర్తించి నిరోధించడానికి ఈ కొత్త సాధనాన్ని రూపొందించామని ప్రభుత్వం తెలిపింది. దేశంలో సురక్షితమైన ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికి రూపొందించబడిన ఒక పెద్ద డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లో ఈ కొత్త ఆర్‌బిఐ వ్యవస్థ భాగం అని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకు యూపీఐ లావాదేవీల నష్టాలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. భారతదేశంలోని మొత్తం యూపీఐ లావాదేవీలలో 90 శాతం ఈ ప్లాట్‌ఫామ్‌లకే పరిమితం అయ్యాయి. ఈ ఎఫ్ఆర్ఐ వ్యవస్థ ప్రాథమికంగా ఏదైనా సైబర్ నేరంలో పాల్గొన్న లేదా ధృవీకరణ ప్రక్రియకు ప్రమోట్ చేయబడని లేదా నియంత్రణ సంస్థ నియమాలను ఉల్లంఘించిన మొబైల్ నంబర్‌లను గుర్తిస్తుందని టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సాంకేతికత ఈ సంఖ్యలన్నింటినీ రిస్క్ ఆధారంగా ఈ క్రింది విధంగా విభజిస్తుంది. మీడియం, హై, సీరియస్‌లీ హై. ఈ విభజన నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డేటా ప్రకారం జరుగుతుందని తెలిపింది. ఈ విభజన జాబితా అన్ని వాటాదారులకు రియల్ టైమ్ ప్రాతిపదికన పంపిస్తుంది. ప్రమాదకర మొబైల్ నంబర్లను త్వరగా గుర్తించడం సులభం అవుతుంది. ఒక వ్యక్తి అంత హైరిస్క్ మొబైల్ నంబర్‌లో యూపీఐ లావాదేవీ చేయడానికి వెళితే, ఆ యూపీఐ యాప్ ఆటోమేటిక్‌గా ఆ లావాదేవీలన్నింటినీ ఆపి బ్లాక్ చేస్తుంది. కస్టమర్‌కు మరో హెచ్చరిక సందేశం పంపిస్తుంది. అలాగే యూపీఐ ద్వారా మీడియంరిస్క్ నంబర్‌కు డబ్బు పంపేటప్పుడు కస్టమర్‌లకు హెచ్చరిక సందేశం పంపిస్తుంది. లావాదేవీని మాన్యువల్‌గా పూర్తి చేయమని అడుగుతారు.




# ఇండియన్ స్టార్టప్‌తో యమహా జత..

**ముంబై, మే 26:** యమహా కంపెనీ త్వరలో రివర్ ఇండి ఆధారంగా సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లో విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. రాబోయే యమహా ఈవీకు ఆర్‌వై 01 అనే కోడ్ నేమ్ కూడా ఉంది. రివర్ ఇండి ఈవీ స్కూటర్ మాదిరిగానే బ్యాటరీ నిర్వహణ వ్యవస్థ, పవర్ ట్రెయిన్‌ను ఉపయోగిస్తుందని పలు నివేదికల ద్వారా స్పష్టమైంది. జపాన్‌కు చెందిన యమహా మోటార్ కంపెనీ ఫిబ్రవరి 2024లో రివర్ ఇండి కంపెనీ సుమారు 40 మిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టింది. రివర్ ఇండీ భాగస్వామ్యంతో కొత్త యమహా ఆర్‌వై01 ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ పండుగ సీజన్‌తో ఉత్పత్తి ప్రారంభించి ఈ సంవత్సరం చివరి నాటికి లాంచ్ అవుతుందని భావిస్తున్నారు. ఈ కొత్త



ఈవీ భారతదేశం, అమెరికా, యూరప్లోని యమహా గ్లోబల్ ఇంజనీరింగ్ బృందాలు అభివృద్ధి చేస్తున్నాయి. యమహా డిజైన్ మరియు బ్రాండ్ ఎథోస్‌తో వచ్చే ఈ స్కూటర్ లాంచ్ అయినా ఇంజనీరింగ్, టెస్టింగ్, పరిశోధన, అభివృద్ధి, అన్నీ రివర్ కంపెనీ ద్వారా నిర్వహిస్తారు. డిజైన్ ఫైనల్ అయిన తర్వాత యమహా ఆర్‌వై ఈవీ స్కూటర్‌ను బెంగళూరులోని రివర్ కంపెనీ తయారు చేస్తుంది. ఇక్కడి నుంచే ఈ స్కూటర్ ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేస్తారు. దీని వల్ల దేశంలో ఉత్పత్తి పరిమాణం పెరుగడంతో ఖర్చులు నియంత్రణలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.యమహా ఆర్‌వై 01 భారతదేశంలో ప్రారంభిస్తే టీవీఎస్ ఐక్యూబ్, ఏథర్ రిజ్టా, బజాజ్ చేతక్, హీరో విడీ వీ1 వంటి ఈవీ స్కూటర్లకు గట్టి పోటినిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.